ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 15.09.2024 | సంపుటి : 11 సంచిక : 66 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV


Simultaneously Published from Hyderabad & Karimnagar
ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



## నేను దీదీగానే వచ్చా.. సీఎంగా కాదు

**వైద్యుల నిరసన శిబిరానికి నేరుగా వచ్చిన మమత**

**వారితో పలు అంశాలపై చర్చించిన సీఎం**

**కోల్‌కతా(జనంసాక్షి):** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటనకు వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతున్న జూనియర్

మిగతా 2లో..



## ఏచూరికి తుదివీడ్కోలు

**దివంగత నేతకు నివాళి అర్పించిన లెఫ్ట్ నేతలు, సోనియా, తదితరులు**

**ఎయిమ్స్ పరిశోధనలకు భౌతిక కాయం అప్పగింత**

2లో

**అపరిపక్వ వ్యాఖ్యలు**

# భారాసాకు డ్యామేజ్.. అధికారపక్షానికి మైలేజ్..



టీఆర్ఎస్ బీఆర్ఎస్ అయ్యాక కూడా ఆంధ్రా, తెలంగాణ ఏమిటీ?

ప్రాంతీయ విభజన వ్యాఖ్యలు ఎవరికి లాభం..?



## ప్రజల మధ్య విభేదాలు సృష్టించేలా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వ్యవహారం

**అధికారం కోల్పోయి దిద్దుబాటు చర్యల్లో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి 'పాడి' రూపంలో మరో ప్రమాదం పొంచివుందా..? పురుషాహంకార వ్యాఖ్యలు పెనుముప్పును తెచ్చి పెట్టనున్నాయా..? పార్టీ మైలేజ్‌ను డ్యామేజ్ చేసేలా అతను చూపుతున్న అత్యుత్సాహం ప్రతి ఒక్కరిలో అదే ఆలోచనను రేకెత్తిస్తోంది. పెద్దల మెప్పు పొందాలనో లేక ప్రజల దృష్టిలో తరచూ ఉండాలనో.. నియంత్రణ కోల్పోయి వ్యవహరిస్తుండటం తీవ్ర వివాదానికి దారితీస్తోంది. టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారిన తర్వాత కూడా ఆంధ్రా, తెలంగాణ అంటూ సంబోధిస్తుండడం, అపరిపక్వ ప్రాంతీయ విభజన వ్యాఖ్యలు చేయడం ఆ పార్టీ ప్రతిష్టకు మచ్చగా మారుతున్నాయి. గత రెండేళ్ల కాలంలోనే వివిధ సామాజిక వర్గాలను అసభ్య పదజాలంతో దూషించి నిరసనలు ఎదుర్కొన్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తాజా వ్యవహారం బీఆర్ఎస్ వర్గాల్లో ఆందోళనకు కారణమవుతోంది. అటు మహిళా లోకం, ఇటు పార్టీలోని సీనియర్ నేతలు 'పాడి'తీరును తీవ్రంగా తప్పుబడుతుండటం పార్టీని మరింత ఆత్మరక్షణలోకి నెడుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.**

- గవర్నర్ తమిళిసై, మంత్రి సీతక్కపైనా పురుషాహంకార వ్యాఖ్యలు
- యాదవులు, ముదిరాజులు, ఎస్సీల విషయంలోనూ అంతే..!
- 'పాడి' దుందుడుకు చర్యలతో పార్టీ ప్రతిష్టకు మచ్చ

**హైదరాబాద్ కరస్పాండెంట్ (జనంసాక్షి)**

తెలంగాణకు ప్రథమ పౌరురాలైన నాటి గవర్నర్ తమిళిసై పట్ల పాడి కౌశిక్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసి, చివరకు మహిళా కమిషన్‌కు వివరణ ఇచ్చుకున్నారు. ఇటీవల అసెంబ్లీలో ఆదివాసీ మహిళా మంత్రి సీతక్కకు నాలెడ్జ్ లేదంటూ అహంకారపూరిత వ్యాఖ్యలు చేయడం, స్పీకర్ మందలించగానే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్టు ప్రకటించారు. తాజాగా అరికెపూడి గాంధీతో చేసిన సవాల్ సందర్భంగా ప్రాంతీయ విభేదాలు సృష్టించేలా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడటం సంచలనంగా మారింది. ఇద్దరి మధ్య వ్యవహారం పార్టీకి చేటుచేసేదిగా ఉందని బీఆర్ఎస్ నేతలు కూడా ఒక్కసారిగా ఖంగుతిన్నారు. ఇదే అంశంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలు చీరెలు, గాజులు వేసుకోవాలంటూ మీడియా సమావేశంలో

మిగతా 2లో..



హైదరాబాద్‌లో ఆరాంఘర్‌లో జరిగిన కార్యక్రమంలో మౌలానా ఖలీద్ సైఫుల్లా రహమాని రచించిన "ప్రాఫెట్ ఆఫ్ ది వరల్డ్" పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. చిత్రంలో ఎంపీ అసదుద్దీన్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తదితరులు

## కలిసిమెలసి శాంతియుతంగా ముందుకు సాగుదాం

2లో

**అన్ని మతాలు చెప్పింది ఇదే.. • ప్రాఫెట్ ఫర్ ద వరల్డ్' పుస్తకం ఆవిష్కరణలో సీఎం రేవంత్ రెడ్డి**



## మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా మలుస్తాం

**ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం బాధ కలిగించింది**

- శాంతిభద్రలకు విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తాం
- సీఎల్పీని విలీనం చేసుకుని విపక్షం లేకుండా చేసిన ఘనులు
- ప్రతిపక్షం అంటే గౌరవం ఉంది: డిప్యూటీ సీఎం భట్టి
- మేడారం గ్రామంలో సోలార్ పైలెట్ ప్రాజెక్టుకు ఎంపిక

**కరీంనగర్(జనంసాక్షి):** తెలంగాణలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించి వారిని పారిశ్రామికవేత్తలుగా మలుస్తామని డిప్యూటీసీఎం భట్టి తెలిపారు. శనివారం ఉమ్మడి

మిగతా 2లో..

## 20న కేబినేట్ భేటీ

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ మంత్రివర్గం సమావేశం ఈ నెల 20న జరుగనుంది. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రిమండలి భేటీ అవుతుంది. ఈ సందర్భంగా రాష్ట్రంలో వరదలు, కేంద్ర ప్రభుత్వ సాయంపై చర్చించనున్నారు. అదేవిధంగా హైడ్రా పని విధానం, హైడ్రా చట్టబద్ధతకు ఆర్డినెన్స్ తీసుకొచ్చే అంశంపై చర్చిస్తారు. బీసీ రిజర్వేషన్, కులగణన, 200 పంచాయతీయల ఏర్పాటుపై ఆర్డినెన్స్ తీసుకొచ్చే అంశం చర్చకు రానుంది. దీంతోపాటు రుణమాఫీ, రైతుభరోసాపై మంత్రివర్గం చర్చించే అవకాశం ఉంది.

## గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు

**ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం**

**ప్రజావాణిలో గల్ఫ్ కార్మికుల వినతులకు సెల్**

వార్త 2లో

# హైడ్రాకు చట్టబద్ధత

## త్వరలో ఆర్డినెన్స్

- టాస్క్‌ఫోర్స్ తరహాలో అధికారాలు
- కమిషనర్ రంగనాథ్ వెల్లడి



**హైదరాబాద్(జనంసాక్షి):** హైడ్రా చట్టబద్ధతపై కొందరు ప్రశ్నిస్తున్నారు.. ఇది చట్టబద్ధమైనదే. జీవో 99 ద్వారా జులై 19న హైడ్రా ఏర్పాటు చేశారని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. కార్యనిర్వాహక తీర్మానం ద్వారానే ఏర్పాటు చేశారు. దీనికి చట్టబద్ధత కల్పిస్తూ అక్టోబర్ నెల లోపు ఆర్డినెన్స్ రానుంది. విశేష అధికారాలు కూడా రాబోతున్నాయి. 6 వారాల తర్వాత అసెంబ్లీలో హైడ్రా బిల్లు వస్తుంది. మున్సిపాలిటీలు, నీటిపారుదల, రెవెన్యూ శాఖలకు సహకారం అందిస్తాం. గ్రేహౌండ్స్, టాస్క్‌ఫోర్స్ తరహాలో హైడ్రా పనిచేస్తుందని రంగనాథ్ తెలిపారు. హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ అక్టోబర్ లోపు ఆర్డినెన్స్ రాబోతుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంచలన విషయాన్ని వెల్లడించారు. చాలా మంది హైడ్రాపై అనేక అనుమానాలు లేవనెత్తున్నారని, కొంతమంది కోర్టులను సైతం ఆశ్రయించారని.. అలాంటి వారికి త్వరలోనే సమాధానం దొరుకుతుందని రంగనాథ్ చెప్పుకొచ్చారు. తెలంగాణ క్యాబినెట్ ఆమోదంతో హైడ్రాకు విశేషాధికారాలు కల్పిస్తూ ఆర్డినెన్స్ రాబోతున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన క్రేడాయ్ సమావేశంలో కమిషనర్ రంగనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ..' తెలంగాణ ప్రభుత్వం జులై 19న జీవో 99 ద్వారా హైడ్రాను ఏర్పాటు చేసింది. హైడ్రాకు చట్టబద్ధత ఉందా, లేదా? అని ఇవాళ కొంతమంది ప్రశ్నిస్తున్నారు. దీనిపై కొంత మంది న్యాయస్థానాలకు సైతం వెళ్లారు.

మిగతా 2లో..

**దిగుమతి సుంకాల పెంపుతో..**

## కొండెక్కనున్న వంట నూనె

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** పండగల సీజన్ ప్రారంభం కానున్న వేళ సామాన్యుల నెత్తిన మరో భారం పడేలా కన్పిస్తోంది. వంట నూనెల పై దిగుమతి సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం భారీగా పెంచింది. చౌక దిగుమతుల కారణంగా దేశీయంగా నూనె గింజల ధరలు పడిపోతున్న నేపథ్యంలో స్థానిక రైతులకు ప్రయోజనం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం తెలిపింది. ముడి పామాయిల్, సోయా బీన్, సన్‌ఫ్లవర్ నూనెపై ఇప్పటివరకు ఎలాంటి దిగుమతి సుంకం లేదు. తాజాగా దీన్ని 20శాతానికి పెంచుతున్నట్లు కేంద్రం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇక, రిఫైన్డ్ పామాయిల్, సోయా బీన్, సన్‌ఫ్లవర్ నూనెపై దిగుమతి సుంకాన్ని 12.5 శాతం నుంచి 32.5శాతానికి

మిగతా 2లో..



**వరదల వల్ల కాల్వలకు గండ్లతో**

## భారీగా నష్టం

**కేంద్రానికి నివేదిక అందించాలి:మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్(జనంసాక్షి):** రాష్ట్ర వ్యాప్తంగా తాత్కాలిక మరమ్మతులతో పాటు శాశ్వత పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరగాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న చెరువులు, కాల్వలకు తెలంగాణ నీటిపారుదలశాఖ యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులతోపాటు శాశ్వత పునరుద్ధరణ దిశగా చర్యలు వేగవంతం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 773 చోట్ల కాల్వలు, చెరువులకు గండ్లు పడినట్టు గుర్తించారు. అందులో చిన్న నీటిపారుదల పరిధిలోని చెరువులకు 265 చోట్ల గండ్లు పడగా.. 285 చెరువులు దెబ్బతిన్నాయి. అదే విధంగా భారీ నీటిపారుదలతోపాటు మధ్యతరహా ప్రాజెక్టులకు చెందిన కాల్వలకు 132 చోట్ల గండ్లు పడగా.. 83 చోట్ల దెబ్బతిన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామ సమీపంలోని పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన వట్టెం పంప్ హౌస్ లోకి వరదనీరు చేరింది. ఖమ్మం జిల్లాలోనూ వరద ప్రభావంతో భక్త రామదాసు ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ మునిగిపోయి అందులోని పరికరాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. చెరువులు, కాలువలు, పంప్ హౌజ్‌లు, చెక్ డ్యామ్‌ల పునరుద్ధరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 45వ జీవో ద్వారా

మిగతా 2లో..



## పాడిపై దాడి దారుణం

**ఆ సమయంలో ఉన్న పోలీసులను సస్పెండ్ చేయాలి : కేటీఆర్**

**హైదరాబాద్(జనంసాక్షి):** రాష్ట్రంలో అసమర్థుడి జీవన యాత్రలా రేవంత్ పాలన నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రెచ్చిపోయి విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అమెరికా నుంచి హైదరాబాద్ తిరిగొచ్చిన కేటీఆర్.. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. సీఎం రేవంత్ రెడ్డి, అరికెపూడి గాంధీలపై ఘాటైన పదజాలంతో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసి, పోలీసులే దాడి చేయించారని ఆరోపించారు. పాడి కౌశిక్ రెడ్డిని పరామర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తొమ్మిదిన్నర నెలలుగా అసమర్థుడి జీవనయాత్రలా రేవంత్ ప్రభుత్వం కొనసాగుతుందని విమర్శించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని, రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి, రెండు లక్షల ఉద్యోగాలు అని

మిగతా 2లో..

**సీఆర్‌పీఎస్ బేస్డ్ క్యాంపుపై**

## మావోయిస్టుల దాడి

**అనంతరం ఎదురుకాల్పుల్లో మావోయిస్టు మృతి**

**దుమ్ముగూడెం(జనంసాక్షి):** ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మరోసారి కాల్పుల మోత మోగింది. సుక్మా జిల్లాలో భద్రతా బలగాలపై మావోయిస్టులు ఒక్కసారిగా దాడికి పాల్పడ్డారు. దీన్ని భద్రతా బలగాలు గట్టిగా తిప్పికొట్టాయి. ఈ క్రమంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఓ మావోయిస్టు మృతి చెందాడు. మావోయిస్టు కమాండర్ హిడ్మా స్వస్థలమైన పూర్వాతి గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. సుక్మా

మిగతా 2లో..



**ఫిరాయింపులకు**

## ఆద్యుడు కేసీఆరే..

**పార్టీ మారిన ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ మంత్రి పదవులు ఇవ్వలేదా? : మంత్రి పొన్నం**



**ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నది భారాసానేనని మండిపాటు**

**హైదరాబాద్(జనంసాక్షి):** ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టింది భారాస కాదా అని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. హైదరాబాద్ వాసులను కాంగ్రెస్ ఏనాడూ విమర్శించలేదన్నారు. ఆంధ్రా ప్రజలను గతంలో కేసీఆర్ దారుణంగా విమర్శించారని ఆరోపించారు. భారాస పని అయిపోయిందని సొంత పార్టీ నేత అరెకపూడి గాంధీ అంటున్నారని చెప్పారు. ప్రాంతీయతను రాజకీయంగా వాడుకునేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోందని మండిపడ్డారు."అరెకపూడి గాంధీ, కౌశిక్‌రెడ్డి ఇద్దరూ చేసింది తప్పే. భౌతిక దాడులు మంచివి కాదు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రతిపక్షం వ్యవహరిస్తోంది. శాంతి భద్రతల అంశంలో కఠినంగా వ్యవహరిస్తాం. పార్టీ ఫిరాయింపులను మేం ఎక్కడా ప్రోత్సహించలేదు. భారాస గతంలో తెదేపా, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను చేర్చుకుంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు భారాస మంత్రి పదవులు ఇవ్వలేదా?" అని పొన్నం ప్రశ్నించారు. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ.. రాజకీయంగా ప్రత్యర్థిని కత్తితో పొడవటానికి వస్తే ఎవరూ ఊరుకోరని, తిరిగి ఎదురుదాడి చేస్తారని అదే రాజనీతి అని అన్నారు.

మిగతా 2లో..

## ఉగ్రవాదం వెంటిలేటర్‌పై ఉంది

**జమ్ముకశ్మీర్ ఎన్నికల ప్రచారంలో మోదీ**

**శ్రీనగర్(జనంసాక్షి):** జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదం చివరి శ్వాస తీసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. జమ్ముకశ్మీర్ లాంటి అందమైన ప్రాంతాన్ని వారసత్వ రాజకీయాలు దెబ్బతీశాయని విమర్శించారు. అందుకే పరివారవాదుల రాజకీయాలను ఎదుర్కోవడానికి తమ ప్రభుత్వం కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించిందని తెలిపారు. జమ్ము కశ్మీర్‌లో అప్రకటిత కర్ఫ్యూలు ఉండవని, ఆ రోజులు ముగిశాయని చెప్పుకొచ్చారు. జమ్ముకశ్మీర్‌లోని దోడా జిల్లాలో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రధాని మోదీ

మిగతా 2లో..



జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
15.09.2024



# కలిసిమెలసి శాంతియుతంగా ముందుకు సాగుదాం

**అన్ని మతాలు చెప్పింది ఇదే..**

**ప్రాఫెట్ ఫర్ ద వరల్డ్' పుస్తకం ఆవిష్కరణలో సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్‌హైదరాబాద్(జనంసాక్షి):** అన్ని మతాలు చెప్పింది ఒక్కటేనని, అందరం కలిసిమెలసి శాంతియుతంగా ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. హైదరాబాద్‌లోని ఆరాంఘర్‌లో రచయిత మౌలానా రెహమాన్ రాసిన ' ప్రాఫెట్ ఫర్ ద వరల్డ్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఇది అందరూ చదవాల్సిన పుస్తకమన్నారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ బోర్డు అధ్యక్షుడు మన నగరవాసి అయినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.' అశోక్, నేను లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు ఆయన గిరిజనులు మైనార్టీల గురించి మాట్లాడుతుంటే చాలా సంతోషంగా ఉండేది. అసదుద్దీన్ ఓవైసీ కొన్నిసార్లు కాంగ్రెస్‌ను విమర్శించినా సంతోషంగా అనిపించేది. ఎందుకంటే విమర్శించేది నా సోదరుడే కాబట్టి. ప్రస్తుతం లోక్‌సభలో ప్రజల గొంతు వినిపించే వారు తక్కువగా ఉన్నారు. జైపాల్‌రెడ్డి లాంటి నాయకులు ఇప్పుడు లేరు. ఎన్నికల సమయంలోనే అసద్ భాయ్‌తో కొట్లాట. ఆ తర్వాత నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు మంచి చేయడమే మా లక్ష్యం. నగర అభివృద్ధికి కలిసి పని చేయాలి. మూసీ నదిలోకి నగరంలోని చెత్తంతా వస్తోంది. దాని ప్రక్షాళనకు మీ సూచనలు స్వీకరిస్తాం' అని అన్నారు.

## ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలు జరుపుకోవాలి

**వినాయక మండపాలను దర్శించుకున్న ఉప్పల**



**హైదరాబాద్(జనంసాక్షి):**గణేష్ ఉత్సవాలల్లో భాగంగా శ్రీ గజరాజ న ఉత్సవ కమిటీ ప్రకాశ్ నగర్ బేగంపేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయకుణ్ణి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఆయన మాట్లాడుతూబుద్ధికి,సిద్ధికి నాధుడని, సకలవిఘ్నాలకు వినాయకుడు అధినాయకుడని, చదువు,జ్ఞానానికి, విజయానికి ప్రతీకగా,సకల కార్యాలను నెరవేర్చే వరసిద్ధి ప్రదాత వినాయకుడన్నారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలుతో, ఆరోగ్యాలుతో జీవించాలని, పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. భూమయ్య, రమేశ్, లింగం, బాల కృష్ణ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వరదల వల్ల కాల్వలకు గండ్లతో భారీగా నష్టం

నిధులు మంజూరు చేసింది. అంచనాల తయారీ, పరిపాలనా అనుమతులు, ఆర్థిక అనుమతుల్లో ఎక్కడా జాప్యం జరగకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డితో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సంప్రదింపులు జరిపి, నిర్ణీత వ్యవధిలో పునరుద్ధరణ పనులు వేగవంతమయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు నీటిపారుదలశాఖ తెలిపింది. ఖరీఫ్ పంటను కాపాడటంతోపాటు నీటి సరఫరాను కొనసాగించేందుకు చర్యలతోపాటు పూర్తి స్థాయిలో నష్టం అంచనాలను రూపొందించినట్లు వివరించింది. తాత్కాలిక మరమ్మతులకు రూ.75 కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు రూ.483 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. ఆ అంచనాలతో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి నివేదిక అందించింది. నీటిపారుదల శాఖ పరిధిలో జరిగిన నష్టానికి సాయం అందించాలని కేంద్రాన్ని కోరారు.

## ఏచూరికి తుదివీడ్కోలు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**కామ్రేడ్ సీతారాం ఏచూరి కుటుంబ సభ్యులు వైద్య పరిశోధన కోసం ఆయన భౌతికకాయాన్ని దానం చేశారు. దీనికి సంబంధించిన పత్రాలపై వారు సంతకం చేసి, సీతారాం భౌతిక కాయాన్ని ఎయిమ్స్ హాస్పిటల్ కు అప్పగించారు. కమ్యూనిస్టు యోధుడు సీతారాం ఏచూరి భౌతికకాయం తిరిగి ఎయిమ్స్ కి చేరుకున్నది. ఎయిమ్స్ వద్దకు చేరుకున్న కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు, వివిధ పార్టీల నాయకులు, అభిమానులు సీతారాం ఏచూరికి ఆఖరి సల్యూట్ చేసి కన్నీటి వీడ్కోలు పలికారు. కమ్యూనిస్టు యోధుడు సీతారాం ఏచూరి భౌతికకాయాన్ని శనివారం ఉదయం 11 గంటలకు ప్రజల సందర్శనార్థం వసంత్ కుంజ్‌లోని నివాసం నుండి మూడు దశాబ్దాలుగా పని చేసిన పార్టీ కేంద్ర కార్యాలయం ఎకెజి భవన్‌కు తరలించారు. దివంగత నేతకు నివాళులు అర్పించేందుకు కుటుంబ సభ్యులు, సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు, పార్టీ శ్రేణులు, వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు, మేధావులు, వివిధ వర్గ, సంఘాల నాయకులు, ప్రజా ఉద్యమాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎకెజి భవన్‌కు చేరుకొని సీతారాంకు నివాళులర్పించేందుకు తరలివచ్చారు. ప్రముఖ చరిత్రకారిణి ప్రొఫెసర్ రొమిల్లా థాపర్, కాంగ్రెస్ నాయుకురాలు సోనియా గాంధీ, కాంగ్రెస్ నాయకులు జైరాం రమేష్, అజయ్ మాకెన్, రాజీవ్ శుక్లా తదితరులు నివాళులర్పించారు. ఎన్సీపీ (ఎస్పీ) అధ్యక్షుడు, ప్రముఖ రాజకీయ నాయకుడు శరద్ పవార్ ఏకేజీ భవన్‌కు వచ్చి సీతారాం ఏచూరికి నివాళులర్పించారు. కేరళ, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, అస్సాం, బీహార్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీల సిపిఎం నేతలు సీతారాం ఏచూరి భౌతికకాయానికి నివాళులర్పించారు. ధ్యాహ్నం 3 గంటలకు ఎకెజి భవన్ నుంచి ఎయిమ్స్ వరకు అంతిమ యాత్ర సాగుతుంది. అనంతరం ఆయన కోరుకున్న విధంగా భౌతికకాయాన్ని ఎయిమ్స్‌కు కుటుంబ సభ్యులు అప్పగించారు. యిమ్స్ నుంచి జెఎన్‌యుకు తీసుకొచ్చి స్టూడెంట్స్ యూనియన్ హాలులో శుక్రవారం సాయంత్రం ఉంచారు. సాయంత్రం 4 గంటల వరకు జెఎన్‌యులో నివాళులర్పించే కార్యక్రమం కొనసాగింది. ఆ తరువాత ఆయన భౌతిక కాయాన్ని కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రుల సందర్శనార్థం వసంత్ కుంజ్‌లోని నివాసానికి తరలించారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి భౌతికకాయాన్ని విరాళంగా ఇవ్వడానికి ముందు పొలిట్ బ్యూరో సభ్యులు తుది వీడ్కోలు పలికారు.

**అపరిపక్వ వ్యాఖ్యలు**

# భారాసాకు డ్యామేజ్.. అధికారపక్షానికి మైలేజ్..!!

వాటిని ప్రదర్శించడం కూడా మరొకసారి మహిళా లోకం ఆగ్రహానికి కారణమైంది. పాడి కౌశిక్‌రెడ్డి మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా, మహిళల పట్ల ఉన్న చులకన భావాన్ని బయటపెట్టుకున్నారని భగ్గుమన్నారు. దీన్ని రాజకీయ విశ్లేషకులు కూడా సమర్థించలేదు. అయితే పాడి వ్యాఖ్యలు ప్రధానంగా బీఆర్ఎస్ పార్టీకి, రాబోయే ఎన్నికల్లో నష్టం వాటిల్లేలా ఉన్నట్టు పార్టీ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అత్యధిక సెటిలర్లు ఉన్న గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారు. తెలంగాణవ్యాప్తంగా ఆ పార్టీ గెలిచిన 39 స్థానాల్లో దాదాపు 25 స్థానాలు హైదరాబాద్, చుట్టుపక్కల నియోజకవర్గాల్లోనే దక్కాయి. ఈ స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచిందంటే ప్రధానంగా సెటిలర్ల ఓట్లు కీలకమయ్యాయి. కానీ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వ్యవహారం రాబోయే జీహెచ్ఎంసీ, స్థానిక ఎన్నికల్లో ప్రభావం చూపనుందని విమర్శకులు చెబుతున్నారు.

**ఆది నుంచీ వివాదమే..!!**

బీఆర్ఎస్ కండువా వేసుకున్న మొదలు పాడి కౌశిక్‌రెడ్డి తీరు వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. అప్పటివరకు ఉన్న కార్యకర్తలను, నాయకులను సమన్వయం చేసుకోవడంలోనూ, పాత నేతలతో కలిసిపోవడంలోనూ పదేపదే పార్టీ పెద్దల దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలోనే అభివృద్ధి చర్చకు సిద్ధమా అంటూ మొన్నటి ఎన్నికలకు ముందు చౌరస్తాలో కుర్చీ వేసుకుని, నియోజకవర్గంలో ఫ్లెక్సీలు కట్టించడం అనవసర అత్యుత్సాహంగా స్థానికులు భావించారు. పలు సామాజిక వర్గాలను అగౌరవ పరిచేలా వ్యాఖ్యలు చేసి తుదకు బహిరంగ క్షమాపణలు చెప్పుకునే పరిస్థితులు తెచ్చుకున్నాడు. దళితబంధు, గొర్లు పొందిన లబ్ధిదారుల పట్లా అనుచిత వ్యాఖ్యలు చేశాడు. ఓ జర్నలిస్టును బంధించి దాడి చేయడం, కులం పేరుతో దూషించడమూ తీవ్ర నిరసనలు వెల్లువెత్తాయి. పార్టీ పెద్దలు కూడా జోక్యం చేసుకోక తప్పలేదు. రుణమాఫీ చేయాలంటూ అడిగిన ఓ రైతు పట్ల రైతుబంధు తీసుకుంటున్నవ్, సిగ్గుశరం లేదా అంటూ జమ్మికుంటలో గతేడాది ఎమ్మెల్సీ హోదాలో ఉండి మాట్లాడటం వివాదాస్పదంగా మారింది. ఇలా అనేక సందర్భాల్లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, పార్టీ నాయకత్వాన్ని ఇరుకున పడేవిధంగా వ్యవహరించాడు.

**ఆదేశాలా.. అత్యుత్సాహమా..?**

అరికెపూడి గాంధీ విషయంలో పార్టీ పెద్దల సూచన మేరకే కౌశిక్‌రెడ్డి వ్యవహరించారా లేక అడ్వాంటేజ్ తీసుకోవాలని అత్యుత్సాహం ప్రదర్శించారా అన్నది హాట్ టాపిక్‌గా మారింది. తెలంగాణ, ఆంధ్ర అంటూ ఆయన మాట్లాడిన తీరు సర్వత్రా అభ్యంతరాలు వ్యక్తం కాగా.. అమెరికా నుంచి వచ్చిన కేటీఆర్ హుటాహుటిన పాడి ఇంటికి వెళ్లి ప్రెస్‌మీట్ పెట్టారు. అంతకుముందే ఆయనను ఫోన్‌లో మందలించినట్టు పార్టీ వర్గాల్లో గుసగుసలు వినబడుతున్నాయి. ప్రజల మనోభావాలు గుర్తెరిగి వ్యవహరించాల్సిన ఎమ్మెల్యే దుందుడుకు స్వభావం పార్టీ పట్ల సానుభూతిని దెబ్బతీసేదిగా మారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలు మదనపడు తున్నట్టు సమాచారం. ఈ విషయంలో అగ్రనేతలైన కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు కౌశిక్‌రెడ్డిని సమర్థి స్తారా..? లేక ఎదురుదాడి వ్యూహాన్ని పాటిస్తారా అన్నది వేచిచూడాలి. ఏదేమైనా బీఆర్ఎస్ ఎమ్మెల్యే వైఖరి తేనెతుట్టెను కదిపిన చందంగా మారిందని, ఈ ప్రభావం రాబోయే ఎన్నికల్లో స్పష్టమవుతుందనిరాజకీయ విశ్లేషకుల అభిప్రాయం

**దిగుమతి సుంకాల పెంపుతో**

## కొండెక్కనున్న వంట నూనె..

పెంచారు. వీటికి అగ్రికల్చర్ సెస్ అదనంగా వర్తిస్తుంది. ఈ పెంపుతో దిగుమతులు తగ్గి దేశీయ మార్కెట్లలో వంట నూనె ధరలు పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు."దేశీయంగా సోయా, ఇతర నూనెగింజల సాగు రైతులకు ప్రయోజనం కల్పించేలా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో మధ్యప్రదేశ్, మహారాష్ట్ర రైతులకు లబ్ధి చేకూరనుంది. మార్కెట్ సెంటిమెంట్‌పై ప్రభావం పడకుండా దేశీయ ఉత్పత్తిని పెంచేలా ఈ చర్యలు దోహదం చేస్తాయి" అని ఓ కేంద్ర ప్రభుత్వ అధికారి వెల్లడించారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌తో పాటు గుజరాత్, రాజస్థాన్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నూనె గింజల సాగు ఎక్కువగా ఉంటుంది.ఇదిలా ఉండగా.. ఉల్లి, బాస్మతి బియ్యం ఎగుమతులపై కనీస ఎగుమతి ధరను కూడా కేంద్రం ఎత్తివేసిన విషయం తెలిసిందే. ఎగుమతులకు ఊతమిచ్చి రైతుల ఆదాయాన్ని పెంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. అలాగే ఉల్లిపై ఎగుమతి సుంకాన్ని 40 శాతం నుంచి 20 శాతానికి తగ్గించినట్లు పేర్కొంది. ఎగుమతులకు ఊతమిచ్చి రైతుల ఆదాయాన్ని పెంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. అలాగే ఉల్లిపై ఎగుమతి సుంకాన్ని 40 శాతం నుంచి 20 శాతానికి తగ్గించినట్లు పేర్కొంది.

# ఫిరాయింపులకు ఆద్యుడు కేసీఆరే..

కేసీఆర్ .. రేవంత్‌ని పొడవడానికి వస్తే చూస్తూ ఊరుకుంటారా? ప్రభుత్వాన్ని కాపాడుకోవాలసిన బాధ్యత రేవంత్‌రెడ్డికి ఉంటుందని పేర్కొన్నారు. భారాస నేతలకు అధికారం పోయేసరికి నిద్రపట్టడం లేదని.. .కల్లు తాగిన కోతి మాదిరిగా ఆ పార్టీ ఎమ్మెల్యేల పద్ధతి ఉందని విమర్శించారు. ఫిరాయింపులకు ఆజ్యం పోసిందే కేసీఆర్ అని, సీఎల్పీ విలీనం కూడా కేసీఆరే తెచ్చారని ధ్వజమెత్తారు.

**ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్న బీఆర్ఎస్**

ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టింది భారాస కాదా అని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్ వాసులను కాంగ్రెస్ ఏనాడూ విమర్శించలేదన్నారు. ఆంధ్రా ప్రజలను గతంలో కేసీఆర్ దారుణంగా విమర్శించారని ఆరోపించారు. భారాస పని అయిపోయిందని సొంత పార్టీ నేత అరెకపూడి గాంధీ అంటున్నారని చెప్పారు. ప్రాంతీయతను రాజకీయంగా వాడుకునేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. అరెకపూడి గాంధీ, కౌశిక్‌రెడ్డి ఇద్దరూ చేసింది తప్పే. భౌతిక దాడులు మంచివి కాదు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రతిపక్షం వ్యవహరిస్తోంది. శాంతి భద్రతల అంశంలో కఠినంగా వ్యవహరిస్తాం. పార్టీ ఫిరాయింపులను మేం ఎక్కడా ప్రోత్సహించలేదు. భారాస గతంలో తెదేపా, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను చేర్చుకుంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు భారాస మంత్రి పదవులు ఇవ్వలేదా? అని పొన్నం ప్రశ్నించారు. ఐక్యతకు హైదరాబాద్ ప్రతీకగా నిలుస్తోందని, ఎక్కడైనా అలజడులు సృష్టిస్తే కఠినంగా వ్యవహరించాలని రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. సోషల్ మీడియా ద్వారా రెచ్చగొట్టే, అపోహలు సృష్టించే వారిని ఉక్కుపాదంతో అణిచి వేయాలని సూచించారు. 17న జరిగే నిమజ్జన వేడుకలు రాజకీయాలకతీతంగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రభుత్వం పటిష్ఠ ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే ఉన్నత అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించారు. జంటనగరాల్లో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకుంటుంది. నిమజ్జనంలో ఎక్కడైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే పోలీస్, రెవెన్యూ శాఖలకు సత్వరమే తెలియజేయాలి. శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తాం. ప్రజలు, ప్రజాప్రతినిధులు పూర్తి సహకారం అందించాలి. 16న నిర్వహించే మిలాద్ ఉన్ నబీ పండుగను ముస్లిం మతపెద్దలు 17న జరుపుకునేలా అంగీకరించారని మంత్రి పొన్నం పేర్కొన్నారు.

## ఉగ్రవాదం వెంటిలేటర్‌పై ఉంది

శనివారం ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారసత్వ రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. జమ్ముకశ్మీర్ విదేశీ శక్తులకు లక్ష్యంగా మారింది'దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జమ్ముకశ్మీర్ విదేశీ శక్తుల లక్ష్యంగా మారిందని ప్రధాని మోదీ ఎద్దేవా చేశారు. ఆ తర్వాత పరివారవాదులు ఈ ప్రాంతాన్ని వంచన చేయడం ప్రారంభించారని విమర్శించారు. గతంలో జమ్ముకశ్మీర్?లో పరివారవాదులు తమ పిల్లలను ప్రాజెక్ట్ చేసి కొత్త నాయకత్వాన్ని ఎదగనివ్వలేదని ఆరోపించారు. అందుకే తాము కేంద్రంలో 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే యువ నాయకత్వాన్ని ఏర్పాటు చేయడంపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు జమ్ముకశ్మీర్ భవిష్యత్తును నిర్ణయిస్తాయి. మీరు విశ్వసించిన రాజకీయ పార్టీలు మీ పిల్లల భవిష్యత్తును పట్టించుకోలేదు. వారు వారి వారసుల భవిష్యత్తుపైనే దృష్టి పెట్టాయి. జమ్ముకశ్మీర్ యువత ఉగ్రవాదంతో బాధపడింది. ఈ వారసత్వ పార్టీలు మిమ్మల్ని తప్పుదోవ పట్టించి, వేడుక చూశాయి. జమ్ముకశ్మీర్ ప్రస్తుతం రాళ్లదాడులు లేవు. గతంలో ఉగ్రమూకలు విసిరిన రాళ్లు కొత్త జమ్ముకశ్మీర్‌ను సృష్టించడానికి ఉపయోగించాం." అని నరేంద్ర మోదీ వెల్లడించారు."దాదాపు 2000 సంవత్సరం నుంచి జమ్ముకశ్మీర్ లో పంచాయతీ ఎన్నికలు జరగలేదు. కొత్త నేతలకు అవకాశం రాలేదు.

## హైడ్రాకు చట్టబద్ధత

హైడ్రా చట్టబద్ధమైనదే. ఎగ్జిక్యూటివ్ రెజల్యూషన్ ద్వారా దీన్ని ఏర్పాటు చేశారు. ప్లానింగ్ కమిషన్, క్యాబినెట్ సెక్రటేరియెట్, లా కమిషన్, ఏసీబీ, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వంటివి ఎన్నో ఎగ్జిక్యూటివ్ రెజల్యూషన్ ద్వారానే ఏర్పాటయ్యాయి. అక్టోబర్ లోపు హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురాబోతుంది. హైడ్రాను చట్టబద్ధం చేసేందుకు తెలంగాణ సర్కార్ పని చేస్తుంది. త్వరలో క్యాబినెట్ ఆమోదంతో దీనికి విశేషాధికారాలు రానున్నాయి. వాల్టా, మున్సిపల్, జీహెచ్ఎంసీ, నీటిపారుదల చట్టాల్లోని విశేషాధికారాలు సైతం హైడ్రాకు వస్తాయి. ఆరు వారాల తర్వాత తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో హైడ్రా బిల్లు తీసుకురాబోతుంది. మున్సిపాలిటీలు, నీటిపారుదల, రెవెన్యూ శాఖలకు హైడ్రా సహకారంగా ఉంటుంది. గ్రే హౌండ్స్, టాస్క్ ఫోర్స్ తరహాలోనే హైడ్రా పని చేస్తుందని చెప్పారు.

**సీఆర్‌పీఎస్ బేస్డ్‌క్యాంపుపై**

## మావోయిస్టుల దాడి

పోలీసు సూపరింటెండెంట్ కిరణ్ చవాన్ తెలిపిన వివరాల ప్రకారం.. జాగుర్‌గుండా పోలీస్‌స్టేషన్ పరిధిలోని పోలీసుల బేస్ క్యాంపుపై మావోయిస్టులు ఆకస్మికంగా దాడికి పాల్పడినట్లు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి క్యాంపు సమీపంలో మొహరించిన మావోయిస్టుల బృందం ఒక్కసారిగా 15- 20 సార్లు యూబీజీఎల్‌తో దాడికి పాల్పడినట్లు తెలిపారు. అయితే మావోయిస్టులు దాడి ప్రారంభించిన వెంటనే భద్రతా దళాలు ఎదురు కాల్పులు జరిపాయని, దీంతో వారు పారిపోయారని పేర్కొన్నారు.అనంతరం శనివారం తెల్లవారుజాము నుంచి అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు ఆపరేషన్ చేపట్టాయి. బస్తర్ ఫైటర్లు, డీఆర్జీ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్‌లో పాల్గొని మావోయిస్టుల కోసం వేట సాగించాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలపైకి మావోయిస్టులు కాల్పులు జరిపారు. పోలీసుల ఎదురుకాల్పుల్లో ఓ మావోయిస్టు మృతి చెందాడు. ఘటనా స్థలంలో పెద్దఎత్తున ఆయుధాలు, మావోయిస్టుల సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

## గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు

**హైదరాబాద్(జనంసాక్షి):**గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం తీసుకోవాల్సిన చర్యలపై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ చేసింది. గల్ఫ్ కార్మికులు అధికంగా ఉండే ప్రాంతాల ఎమ్మెల్యేలు, నేతలతో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. గల్ఫ్ కార్మికుల కోసం గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, చనిపోయిన గల్ఫ్ కార్మికుడి కుటుంబానికి రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించాలని చర్చించారు. ప్రజావాణిలో గల్ఫ్ బాధితుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయనున్నారు.

## నేను దీదీ గానేవచ్చా.. సీఎంగా కాదు

వైద్యులకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య చర్చల విషయంలో ప్రతిష్టంభన కొనసాగుతోంది. ఈక్రమంలో శనివారం అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఆందోళన చేస్తున్న జూనియర్ వైద్యులతో రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాట్లాడారు. స్వయంగా ఆమె నిరసన శిబిరానికి వెళ్లి.. వైద్యులు తిరిగి విధుల్లో చేరాలని కోరారు.ఈ హత్యాచార ఘటనను నిరసిస్తూ పశ్చిమ బెంగాల్ ఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయం 'స్వస్థ భవన్' ఎదుట జూనియర్ వైద్యులు గత నెల రోజులుగా ఆందోళన సాగిస్తున్న విషయం తెలిసిందే. మధ్యాహ్నం నిరసన శిబిరానికి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెళ్లారు. ఆమెను చూడగానే 'న్యాయం కావాలి' అంటూ జూనియర్ వైద్యులు నినాదాలు చేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఈ సమస్యను పరిష్కరించడానికి ఇదే తన చివరి ప్రయత్నం అని అన్నారు. గతంలో నేనూ విద్యార్థి నాయకురాలిగా ఉద్యమాల్లో పాల్గొన్నా. ఆందోళన చేయడం మీ హక్కు. కానీ సమస్యను పరిష్కరించేందుకు మీతో చర్చల కోసం చాలా రోజుల నుంచి ఎదురుచూస్తున్నా. భద్రతా సిబ్బంది వద్దని చెప్పినప్పటికీ మీ ఆందోళనలకు సెల్యూట్ చేసేందుకు వచ్చా. ఇక్కడికి నేను ముఖ్యమంత్రిగా రాలేదు. మీ దీదీగా వచ్చా. నాకు సీఎం పదవి ముఖ్యం కాదు. కానీ, నేనొక్కదాన్నే ప్రభుత్వాన్ని నడపట్లేదు కదా అని తెలిపింది

# మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా మలుస్తాం

కరీంనగర్ జిల్లా పర్యటన సందర్భంగా.. ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, అరెకపూడి గాంధీ వ్యవహారంపై స్పందించారు. బాధ్యతగల ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం బాధ కలిగించిందని అన్నారు. ఎమ్మెల్యేలు రోడ్డెక్కి కొట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం ఏం చేయాలో అది చేస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాన్ని గౌరవించాలని ఉపేక్షించాం. గత భారాస ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. ప్రతిపక్ష హోదా లేకుండా సీఎల్పీ సీటును సైతం గుంజుకున్నారు. వాళ్ల మాదిరిగా మేము ప్రవర్తించడం లేదు. అసెంబ్లీలో ప్రతిపక్షం గొంతు వినిపించాలని కోరుకుంటున్నాం. ప్రతిపక్ష నేతలంటే మాకు గౌరవం ఉంది. అసెంబ్లీలో అధికార పార్టీ ఎవరో.. ప్రతిపక్ష పార్టీ ఎవరో స్పీకర్ వెల్లడించారు. శాంతిభద్రతలు కాపాడటం మా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత. భాజపా ఉనికి కోసం రాజకీయ డ్రామాలు ఆడుతోందని భట్టి విక్రమార్క విమర్శించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల అకాంక్షలను..చట్టాలుగా మార్చి పాలన కొనసాగిస్తున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దశాబ్ద కాలంగా పెండింగ్ లో వున్న ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు గ్రామ ప్రజలకు 18 కోట్ల రూపాయలను అందజేశామని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా రుణమాఫీ విషయంలో రాజీపడే ప్రసక్తి లేదన్నారు. రైతులకు ఇన్స్యూరెన్స్ డబ్బులను ప్రభుత్వమే చెల్లిస్తుందన్న భట్టి... 2030 వరకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా 20 వేల మెగవాట్ల విద్యుత్ ఉత్పత్తి దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా రైతులకు ఆదాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పైలట్ ప్రాజెక్టుగా 30 గ్రామాలకు ప్రభుత్వ ఖర్చుతో



వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ పవర్ అందించనున్నామన్నారు. మేడారం గ్రామాన్ని సోలార్ పవర్ పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేస్తున్నామని తెలిపారు. దేశంలోనే మొదటిసారిగా 18 వేల కోట్ల రూపాయలను 15 రోజుల్లో రైతుల ఖాతాల్లో వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేదన్న భట్టి ఎల్లంపల్లి ముంపు గ్రామస్తులకు పెండింగ్ లో ఉన్న 18 కోట్ల రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. ఆదిలాబాదు నుండి ఖమ్మం వరకి పాదయాత్ర చేసానని, మీ అందరి ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రజల ఆశయాలని చట్టాలుగా మార్చి పని చేస్తుంది మా ప్రభుత్వమని, ప్రాజెక్టుల కొంస భూములని ఇచ్చిన వారికి గౌరవం ఇవ్వాలి.అందుకే నిధులు విడుదల చేస్తున్నామన్నారు. రెండు లక్షలు రుణమాఫి చేస్తానని మాట ఇచ్చాం చేసి చూపామని, హామీ ఇవ్వకున్నా 2 లక్షల పైన ఉన్న పంట రుణాలను మాఫీ చేయాలని నిర్ణయించామని, లక్ష రుణమాఫి చేస్తానని మోసం చేసింది నాటి బిఅర్ఎస్ ప్రభుత్వమన్నారు. రుణమాఫీపై బీఅర్ఎస్ మాట్లాడే మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన మండిపడ్డారు. రెండు లక్షల పైన ఉన్నవారికి కూడ వెసులుబాటు కల్పించే యత్నం చేస్తున్నామని ఆయన తెలిపారు. అంతేకాకుండా.' ఓడిపోయిన కూడ రోడ్ల మీదకి వచ్చి బిఅర్ఎస్ ఆందోళన చేస్తుంది. పంటలతో పాటుగా పవర్ ఉత్పత్తి ద్వారా రైతుకు ఆదాయం సమకూరే ఏర్పాటు చేస్తాం. మేడారం గ్రామానికి సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేస్తాం. భవిష్యత్తులో విద్యుత్ రంగంలో తెలంగాణని మోడల్ గా తయ్యారు చేస్తాం. పత్తిపాక రిజర్వాయర్ కోసం బడ్జెట్ లో ప్రతిపాదించాము.త్వరలోనే పనులు మొదలు పెడతాం. ' అని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఇద్దరూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్టుకుంటే.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు సీరియస్ అయ్యారు. ఆ ఇద్దరూ బీఆర్స్ ఎమ్మెల్యేలే.. వారి అంతర్గత విభేధాలతో కొట్టుకున్నారని క్లారిటీ ఇచ్చారు. పత్తిపాక రిజర్వాయర్ ని ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. పనులు మొదలు పెడుతామన్నారు. పత్తపాక రిజర్వాయర్ కి ఈ బ్జడెట్ లో డబ్బులు కెటాయించామన్నారు. అర్థికమంత్రిగా భట్టి ఈ రాష్ట్రంని బడ్జెట్ పరంగా గాడిలో పెడుతున్నారని అన్నారు. సాంకేతికపరమైన ఇబ్బందులు ఉంటే తప్ప అందరికీ రుణమాఫి అయ్యిందన్నారు. అంతకు ముందు పెద్దపల్లి జిల్లా మంథనిలో సెంటిలియన్ సాఫ్ట్ వేర్ కంపనీని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. మంథని ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పిస్తున్న సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభ ఉంటుందన్నారు. చదువుకున్న పిల్లలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనేది మా సంకల్పం అన్నారు. మా మంథని ప్రాంత మేధస్సుకు ప్రపంచ వ్యాప్తంగా పేరుందన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. మంథని లో త్వరలో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు.

# పాడిపై దాడి దారుణం

చెప్పి అన్ని వర్గాలను రేవంత్ రెడ్డి మోసం చేశారని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా ఎమ్మెల్యేల ఇంటికి చేరి, కాళ్లు పట్టుకొని మరీ కండువాలు కప్పుతాడని కేటీఆర్ విమర్శించారు. పదిమంది ఎమ్మెల్యేలు పోయారు, ఇంకా వస్తారు అని కాంగ్రెస్ మంత్రులు నుంచి ఎమ్మెల్యేల వరకు మాట్లాడుతున్నారని అన్నారు. హైకోర్టు తీర్పు తర్వాత కాంగ్రెస్‌లో భయం మొదలైందని తెలిపారు. ఫిరాయింపులపై స్పీకర్‌ను కలిసి సుప్రీం కోర్టు తీర్పులను సైతం ఉటంకిస్తూ పిర్యాదు చేశామని చెప్పారు. దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, కడియం శ్రీహరి మీద డిస్ క్వాలిఫై పిటిషన్ వేసింది కౌశిక్ రెడ్డి అని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున హైకోర్టు జస్టిస్‌కు కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపండి, చావు డప్పులు కొట్టండి అని నాడు రేవంత్ రెడ్డి మాట్లాడారని కేటీఆర్ అన్నారు. కానీ హైకోర్టు తీర్పు వచ్చిన రోజు అరికెపూడి గాంధీని ఖంఅ చైర్మన్‌గా నియమిస్తూ ప్రకటన చేశారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ ఎలా నియమిస్తారని అని ప్రశ్నిస్తే, పోలీసుల అండతో ఎమ్మెల్యే ఇంటిపై దాడికి దిగారని మండిపడ్డారు. ఈ రకమైన గుండాగిరి పదేళ్లలో ఎప్పుడూ లేదని తెలిపారు. ఫ్యాక్షన్ సినిమాలు తలపించేలా దాడులు చేశారని అన్నారు. రేపు జరగకూడనిది జరిగితే, ఎవరు బాధ్యత వహిస్తారు అని ప్రశ్నించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో ఇప్పటికైనా చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గ్యారెంటీలు అమలు చేయాలని అడిగితే ఇలాంటి హైడ్రామాలు చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. పైశాచిక ఆనందం కోసం ఇదంతా రేవంత్ చేస్తున్నాడని అన్నారు. కానీ ఇవన్నీ తిరిగి రేవంత్‌కు తిరిగి చుట్టుకుంటాయని అన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని స్పష్టం చేశారు.పాడి కౌశిక్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసి, పోలీసులే దాడి చేయించారని కేటీఆర్ అన్నారు. దాడి జరిగినప్పుడు ఇక్కడ విధుల్లో విఫలమైన పోలీసులను సస్పెండ్ చేయాలని డీజీపీని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్ట్ చేసి, అర్ధరాత్రి వరకు తిప్పితే, తెలంగాణ ప్రజలు మొత్తం తమ వెంట నిలిచారని అన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే తెలంగాణ ప్రజల పౌరుషం చాటారని అన్నారు. నిన్న మమ్మల్ని హౌస్ అరెస్ట్ చేసి, గాంధీకి రక్షణ కల్పించారని అన్నారు. అదే గాంధీని హౌస్ అరెస్ట్ చేస్తే ఇలాంటి సంఘటనలు జరిగేవి కావని స్పష్టం చేశారు.

**సొంత రాష్ట్ర విద్యార్థులను నాన్ లోకల్ చేస్తారా!**

రాష్ట్రంలోఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్ల ప్రక్రియకు బ్రేకులు పడటంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. వైద్య విద్యను అభ్యసించాలని కోటి ఆశలు పెట్టుకున్న విద్యార్థుల జీవితాలతో ఏమిటీ చెలగాటమని ప్రశ్నించారు. పక్క రాష్ట్రాల్లో అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుంటే.. తెలంగాణలో మాత్రం ఇంకెంత కాలం ఈ సందిగ్ధమని నిలదీశారు. రాష్ట్రంలో ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్ల ప్రక్రియకు బ్రేకులు పడటం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిలువెత్తు నిదర్శనమని కేటీఆర్ విమర్శించారు. విద్యార్థులను ఆగం చేసి.. ఇంకెంత కాలం దీన్ని సాగదీస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బిడ్డలను నాన్ లోకల్స్ గా మార్చి, ఇతర రాష్ట్రాల విద్యార్థులకు పెద్దపీట వేసే జీవో 33 అమలు కోసం కాంగ్రెస్ సర్కారు ఎందుకింత మొండిపట్టు పడుతోందని నిలదీశారు. స్థానికతను నిర్ధారించే విషయాన్ని ప్రభుత్వం ఎందుకింత వివాదాస్పదం చేస్తోందని అడిగారు. రోజురోజుకూ ఇంకా ఎందుకు న్యాయపరమైన చిక్కుల్లోకి నెడుతోందని ప్రశ్నించారు. తమ పిల్లల్ని డాక్టర్లుగా చూడాలని కలలు కంటున్న వేలాది మంది తల్లిదండ్రుల ఆకాంక్షలను దెబ్బతీసే గొడ్డలిపెట్టు లాంటి నిర్ణయాలను ప్రభుత్వం ఇకనైనా వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. జిల్లాకో మెడికల్ కాలేజీ నినాదాన్ని బీఆర్ఎస్ హయాంలో నిజం చేస్తే.. కాంగ్రెస్ సర్కారు రాగానే దారుణంగా నీరుగారుస్తోందని విమర్శించారు.

# విద్యుత్ కేంద్రాలకు కొరత బొగ్గు సరఫరా కొనసాగిద్దాం!

- రోజుకు రెండు లక్షలకు తగ్గకుండా బొగ్గు ఉత్పత్తి, రవాణా జరపాలి!
- ఓసి గనుల్లో నిలిచిన నీటిని తక్షణమే తొలగించాలి!
- అవసరమైతే అదనపు పంపులు వినియోగించండి
- జనరల్ మేనేజర్లకు ఛైర్మన్ మరియు ఎండి ఎన్.బలరామ్ ఆదేశం!

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)



రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ఎటువంటి బొగ్గు కొరత లేకుండా బొగ్గు సరఫరా చేయాలని, దీనికోసం రోజుకు కనీసం రెండు లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని, అదే పరిమాణంలో బొగ్గు రవాణా జరపాలని సింగరేణి సంస్థ ఛైర్మన్, ఎండి ఎన్.బలరామ్ అన్ని ఏరియాల్లో జనరల్ మేనేజర్లను ఆదేశించారు. శనివారం ఉదయం ఆయన అన్ని ఏరియాల జీ.ఎం.లతో వీడియో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఏరియా ఉత్పత్తిని సమీక్షించారు. భారీ వర్షాల వల్ల ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇంకా నిలువు ఉన్న నీటిని తక్షణమే తొలగించాలని, అవసరమైతే అదనపు పంపులు వినియోగించాలని, తద్వారా బొగ్గు ఉత్పత్తిని పెంచాలని సూచించారు. రోజుకు కనీసం 14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించాలని కోరారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడంలో సింగరేణి సంస్థ తన వంతుగా తగినంత బొగ్గును అందించాల్సిన బాధ్యత కలిగి ఉందని పేర్కొంటూ ఉద్యోగులు, అధికారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని అంకితభావంతో పనిచేయాలని, రక్షణతో ఉత్పత్తులు సాధించాలని పిలుపునిచ్చారు. వర్షాల వల్ల గత మూడు నెలల్లో కోల్పోయిన ఉత్పత్తి నష్టాలను భర్తీ చేసుకునేందుకు కృషి చేయాలన్నారు. అలాగే కొత్తగూడెం లోని వి.కె.ఓ.సి. కి తొలి దశ అటవీ అనుమతులు లభించినందున రానున్న రెండు నెలల్లో ఉత్పత్తి ప్రారంభానికి కావాల్సిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా ఏరియాల్లో జనరల్ మేనేజర్లు సూచించిన వాటిపై ఆయన అప్పటికప్పుడు డైరెక్టర్లతో చర్చించి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఇంకా సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ఎం), జి.వెంకటేశ్వర్ రెడ్డి (పిపి అండ్ పా), జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ ఎస్.డి.ఎం.సుభాని, జీ.ఎం. (సి.పి.పి.) జక్కం రమేష్ ఇంకా వివిధ ఏరియాల జనరల్ మేనేజర్లు, వివిధ విభాగాల కార్పొరేట్ జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు అప్రోచ్ రోడ్డు



- పరిశీలించిన జిహెచ్ఎంసి కమిషనర్

హైద రాబాద్, సెప్టెం బర్14 (జనంసాక్షి) : త్వరలో ప్రారంభమయ్యే చర్లపల్లి రైల్వే టర్మినల్‌కు వచ్చే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఈ మేరకు సిఎం రేవంత్‌కు లేఖ రాశారు. దీంతో ఆమె ఇక్కడ రోడ్డు పనులు పరిశీలించారు. రైల్వే టర్మినల్ అభివృద్ధి పనులు తుదిదశకు చేరుకున్న నేపథ్యంలోచర్లపల్లి భరత్‌నగర్ కాలనీ వైపు ఉన్న ప్రధాన అప్రోచ్ రోడ్డుతోపాటు మహాలక్ష్మీనగర్ వైపు ఉన్న 40 అడుగుల రోడ్డును పరిశీలించారు. రైల్వే టర్మినల్‌ను అనుసంధానించే అన్ని రోడ్లను పరిశీలించి, రోడ్డు వెడల్పునకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అప్రోచ్ రోడ్ల విస్తరణకు గాను రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్న టీజీఐఐసీకి స్థలంతోపాటు ఇతర భూముల సేకరణ, ఇళ్ల స్థలాల మార్కింగ్ తదితర ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని.. ప్రైవేటు ఇళ్లు, స్థల యజమానులు సహకరించాలని కోరారు.

## జల్సాలకు అలవాటు పడి వాహనాలు చోరీ

మెదక్, సెప్టెంబర్14 (జనంసాక్షి) : జల్సాలకు అలవాటు పడి వాహనాలు చోరీ చేస్తున్న ఓ దొంగను పోలీసులు పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. మెదక్ జిల్లా శివంపేట పోలీస్ స్టేషన్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి వివరాలు వెల్లడించారు. స్థానికులు అందించిన సమాచారంతో శివంపేట పోలీసులు మండల పరిధిలోని కొత్తపేట గ్రామపంచాయతీలోని రూపుల తండాకు చెందిన జర్పుల మోహన్ అనే 27 ఏళ్ల వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించారు. ఈ విచారణలో చోరీ విషయం బయటపడింది. ఇంటి ముందు పార్క్ చేసిన ద్విచక్ర వాహనాలను చోరీ చేసి నరసాపూర్ మండలం రెడ్డిపల్లికి చెందిన నరేష్ అనే యువకుడికి తక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. 18 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని, వీరిద్దరినీ ఇరువురిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ చెప్పారు. స్వాధీనం చేసుకున్న వాహనాల విలువ సుమారు రూ.6,10,000 ఉంటుందన్నారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన డీఎస్పీ వెంకటరెడ్డి, తూప్రాన్ సీఐ కృష్ణ, ఎస్సై మహిపాల్‌రెడ్డి, సిబ్బందిని ఆయన అభినందించారు.

# నిమజ్జనం రోజు మద్యం అమ్మకాలు బంద్

- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



వరంగల్ బ్యూరో, సెప్టెంబర్ 14 (జనం సాక్షి) : ఈ నెల 16 గణేష్ విగ్రహాల శోభయాత్ర, నిమజ్జన కార్యక్రమం వున్న నేపథ్యంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలో సెప్టెంబర్ 16 (సోమవారం) మద్యం విక్రయాలను నిలిపివేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 ఉదయం 6:00 గంటల నుండి 17 ఉదయం 6:00 గంటల వరకు కమిషనరేట్ వ్యాప్తంగా వైన్ షాపులు (మద్యం దుకాణాలు) మద్యం సరఫరా చేసే బార్ , రెస్టారెంట్లు, క్లబ్‌లు, హెూటళ్ళు మూసివేయాలని ఆదేశించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని పురస్కారించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించేందుకు సెప్టెంబర్ 16 న మద్యం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు తెరిస్తే చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం జరిగేలా సహకరించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రతిభ కనబరిచిన సవరాన్ స్కూల్ విద్యార్థులు

కరీంనగర్, సెప్టెంబర్ 14 (జనంసాక్షి) : కరీంనగర్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుచున్న అర్బన్ మండల స్థాయి క్రీడా పోటీలలో కోతిరాంపూర్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సవరాన్ విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొంటున్న ఈ పోటీలలో కబడ్డీ అండర్ 17 బాలుర విభాగంతో పాటు బాలికల విభాగంలోనూ ప్రథమ స్థానం, కబడ్డీ అండర్ 14 బాలికల విభాగంలో ప్రథమ స్థానంతో పాటు 3000 మీటర్ల పరుగులో ద్వితీయ స్థానం సాధించారు. మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులతో పాటు ఫిజికల్ డైరెక్టర్ లింగారావు జీడిపెల్లిని ప్రధానోపాధ్యాయుడు దేవరం సతీష్ అభినందించారు.

## దొంగతనాలు చేస్తూ పట్టుబడ్డ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

హైదరాబాద్, సెప్టెంబర్ 14 (జనంసాక్షి) : చేసేది సాఫ్ట్‌వేర్ ఉద్యోగం.. జల్సాలకు అలవాటు పడి చోరీల బాట పడ్డాడు. పగలు ఉద్యోగం చేస్తూ.. రాత్రిపూట మరో ఇద్దరితో కలిసి వాహనాల బ్యాటరీల చోరీకి పాల్పడేవాడు. ఈ ముఠా గుట్టును తలకొండపల్లి పోలీసులు రట్టు చేశారు. ప్రధాన నిందితుడు ఇర్ఫాన్ హుస్సేన్ (26)ని అరెస్టు చేశారు. నిందితుడు హైదరాబాద్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేస్తున్నట్లు గుర్తించారు. ఈ ముఠా గత నెలలో చుక్కాపూర్‌లో 8 ట్రాక్టర్లు, ఓ టిప్పర్ బ్యాటరీలను దొంగతనం చేసినట్లు పోలీసులు వెల్లడించారు. హుస్సేన్‌ను అరెస్టు చేసి.. పరారీలో ఉన్న మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు.

## జ్ఞాన్‌వాపి అనేది మసీదు కాదు

### యూపి సిఎం యోగి సంచలన వ్యాఖ్యలు

లక్నో, సెప్టెంబర్14 (జనంసాక్షి) : జ్ఞాన్‌వాపి అనేది మసీదు కాదని ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వారణాసిలోని జ్ఞాన్‌వాపి మసీదును ముస్లింల ప్రార్థనా స్థలంగా పిలవడంపై యోగి అభ్యంతరం వ్యక్తం చేశారు. నిజానికి అది శివుడి దేవాలయమని ఆయన పేర్కొన్నారు. జ్ఞాన్‌వాపిని మసీదుగా పేర్కొంటున్నారని.. దీంతో పరమేశ్వరుడి సన్నిధికి వచ్చే భక్తులు గందరగోళానికి గురవుతున్నారని అన్నారు. ఇది జాతీయ ఐక్యత, సమగ్రతకు కూడా అతిపెద్ద అడ్డంకిగా మారిందని విచారం వ్యక్తం చేశారు. యోగి కామెంట్స్ ఇప్పుడు సంచలనంగా మారాయి.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఇన్సూరెన్స్ పాలసీ

- స్కీముల్లో రవీందర్ సింగ్ దిట్ట... ఎమ్మెల్సీగా బెస్ట్
- మాజీ మేయర్ , మాజీ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్.



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 14 (జనం సాక్షి) : మాజీ మేయర్ , మాజీ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ శనివారం కరీంనగర్ నగరం లో పలు ప్రయివేట్ విద్య సంస్థలలో పనిచేసే ఉపాధ్యాయులను కలిసి మద్దతు కోరడం జరిగింది. ఈ సందర్భంగా సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ ఇప్పుడు జరగబోయే కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ నియోజకవర్గాల స్థానం నుండి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయడం కోసం మీ ముందుకు వస్తున్నాను. అనేక సంవత్సరాల నుండి పట్టభద్రులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రహించి వారి గొంతుకగా పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం పట్టభద్రులకు ఒక ప్రతినిధిగా శాసనమండలిలో పట్టభద్రుల పక్షాన ప్రశ్నించే ఒక గొంతుగా ఈ ఎన్నికలలో పోటీ చేయడం కోసం మీ ముందుకు వస్తున్నానని తెలిపారు. నాకు అవకాశం వచ్చిన కరీంనగర్ నగరానికి కరీంనగర్ మేయర్ గా ఒక రూపాయికే నల్ల పథకాన్ని తీసుకొచ్చిన, తరువాత అదే ఆ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా తీసుకువెళ్లారు. అదేవిధంగా నేను స్వయంగా రూపకల్పన చేసి రూపాయికే అంతక్రియలు పథకాన్ని తీసుకొచ్చారు. అది భారతదేశం లోనే ఒక గొప్ప పథకంగా అప్పటి ఉప రాష్టపతి, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి , వారి మంత్రివర్గం కూడ అభినందనలు తెలిపిన విషయం మనందరికీ తెలిసిందే. రూపాయికే నల్ల, రూపాయికి అంతక్రియలు, రూపాయికే సానిటరీ నాప్కిన్స్ , ఈ విధంగా రూపాయి పథకాలను తీసుకొచ్చి విజయవంతంగా అమలుపరిచిన సందర్భం మనం కరీంనగర్ నగర ప్రజల అనుభవంలో ఉంది. ఇప్పుడు ఎమ్మెల్సీగా నాకు అవకాశం కల్పించి నన్ను దీవించి నాకు ఓట్లేసి గెలిపించి శాసనమండలికి పంపిస్తే నేను స్వతహాగా నిజామాబాద్, అదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాల పరిధిలో ఉన్న అర్హులైన "పట్టభద్రులందరికీ ఒక రూపాయికే హెల్త్, ఆక్సిడెంట్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ" చేయించి ఇస్తానని హామీ ఇస్తున్నాను. నేను శాసనమండలిలో అడుగుపెడితే తప్పకుండా ఈ నాలుగు జిల్లాలో ఉన్న పట్టభద్రులందరికీ కేవలం ఒక్క రూపాయికే హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి మీ కుటుంబాలకు భరోసా కల్పించి, మీకు ఒక సహాయకుడిగా మీకు సంతోషం వచ్చిన, దుఃఖం వచ్చిన, ఒక శాసనమండలి సభ్యుడుగా కాకుండా మీలో ఒకడిగా మీ కుటుంబ భారాన్ని మోసే బాధ్యతను నేను తీసుకుంటాను. అదేవిధంగా ప్రభుత్వం నుండి రావలసిన మన హక్కుల కోసం శాసనమండలిలో ప్రశ్నించే గొంతుగా ప్రజా సమస్యలను నిత్యం ప్రశ్నిస్తూనే ఉంటా, నిరుద్యోగుల ఉద్యోగ అవకాశాల విషయంలో కానీ, ఉద్యోగులకు సంబంధించిన అనేక సమస్యల మీద కానీ, మహిళలకు ఉన్న సమస్యల మీద కానీ, ప్రైవేటు ఉద్యోగస్తులకు ఉన్నటువంటి సమస్యల మీద ఒక అవగాహన ఉన్న వ్యక్తిగా, టీచర్ మా కుటుంబంలోనే మా ఇంటి బాధ్యతను మోస్తుంది కనుక బాధ్యతలు ఆబరువులు నాకు తెలుసు గనుక నేను తప్పకుండా మీకోసం పనిచేస్తానని హామీ ఇస్తున్నానని తెలిపారు. ఈ హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా అర్హులైనటువంటి పట్టభద్రులు అంటే ప్రైవేట్ ఉపాధ్యాయులు, న్యాయవాదులు, మహిళలు, యువకులు, ప్రైవేట్ రంగాల్లో పనిచేసే ఉద్యోగస్తులు ఇలా అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఇందులో చేర్చే విధంగా నేను ప్రయత్నం చేస్తానని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఈ నాలుగు జిల్లాలలో ఉన్న ప్రతి పట్టభద్రుడికి ఆక్సిడెంటల్ , హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ వర్తించే విధంగా పథకాన్ని తీసుకువస్తానాని, అర్హులైన పట్టభద్రుడు ఒక రూపాయి కట్టితే చాలు వారికి హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి ఆపత్రాన్ని వారి ఇంటికి పంపించే బాధ్యతను నేను తీసుకుంటానని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాలో ఉన్న పట్టభద్రులు ఈనెల 30 తారీకు నుండి ఓటరుగా నమోదు చేసుకోవాలని, పోయిన సారి ఎన్నికల్లో ఓటు వేసిన ఓటర్లు కూడ మళ్లీ ఇప్పుడు ఓటరు నమోదు చేసుకోవాలని కోరుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు విద్యాసంస్థల ప్రతినిధులతో పాటు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, గొట్టం మహేష్ , పోన్నం అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీజ డెయిరీతో హరీష్ రావు అక్రమాలు

- మదర్ డెయిరీ విజేతలకు మంత్రి కోమటిరెడ్డి అభినందనలు



నల్గొండ, సెప్టెంబర్ 14 (జనంసాక్షి) : మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావుపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. శ్రీజ పాల ఉత్పత్తి కేంద్రం హరీష్‌రావు బినామీ అని.. ఆ పేరుతో ఆయన చేసిన మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని ఆరోపించారు. నల్గొండ, రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల మదర్ డైరీ ఎన్నికలు శనివారం జరిగాయి. ఈ ఎన్నికల్లో గుడిపాటి మధుసూదన్ రెడ్డి మదర్ డైరీ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. చైర్మన్‌గా ఎంపికైన మధుసూదన్ రెడ్డికి, ఈ ఎన్నికలో గెలిచిన ఆరుగురు డైరెక్టర్‌లకు ఎన్నికల అధికారితో కలిసి సర్టిఫికెట్‌లను మంత్రి కోమటిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ఈ ఎన్నికల్లో 6కు 6 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలిచిందని తెలిపారు.. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లో అన్ని ప్రభుత్వ స్కూళ్లు, హాస్టళ్లు, హాస్పిటళ్లకు మదర్ డైరీ పాలు సరఫరా చేయాలని... ఆ రెండు జిల్లాల కలెక్టర్లకు మంత్రి కోమటిరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మదర్ డైరీ పాలు ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌లను మంత్రి కోమటి రెడ్డి కోరారు. యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి మదర్ డైరీ నుంచే లడ్డూల తయారీకి అవసరమయ్యే నెయ్యిని అందజేయాలని మంత్రి కొండా సురేఖకు తెలిపారు. దీంతో పాటు బీఆర్ఎస్ ప్రభుత్వంలో జారీ చేసిన పాత జీవోను వెంటనే రద్దు చేయాలని మంత్రి వెంకటరెడ్డి కోరారు.

# దారుస్సలాంలో మిలాదున్నబి సదస్సు

- హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి



కరీంనగర్, సెప్టెంబర్ 14 (జనంసాక్షి) : మహమ్మద్ ప్రవక్త జీవితం యావత్తు మానవజాతికి అనుసరణీయమని సున్నీ మర్కజి మిలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి అన్నారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా రబీవుల్ అవ్వల్ మాసం సందర్భంగా శుక్రవారం నగరంలోని ఎంఐఎం కార్యాలయంలో ప్రతి సంవత్సరం మాదిరిగా ఈసారి కూడా దరూద్ షరీఫ్, నాత్ కి మహిఫీల్ ఆధ్యాత్మిక కార్యక్రమం సున్ని మర్కజి మీలాద్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. వారసత్వంగా మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని భవిష్యత్తు తరాలకు చెప్పాల్సిన బాధ్యత ప్రతి ముస్లింపై ఉన్నదని ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. నేటి కంప్యూటర్, స్మార్ట్ ఫోన్ యుగంలో యువత, విద్యార్థులు పెడదారిన పట్టకుండా, చెడు వ్యసనాల బారిన పడకుండా మహమ్మద్ ప్రవక్త జీవిత సూత్రాలు చెప్పారని, వాటిని కుల, మతాలకు అతీతంగా తెలియజేయాల్సిన అవసరం ఖచ్చితంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ హాఫీజ్ యూసుఫ్, ఆతిన, కార్పొరేటర్లు ఫిరోజ్ అఖిల్, శర్ఫుద్దీన్, ఇబ్రహీం బియబాని, మౌలానా ఖయ్యూం జియాయి, మౌలానా అబుల్ కలాం, అయ్యుబ్ ఖాన్, హబీబ్ ఖాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో పౌరహక్కుల నేతలు

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)



సెప్టెంబర్ 5న జరిగిన రఘునాథపాలెం,ఎన్కౌంటర్ పై నిజానిర్ధారణ కు వెళ్తున్న పౌర హక్కుల సంఘం తెలంగాణ నిజానిర్ధారణ బృందాన్ని అక్రమంగా మణుగూరులో పోలీసులు నిర్బంధిచారు. పౌర హక్కుల సంఘం తెలంగాణ నిజానిర్ధారణ బృందం సభ్యులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, అధ్యక్షుడు, పౌర హక్కుల సంఘం తెలంగాణ, ఎన్. నారాయణ రావు, ప్రధాన కార్యదర్శి,పౌర హక్కుల సంఘం తెలంగాణ, కే.రవి, ఉపాధ్యక్షుడు,పౌర హక్కుల సంఘం తెలంగాణ..మాదన కుమారస్వామి, సహాయ కార్యదర్శి,పౌర హక్కుల సంఘం తెలంగాణ..తిరుమలయ్య,న హాయ కార్యదర్శి,పౌర హక్కుల సంఘం తెలంగాణ.జాబాలి, నాయకులు పౌర హక్కుల సంఘం తెలంగాణ. .బాలకృష్ణ, మెంబర్,పౌర హక్కుల సంఘం ఉమ్మడి హైదరాబాద్ జిల్లా కమిటీ.సుదర్శన్,మెంబర్,పౌర హక్కుల సంఘం ఉమ్మడి హైదరాబాద్ జిల్లా కమిటీ.బాలయ్య, ప్రధాన కార్యదర్శి,పౌర హక్కుల సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కమిటీ..వెంకటేష్, మెంబర్,పౌర హక్కుల సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కమిటీ, సారంగపాణి, ప్రధాన కార్యదర్శి,పౌర హక్కుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ.రాంపేట రంజిత్, ఉపాధ్యక్షుడు,పౌర హక్కుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ జయంత్, ఈసీ మెంబర్,పౌర హక్కుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ..నారవినోద్,ఉపాధ్యక్షుడు,పౌర హక్కుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ, శిరీషా, ఉపాధ్యక్షురాలు, పౌర హక్కుల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ, జీ.ఉదయ రాఘవేంద్ర, కోశాధికారి,పౌర హక్కుల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ, 5 సెప్టెంబర్,2024 న జరిగిన రఘునాథపాలెం, ఎన్కౌంటర్లో ఆరుగురు మావోయిస్టులు మరణించిన సంఘటన పై ఈ రోజు 14సెప్టెంబర్,2024 శనివారం నిజానిర్ధారణ కు వెళ్తున్న పౌర హక్కుల సంఘం తెలంగాణ నాయకుల ను ఉదయం 6-15,7-15 మరియు 8-00 గంటలకు మణుగూరు కు మూడు కిలో మీటర్ల దూరం లో బస్ లోనుండి ,మణుగూరు బస్ స్టాండ్ మరియు మణుగూరు రైల్వే స్టేషన్ నుండి 16 మంది పౌరహక్కుల నాయకుల ను అక్రమంగా అరెస్ట్ చేసి అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో నిర్బంధించి నారు..

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి...

(మంచిర్యాల బ్యూరో / జనం సాక్షి)



మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణా మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం జిల్లా నాయకులు మాడుగుల నవీన్ ,శ్రీనివాస్ దాసరి సుమన్‌అన్నారు.సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ ఛైర్మెన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ మంచిర్యాల మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులుగా 345 ముంది,మూడు విభాగాలలో విధులు నిర్వహిస్తున్నామనీ గత కొంత కాలగా వారసత్వ ఉద్యోగలు కల్పించాలని అనేక సార్లు విన్న వించుకున్నా పటించుకున్న వారే లేరన్నారు. తమకు వారసత్వ ఉద్యోగాలు కల్పించక పోగా అదనంగా కొత్తగా 30మంది కార్మికులను తీసుకోవటం సమంజసం కాదన్నారు. అందులోను సాయి కిరణ్ అనే వక్తిని మున్సిపల్ ఆఫీసులో పేరు నమోదు చేసి (పిఫ్ ) కట్ చేస్తున్నారనీ వెంటనే ఏ సంబంధం లేని సాయి కిరణ్ మున్సిపల్ ఆఫీసు నుంచి పేరు " తొలిగించి పిఎఫ్ .రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు.వేంటనే వారసత్వ ఉద్యాగాలు చేసే వారి పేర్లు నమోదు చేసి వారి పేర్లు మీద పీఎఫ్ ఇప్పించాలన్నారు.ఈ నెల 20వ తేది లోపు పరిష్కరించక పోతే మరుసటి రోజు నుంచి విధులు బహిష్కఇస్తామన్నారు.ఈ కార్యక్రమం లో మాడుగుల నవీన్ ,శ్రీనివాస్ దాసరి సుమన్ కుంటరాజమల్లు, అవునూరి లింగయ్యఅవునూరి రాజమ్మ, చిప్పకుర్తి నర్సింగ్, బొల్లం రాత్యంలు పాల్గొన్నారు.

# సమాజం సర్జరీలో జూనియర్ వైద్యులు

**వైద్యుల ఉద్యమం ఇంకా సద్దుమణిగినట్టు లేదు. ఒకవైపు, బెంగాల్ ప్రభుత్వం వైద్యుల్ని సమ్మె విరమించుకోమని అభ్యర్థన పెడుతోంది. చర్చ కోసం సమయం కేటాయిస్తోంది. మరోవైపు, వైద్యులు తమ డిమాండ్లకు ప్రభుత్వం నుండి పరిష్కారం లభించనంతవరకు సమ్మె విరమించుకొనే ప్రశ్నే లేదని బల్ల గుద్ది చెబుతున్నారు. సుప్రీం కోర్టు కూడా సేవల్లో చేరమని చెబుతోంది. అంతా సందిగ్ధంలో ఉంది. లైవ్ టెలికాస్ట్ చెయ్యకపోతే చర్చలు జరగవు అని చెబుతున్నారు.**

జనంసాక్షి



ప్రభుత్వం కోణంలో చూస్తే, వైద్యులు హాస్పిటల్‌కి చాలా అవసరం. పేదలే ప్రభుత్వాసుపత్రులకు వస్తారు. డబ్బున్న వారూ, మధ్యతరగతీ సాధారణంగా ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తారు. జూనియర్ వైద్యుల సమ్మె హాస్పెటల్ సేవలో సమస్యలను తెచ్చి పెట్టింది. రోగులు సరైన ట్రీట్మెంట్ లేక నిస్సహాయ స్థితిలో పడిపోవడం కూడా జరుగుతుంది. ఓపిడీలలో సరైన ట్రీట్మెంట్ దొరకడం లేదు. ఈ కారణాలన్నీ చూపిస్తూ, ప్రభుత్వం జూనియర్ వైద్యుల్నీ, మెడికల్ ట్రైనీలనూ వెంటనే తమ పనుల్లో చేరమని అభ్యర్థిస్తోంది. ప్రభుత్వం తరఫున వాదన ఏమిటంటే, పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. కేసు సిబిఐ చేతుల్లోకి వెళ్ళింది. సిబిఐ తన పని తాను చేసుకుంటోంది. కోర్టుల ఆధ్వర్యంలో కేసు నడుస్తోంది. మహిళల మీద అత్యాచారాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం శాశ్వత పరిష్కారాల కోసం అపరాజిత చట్టాన్ని కూడా వీలైనంత తక్కువ సమయంలో తీసుకొచ్చింది.వ మహిళల సెక్యూరిటీ కోసం పాలనాపరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంది. మహిళా పోలీసుల్ని రాత్రి వేళల్లో నియమించబోతోంది.

ఇక జూనియర్ వైద్యుల కోణంలోనూ, ప్రజల కోణంలోనూ చూస్తే, తమ తోటి స్టాఫ్, ఒక వైద్యురాలు అత్యంత వేదనాభరితంగా, నిస్సహాయ స్థితిలో మానభంగానికి గురై ప్రాణాలను కోల్పోయింది. ఇది వైద్యులూ,ప్రజలూ జీర్ణం చేసుకోలేకపోతున్నారు. పోలీసుల నుండి, ప్రభుత్వం నుండి మానవత్వంతో కూడిన స్పందన రావాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా కొన్ని ప్రయత్నాలు జరగడం జూనియర్ వైద్యులకూ, సాధారణ ప్రజలకూ తీవ్రమైన దిగ్భ్రాంతిని కలిగించాయి. సంబంధిత కాలేజీ ప్రిన్సిపాల్ కి సస్పెండ్ చేయాల్సింది. కానీ ప్రభుత్వం ఆయన్ని సస్పెండ్ చేయకుండా మరో మెడికల్ కాలేజీకి ప్రిన్సిపాల్ గా బదిలీ చేసింది. ఇదిలా ఉంటే, నేరం జరిగిన స్థలానికి ఆనుకొని ఉన్న ప్రదేశంలో అకస్మాత్తుగా మరమ్మత్తులు ఆరంభించడం మరిన్ని సందేహాలకు దారితీసింది. దాంతో పాటు, బాధితురాలు ఆత్మహత్య చేసుకుందని ఆత్మహత్య కథనాలు అల్లి శవ దహనం కూడా వీలైనంత వేగం చేయించేసి డబ్బు ఆశ కూడా చూపించే ప్రయత్నాలు జరిపించడం పట్ల జూనియర్ వైద్యులకు విపరీతమైన కోపం ఉంది. దాదాపు 7,000 మంది మూక 14 ఆగస్టు రాత్రి హాస్పిటల్ మీద పడి జూనియర్ వైద్యులను భయభ్రాంతులకు గురి చేశారు. ఇదంతా కూడా పాలనా యంత్రాంగం ఆశీర్వాదం లేకుండా జరుగుతుందా అన్న ప్రశ్న జూనియర్ వైద్యులకు మాత్రమే కాదు. ప్రజలకు కూడా వస్తోంది. అందుకే, జూనియర్ వైద్యులు సంబంధిత ప్రిన్సిపల్ ని సస్పెండ్ చేయమని కోరుతున్నారు. అలానే, పూర్తిగా వైఫల్యం చెందిన పోలీస్ కమిషనర్ని కూడా తొలగించమని కోరుతున్నారు. రాష్ట్రం మెడికల్ కౌన్సిల్ ని రద్దు చెయ్యమని కోరుతున్నారు. దాంతోపాటు బాధితురాలికి జరిగిన అన్యాయం పట్ల సరైన న్యాయబద్ధమైన పరిష్కారం కోరుతున్నారు. ప్రభుత్వం నుండి సంతృప్తికరమైన సమాధానం రానంతవరకు సమ్మె ఆగేది లేదని చెబుతున్నారు. వీటి మధ్య రోగులు నలిగిపోతున్నారు. ఈ రెండు ఇలా ఉంటే, దగ్గర్లో దుర్గా పూజా కారణంగా అతిపెద్ద మార్కెట్ మిస్ చేసుకుంటున్న వ్యాపార వర్గాలు అత్యంత ఆందోళనలో ఉన్నాయి. దుర్గా పూజ ఒక పూజ మాత్రమే కాదు. కొన్ని వేల కోట్ల రూపాయల వ్యాపారం. ఈ వర్గం కూడా అత్యంత ఆవేదనలో ఉంది. ఈ వ్యాపారం మీద ఎన్నో వేలమంది ఉపాధి కోసం ఆధారపడి ఉన్నారు. వ్యాపారం మందకొడిగా నడుస్తోంది. పూజాకు ముందు వ్యాపారం విపరీతంగా ఉంటుంది. కానీ, ఈ సంవత్సరం అలా కనిపించడం లేదు. అందుకే ఈ వర్గం కూడా కోపంతో ఉంది. కానీ, వైద్యులకు విభిన్న సామాజిక వర్గాల మద్దతు ఉండడం గమనించవలసిన విషయం. వైద్యులు కూడా తమపై వస్తోన్న విమర్శలకు సమాధానంగా ప్రజా క్లినిక్ లను నడుపుతున్నారు. బెంగాల్ ప్రజలు ఇలాంటి ఉద్యమం గత కొన్ని దశాబ్దాలలో చూడలేదు. ప్రభుత్వం కూడా ఉద్యమం తీవ్రతను అంచనా వెయ్యడంలో తప్పటడుగు వేసింది. పార్టీకి సంబంధించిన ఒక రాజ్య సభ ఎంపి కూడా నిరసనను వ్యక్తపరచి రాజీనామా చేశారు.

సుదీర్ఘకాలంలో ఏ ప్రభుత్వం ఉన్నా సరే, ఏ పార్టీ ఉన్నా సరే అనైతిక శక్తులు, అవినీతికర శక్తులు ఆ పార్టీలో ప్రవేశించడం, ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగించడం మనకు తెలిసిందే. నేడు బెంగాల్లో కూడా అదే కనిపిస్తుంది. ఉపాధ్యాయుల నియామకం విషయంలో విపరీతమైన అవినీతి ఇంతకుముందు చూశాం. అప్పుడైనా సరే, పాలకవర్గం జాగ్రత్త పడాల్సింది. దాంతోపాటు హాస్పిటల్లలోనూ, రోడ్లమీద పర్మమెంటు పోలీసుల నిర్వహణ తగ్గి, కాంట్రాక్టు సెక్యూరిటీ గార్డ్స్ నియామకం పెరిగింది. సివిక్ వాలంటీర్ల నియామకం పెరిగింది. వీరి జీతాలు చాలా తక్కువ. ఒక పెద్ద మెడికల్ కాలేజ్ పర్మనెంట్ పోలీసుల నిర్వహణలో ఉండడంవేరు. చూసీ చూడని కాంట్రాక్టు గార్డుల నియామకంలో, నిర్వహణలో ఉండడం వేరు. ప్రపంచీకరణ ఫలితంగా, ప్రతి చోటా పర్మనెంటు ఉద్యోగులు తగ్గారు. కాంట్రాక్టు ఉద్యోగులు పెరిగారు. కాబట్టి పనిలో నాణ్యత చాలా వరకు తగ్గింది. ఇది అన్ని రాష్ట్రాల్లో, అన్ని రంగాల్లో చూస్తున్నాం. నేడు మన పాలకవర్గాలు చాలా రాష్ట్రాల్లో ప్రజలకు ఫ్రీ బి ల అలవాటు చేసి ప్రజల్లో ప్రశ్నించే స్వభావం, నిరసించే గుణం తగ్గించేశారు. ఇలాంటి ప్రజావ్యతిరేక ఆర్థిక విధానాలు ప్రపంచ బ్యాంకు సలహాలతో ముందుకు నడుస్తాయి. కాబట్టి, మనం వుయ్ వాంట్ జస్టిస్ అన్నప్పుడు ఒకవైపు బాధితురాలికి సరైన న్యాయం అందాలి. మరోవైపు, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రతి హాస్పిటల్ లోనూ సెక్యూరిటీలో కాంట్రాక్టు ఉద్యోగులను పూర్తిగా తగ్గించి పర్మనెంట్ పోలీసుల చేతుల్లోకి వెళ్లాలి. అందుకోసం, పోలీసుల నియామకాలు యుద్ధ ప్రాతిపదికలో జరగాలి. విపరీతంగా జరగాలి. మహిళల మీద అత్యాచారాలకు వ్యతిరేకంగా బలమైన చట్టం చేసినంత మాత్రాన ఇవి పరిష్కారం కావు. ప్రజా వ్యతిరేక విధానాలను తొలగించి, ప్రజానుకూల విధానాలు రావాలి. అలానే, ప్రజల్లో సామాజిక, సాంస్కృతిక చైతన్యం పెరగాలి. మహిళల పట్ల చులకన భావం, మహిళలని అవమానించే భాష వాడకం తగ్గాలి. అవతలి మహిళను గౌరవించే సంస్కృతి పెరగాలి. అందుకు నిరంతరంగా సాంస్కృతిక రంగంలో మార్పు జరగాలి. అలానే, మన సినిమాల్లో హీరోల ప్రవర్తన హీరోయిన్ పట్ల అత్యంత చులకన భావంతో ఉంటుంది. వాడే భాష కూడా అలాగే ఉంటుంది. దాన్నే బాగా ప్యాక్ చేసి ఒప్పించే తప్పుడు విలువలు అత్యంత ప్రాచుర్యంలో ఉన్నాయి. ఇలాంటి సినిమాలు చూడకుండా నిరసన తెలియజెయ్యడం కూడా రావాలి. ఇలా సామాజిక , సాంస్కృతిక విప్లవం నిరంతరం జరగాలి. ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడాలి. హింసాత్మకమైన వీడియో గేమ్స్,ఫోర్నోగ్రఫి అంతం కావాలి. అప్పుడే వుయ్ వాంట్ జస్టిస్ ఉద్యమానికి శాశ్వత పరిష్కారం అందిస్తుంది.



**కేశవ్**
**రచయిత, ఆర్థిక సామాజిక విశ్లేషకులు**

## ప్రేమా.. ప్రేమా.. ప్రేమా..!!

మనసులో ప్రేమ పుట్టీ పుట్టగానే రెండు పెదవుల మధ్య
"ఒక ముద్దై"...మురిపిస్తుంది
ప్రేమికుల మధ్య "ఒక బిగికౌగిలై"...ఊపిరాడక
ఇద్దరిని ఉక్కిరిబిక్కిరి చేస్తుంది

మసకచీకట్లో మల్లెతోట వెనకాలో
పార్కులో పచ్చగడ్డిలో డాబాపై వెచ్చని వెన్నెల్లో
పడకగదిలో పూలపాన్పుపై
"ఒక సరసమై"...
సంతోషసాగరాన ముంచుతుంది
"ఒక శృంగారమై".. స్వర్గాన్ని రుచిచూపిస్తుంది
"ఒక మత్తై" ఇద్దరినీ చిత్తుచేస్తుంది
"ఒక మైకమై"...
మరోలోకంలో విహరింపజేస్తుంది
"ఒక కామమై"..
కళ్ళుపొరలు కమ్మి
కాలనాగై కాటు వేస్తుంది
"ఒక జారత్వమై"...
జాతకాలు మారుస్తుంది
"ఒక వ్యభిచారమై"...
సభ్యసమాజానికి చేటు తెస్తుంది
"ఒక మాయని మచ్చగా"...
చరిత్రలో మిగిలిపోతుంది
మతిలేని భగ్న ప్రేమికులిద్దర్ని
"చరిత్రహీనులుగా"...మారుస్తుంది
అందుకే కళ్ళల్లో కదలాడే
...ఆ తొలి ప్రేమ
పెదవుల మధ్య పుట్టే
...ఆ మలి ప్రేమ
కౌగిలిలో నవ్వుతూ
పువ్వులా నలిగిపోయే
...ఆ పిచ్చి ప్రేమ
కామంతో రగిలేపోయే
...ఆ కసాయి ప్రేమ
స్వచ్ఛమైన ప్రేమైతే
ప్రమోదమే ఆమోదమే...
కాని రోజురోజుకది
ఒక అగ్నిజ్వాలగా ఒక అనకొండగా
ఒక సునామీగా మారితే ప్రమాదమే
గుండె నిండా స్వచ్ఛమైన ప్రేమవున్నా
కళ్ళనిండా కసిగా కాటేసే కామముంటే
ఆ ప్రేమ పాలకుండలో
జారిన విషపుచుక్కే జాగ్రత్త ! జాగ్రత్త !
ఓ ప్రేమపక్షుల్లారా..! తస్మాత్ జాగ్రత్త !!

**"కవిరత్న" "సహస్రకవి"**
**పోలయ్య కూకట్లపల్లి**
**అత్తాపూర్ హైదరాబాద్**
**చరవాణి...9110784502**

జనంసాక్షి

# హర్యానాలో కుస్తీ బిడ్డల ప్రభావం



**ఎండి.మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు**
**9951865223**

ప్రస్తుతం జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కుస్తీ బిడ్డల ప్రభావం ఎక్కువే కనిపిస్తున్నది.హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో మన దేశం మెచ్చిన గౌరవ కీర్తి కెరటం, అంతర్జాతీయ కుస్తీ బిడ్డ వినేష్ ఫోగాట్ ప్రభావం ఎక్కువే కనిపిస్తున్నది. కాంగ్రెస్ పార్టీ లో వినేష్ చేరడం, ఎన్నికల్లో పోటీ చేయడం ను హర్యానా ప్రజలు సంపూర్ణంగా సమర్థిస్తున్నారు. బీఫ్ తిన్నారని, గోవులను దొంగిలించారని పలువురికి మీద దాడులు, హత్యల మూలకంగా అక్కడి ప్రజల్లో అధికార బీజేపీ పైన తీవ్ర అసంతృప్తి ఉన్నది. రేప్, మర్డర్ కేసులలో శిక్ష అనుభవిస్తున్న గుర్మీత్ అలియాస్ రామ్ రహీం ను పర్లో మీద విడుదల చేయించినందుకు జైలు మాజీ అధికారికి బీజేపీ ఈ ఎన్నికల్లో టికెట్ ఇవ్వడం లాంటివి జనంలో నానుతున్నాయి. దీనికి తోడు హర్యానా లో ఇతర రాష్ట్రాల కన్నా నిరుద్యోగం ఎక్కువ ఉన్నది. అధిక ధరలు,రైతుల ఆందోళనల మీద ప్రభుత్వం ఉక్కు పాదం, వారికి ఎమ్మెస్పి లేదు, రైతుల సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదు, ఇలాంటి కారణాలు ఇప్పుడు హర్యానా ఎన్నికల్లో బీజేపీ ఎదురు ఈదే పరిస్థితి ఉన్నది. ముఖ్యమంత్రి కట్టర్ ను మార్చడం కూడ బీజేపీకి మైనస్ గా మారేపరిస్థితి ఉన్నది, నిజానికి కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఇక్కడ గతంకన్నా చాలా బాగున్నది.

జనంసాక్షి

**కేజీరీ వాల్ ప్రభావం ఎంత?**

ఢిల్లీ సీఎం కేజీరీ వాల్ జైలు నుంచి విడుదల అయ్యారు. అయినా కోర్ట్ కండిషన్స్ ఆయన ను సీఎం గా ఆయన పూర్తి స్థాయిలో పాలన ను నిర్వహించకూడా అడ్డు కట్ట వేసినట్లే అనక తప్పదు. ప్రతి పనికి ఎల్జీ అనుమతి అంటే, ఆయన పరిస్థితి అగమ్యగోచరమే, ఇక హర్యానాలో ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున కేజీరీ వాల్ ప్రచారం కు వెలుతారు, అంటున్నారు. మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో ఢిల్లీ లో కోర్ట్ తాత్కాలిక బెయిల్ మీద వచ్చి కేజీరీ వాల్ ఇండియా కూటమి తరఫున ప్రచారం చేసినప్పటికి ఫలితం లభించలేదు. ఇప్పుడు హర్యానాలో ఎలా ఉంటుందో? గతం లో ఉన్న ఉత్సాహంతో కేజీరివాల్ పని చేస్తారా?అనే అనుమానాలు కూడ లేక పోలేదు!ఈ అన్నీ పరిస్థితుల మధ్యన ఎన్నో దక్కా ముక్కీలు తిన్న వినేష్ పొగాట్ కుస్తీ దంగల్ నుంచి రాజకీయ దంగల్ లో ఎంతో ఆత్మవిస్వాసం తో దిగినట్లు స్పష్టంగా కనిపిస్తున్నది. అమె లో కేంద్రం ఆమెకు చేసిన మోసం, దగా, అమె మీద అబద్దాల ప్రచారం కు ఖచ్చితంగా జవాబు గా ఈ ఎన్నికల్లో గెలువాలనే పట్టుదల కనిపిస్తున్నది.






ఒక గాయపడిన పులిలా అమె కనిపిస్తున్నారు. వినేష్ పొగట్ మొన్నటి ఒలంపిక్స్ లో ఫైనల్ కు వచ్చి కూడ కనీసం పతకం సాధించలేని పరిస్థితికి తన మీద కుట్ర నే దాగి ఉన్న ఆరోపణలు వచ్చాయి.

**క్రిమినల్స్‌కు మద్దతు**

బీజేపీ మాజీ ఎంపీ బ్రిజ్ భూషణ్ తమ మీద లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని,కుస్తీ బిడ్డలు ఆందోళనలు చేశారు. లాఠీ దెబ్బలు తిన్నారు,అరెస్ట్ అయ్యారు. దేశమంతా రైతులు, రాజకీయ పార్టీల శ్రేణులు, కుస్తీ బిడ్డలకు మద్దతుగా నిలిచారు. అయినా మన పీఎం నరేంద్ర మోడీ ఒక్క మాట మాట్లాడలేదు. బ్రిజ్ భూషణ్ కు టికెట్ కట్ చేసి బీజేపీ మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన కొడుక్కి టిక్కెట్ ఇచ్చింది!ఇలా క్రిమినల్స్ ను ఏదో ఒక రూపంలో సహాయం చేయడం, వారిని, వదులు కోక పోవడం, బీజేపీ కి కొత్త విషయం కాదు, ఇందుకు చాలా ఉదాహరణలు ఉన్నాయి. లకిమ్ పూర్ ఖేరి లో నలుగురు రైతుల, ఒక జర్నలిస్ట్ లను వాహనం తో తొక్కి చంపడానికి కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా తేని కొడుకు కారణం అయ్యాడు. కేసు కూడ అయ్యింది, అయినా అతన్ని పార్టీ లోనే ఉంచుకున్నారు. పదవులు, టిక్కెట్ ఇచ్చారు. ఇలాంటివి చాలా ఉన్నాయి.

**బీజేపీ విధానాలకు చెల్లు**

అందుకే బీజేపీ విధానాలను ఇప్పుడు హర్యానా లో వినేష్ పొగట్, బజరంగ్ పుణ్యా లాంటి కుస్తీ బిడ్డలు తీవ్రంగా వ్యతిరేకస్తున్నారు. పచ్చి క్రిమినల్స్ రామ్ రహీం లాంటి వారి అంధ భక్తుల, మద్దతు దారుల మద్దతుతో మళ్ళీ హర్యానా లో బీజేపీ గెలువాలని చూస్తున్నది!కేజీరివాల్ లాంటి వారి ప్రభావం కూడ ఇక్కడ ఎంత ఉంటుంది. ఇండియా కూటమిలో ఉన్న ఆయన వేరుగా ప్రచారం చేస్తే జరిగే లాభం, నష్టం ను కూడ అంచనా వేసుకోవాలి! నవ్వేటోడి ముందు జారి పడే పరిస్థితి ఇప్పుడున్న రాజకీయ వాతావరణం లో మంచిది కాదు! జరా విపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ ని చూసి నేర్చుకోండి! జాగో, అభి నహీ తో కభీ నహీ!

# దేశ సేవ కోసమే ఇంజనీర్ అయ్యాను






ఇటీవల కోల్ ఇండియాలో ప్రతిష్టాత్మక డైరెక్టర్ పదవినుంచి రిటైర్డ్ అయిన మన తెలంగాణ బిడ్డ బి. వీరా రెడ్డితో చిరు సంభాషణ ను అందిస్తున్నాను. డౌన్ టు ఎర్త్ గా పిలువబడే ఆయన తన, పెరుగుదల మరియు బాల్యం, ఆయన అభిలాష ఆశయం కోరికల గురించి కూడ వివరించారు.

**మాది రామాపురం అనే కుగ్రామం**

నేను తెలంగాణలోని సూర్యాపేట జిల్లాలోని రామాపురం అనే కుగ్రామానికి చెందిన వాడను, ఇది ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ సరిహద్దులకు దగ్గరగా ఉంటుంది. నా పెరుగుదలకు సంబంధించిన వయస్సులో అంతా సంతోషంగా, ఆనందంగా సాగింది. మాది వ్యవసాయ నేపథ్యం కల కుటుంబం. నేను 8వ తరగతిలో ఉన్నప్పటి నుంచి ఒక ఇంజనీరుని కావాలనే సంకల్పంతో ఉన్నాను. దీనికి మా గ్రామంలోని సివిల్ ఇంజనీరు ఒకరి ప్రధాన ప్రేరణ. ఈ నా ప్రేరణకు కారణం నా ఉపాధ్యాయులు, కుటుంబపెద్దలు ప్రధానం! వారి ప్రోత్సాహం లభించడం నా అదృష్టం. అదే నన్ను ఇంతటి వాడిని చేసింది. ఇలా మీ లాంటి వారి ముందు నిలబెట్టింది.

**జీవిత నైజంను జయించడం.. :** మన జీవితం నైజం ఏమిటంటే మనకు అనేక సవాళ్ళను, అడ్డంకులను కల్గించటం,వాటికి మనము ఏవిధంగా ప్రతిస్పందించుతాము అనేది చాల ముఖ్యము. మన జీవితంలోని ప్రతి దశలోను మనకు అడ్డంకులు కలుగుతాయిబీ ఆ సమయంలో అవి మనకు చాల పెద్ద సమస్యలుగాను, ఇబ్బందులుగాను కనిపిస్తాయి. ఉదాహరణకు మనం ఫైనల్ పరీక్షలను వ్రాసే టప్పుడు ఆ పరీక్షలు మనకు ఆ సమయంలో అత్యంత భయంకర మైనవిగా కనిపిస్తాయి. కాని కొన్ని సంవత్సములు గడిచాక వాటిని తలచుకొని మనమే నవ్వుకుంటాము, లేదా చాల ఇష్టంగా నెమరు వేసుకుంటాము. నేను ఏ సమస్యనైనా చాలా లోతుగా, తీక్షణంగా పరిశీలించుతాను, ఆ సమస్యను, పనిని భయం లేకుండా అత్యంత శ్రద్ధ మరియు గాంభీర్యముతో చేపడతాను. ఈ విధానం ఎప్పుడు కూడా సమస్యను పరిష్కరించటంలో సహాయ పడటం నేను నా అనుభవంలో గమనించాను.

**కోల్ ఇండియా లో సంతృప్తి**

బొగ్గు ఉత్పత్తి రంగంలో మరీ ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్లో పనిచేయడం ఎందుకనగా ఈ సంస్థ / రంగం మన దేశ ఇంధన, ఆర్థిక మరియు సామాజిక రంగాలలో అతి ముఖ్యమైన పాత్ర ను పోషిస్తుంది. ముఖ్యమైన/ కీలకమైన నిర్ణయాలు తీసుకునే టీమ్ లో నేను భాగం కావటం ఎవరి నిర్ణయాలు ఇంధన రంగంపై సానుకూల ప్రభావాలు చూపుతాయో, అది అత్యంత ఆనందదాయకం / సంతృప్తి దాయకం. భూగర్భ బొగ్గు గనుల పై డాక్టరేట్‌ను పూర్తి చేయటం. వ్యక్తిగతంగా నాకు సంతృప్తి కరమైన విషయం ఎందుకంటే మనదేశంలో భూగర్భ బొగ్గు మైనింగ్ కు ఎక్కువ అవకాశం ఉన్నది అని నేను ఎప్పుడు కూడ నమ్ముతాను, ఇందులో పరిపరి విధములైన సవాళ్ళు ఉన్నప్పటికిని అవకాశాలు ఉన్నాయి.

**ఇందన సంబంధిత పుస్తకాలు :** కొంత రిలీఫ్ దొరికినపుడు, పరిస్థితులు అనుకూలించి నప్పుడల్లా నేను సాంకేతిక, ఇంధన సంబంధిత అంశాలను చదువుతాను. ఇది కాకుండా తగినంత సమయాన్ని నా కుటుంబంతో, మనుమలు, మనుమరాళ్ళతో గడుపుతాను తద్వారా నేను ఎంతో సేదతీరుతాను, ఆనందాన్ని పొందుతాను. ఇది ఇతరులు,తోటి మైనింగ్ సోదరులు తేల్చవలసిన విషయం. అభివృద్ధిని, అవసరాలను, ఆసక్తులను దృష్టిలో ఉంచుకొని నేను నా శాయశక్తుల మరియు పూర్తి నిజాయితీ, చిత్తశుద్ధితో నాకు సంబంధించిన నేను పని చేశాను. దేశం కోసం పని చేశాను.అంతేకానీ ఇంతకు మించిన ప్రత్యేకత ఏమీలేదు! అంటూ మన దేశం గర్వించదగ్గ ఎన్నో పదవులలో కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేసిన వీరారెడ్డి ముగించారు. ఆయన తదుపరి అసైన్మెంట్ ఏదైనా అందులోను సక్సెస్ సాధించాలని హృదయ పూర్వకంగా ఆశిద్దాం!

**ఎండి. మునీర్,**
**సీనియర్ జర్నలిస్ట్,**

# తెలంగాణ సాయుధ పోరాట దినోత్సవం






భూమి భుక్తి విముక్తి కోసం బ్రిటిష్ పాలనలోనే దేశంలో 500పైగా ఫ్యూడల్ సంస్థానాలు కొనసాగుతున్నాయి. అందులో ఒకటి నిజాం పాలకుడుగా హైదరాబాద్ సంస్థానం ఉన్నది. నిజాం నిరంకుశత్వానికి ఫ్యూడల్ దోపిడీకి వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో 1946 నుండి 1951 వరకు తెలంగాణ సాయుధ పోరాటం కొనసాగింది.

దోపిడికి అణచివేతకు వివక్షతకు గురవుతున్న శ్రామిక ప్రజలు దున్నేవానికి భూమి నినాదంగా భూమి భుక్తి విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో గొప్ప పోరాట ఐక్య త ప్రదర్శిం చినారు. తెలంగాణ నిరంకుశ ఫ్యూడల్ పాలకుడైన నైజాముకు వ్యతిరేకంగా, నిజాంకు దళారిలైన హిందూ అగ్రకుల భూస్వాముల అధిపత్యాన్ని కూల్చివేస్తూ తెలంగాణ రైతాంగం 3000 గ్రామ రాజ్యాలు స్థాపించినారు. 10 లక్షల ఎకరాల భూములను భూస్వాముల నుండి ప్రజలు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఉద్యమంలో 3వేల మంది కమ్యునిస్టోధులు అమరులు అయినారు. తెలంగాణ సాయుధ పోరాటం ఒక కులానికో ఒక మతానికో వ్యతిరేకమైన పోరాటం కాదు. అన్ని కులాల్లోని అన్ని మతాల్లోని పీడిత ప్రజలు ఐక్యంగా భూస్వామ్యవర్గానికి వ్యతిరేకంగా భూస్వామ్య ప్రభువైన నైజాంకు వ్యతిరేకంగా ఒక్కటైన వర్గ పోరాట తిరుగుబాటు.

**విలీనం అంటే నైజాంతో రాజీ :** బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో భారత బూర్జువా వర్గం రాజీ ఒప్పందాలతో 1947 ఆగస్టు 15 స్వాతంత్రం ప్రకటించబడింది. నెహ్రూ పటేల్ నాయకత్వంలోని కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం ఇండియాలో విలీనం కాకుండా ప్రత్యేక రాజ్యంగానే కొనసాగుతామంటున్న నిజాం రాజ్యంపై సెప్టెంబర్ 13 నుండి 17 వరకు ఆపరేషన్ పోలో పేరుతో సైనిక దాడిని నిర్వహించింది. ఇదే కాలం నాటికి తెలంగాణ సాయుధ పోరాటం ఉవ్వెత్తున కొనసాగుతూ నైజామును చుట్టుముట్టి నిజాం సైనికులైన రజాకార్లను దెబ్బ తీస్తూ పెద్దఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్న పరిస్థితి కొనసాగుతున్నది. ప్రజా తెలంగాణ విముక్తి చేరువలో ఉన్నది. నిజాం కొనసాగిస్తున్న అణచివేతపై సుదీర్ఘకాలం మౌనంగా ఉన్న కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం అకస్మాత్తుగా నాటకీయంగా హైదరాబాద్ పై కొనసాగించిన మిలటరీ దాడి కుట్రపూరితమైంది. కేంద్ర ప్రభుత్వం నిజాం రాజుతో కుమ్మక్కుతో కూడిన నాటకీయమైన దాడి మాత్రమేనని నిజాముకు ఇచ్చిన బిరుదులు , భరణాలు, ఇతర మద్దతు తెలియజేస్తున్నవి. పటేల్ యూనియన్ సైన్యాలు భూస్వామ్యవర్గానికి వ్యతిరేకంగా పోరాడుతున్న కమ్యూనిస్టు ప్రజలను గెరిల్లాలను చంపడం, అణచివేయడం ద్వారా వీరి కుమ్మక్కు బహిర్గతమైంది. దున్నేవానికి భూమి కోసం పోరాడుతున్న ఉద్యమాన్ని అణిచివేసి భూ స్వాముల భూముల రక్షణ కొనసాగించిన పటేల్, నెహ్రూ నాయకత్వంలోని కాంగ్రెస్ విధానాలు దున్నేవానికి భూమి కోసం విముక్తి కోసం పోరాడిన ప్రజలకు వ్యతిరేకమైనవి.నైజాం రాజ్యం అధికాబూవానా పెట్టుబడిదారీవర్గాలకే అధికారం చట్టబద్దం చేయడమే తెలంగాణ విలీన ప్రక్రియ. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని రక్తపుక్తటేరుల్లో ముంచి భారత పాలకవర్గాలు తెలంగాణను విలీనం చేసుకున్నారు. విలీనం అంటే భూస్వాములు పెట్టుబడిదారుల కుమ్మక్కుగా మారింది. తెలంగాణా లక్షలాది ప్రజలపై పటేల్ సైన్యం జరిపిన మారణకాండను కీర్తించే బూర్జువా భూస్వామ్యవర్గాల ద్రోహాన్ని విలీన దినము అని కీర్తించడంగా మారిపోయింది.

**ప్రజలపై ఊచకోతే విమోచన :** భూస్వామ్యవర్గాలకు బ్రిటిష్ వలసవాదులందరికి ఆర్ఎస్ఎస్ (బిజెపి) పూర్తిగా నమ్మకమైన బానిసగిరి చేసింది. వివిధ మతాలకు చెందిన భూస్వాములకు సామ్రాజ్యవాదులకు తమ సేవలు అందించడంలో బిజెపికి మతం అడ్డురాలేదు. కానీ విచిత్రంగా బిజెపి పటేల్ సైన్యాలు నిజాంతో జరిగిన కుమ్మక్కును ముస్లిం విమోచనగా పేర్కొం టారు. నిరంకుశ నైజాంకు బలమైన మద్దతుదారులు జమీందారులు జాగిర్దారులైన విసునూరు రామచంద్రారెడ్డిలాంటి హిందూ మతములోని అగ్రకుగ్రకుల భూస్వాములే. ముస్లిం హిందూ పాలకుల ఐక్య దోపిడీకి మత అడ్డంకులు ఏమీ లేవు. వారు దోపిడీ చేయడానికి హిందూ ముస్లిం వివక్షత ఏమి లేదు. ఈ ప్రజా ఉద్యమంలో కులమత విభేదాలు లేని ఐక్య పోరాటం కొనసాగి దొడ్డి కొమరయ్య, బందగి, షోయబుల్లఖాన్, ఐలమ్మలాంటి వివిధ కులాల వివిధ మతాల ప్రజలు వీరులు అమరులైనారు. కులమత బేధాలు లేని గొప్ప వర్గ పోరాటంపై ముస్లిం విమోచన పోరాటం అని ప్రచారం చేయడం కుట్ర కాదా?

జనంసాక్షి

ఆనాటి పాలకులు ముస్లిం హిందూ భూస్వాములుగా దానికి వ్యతిరేకంగా పోరాడిన ప్రజలు హిందూ ముస్లిం ప్రజలు అయితే బిజెపికి మత విమోచనం ఎలా అవుతుంది? చరిత్రనుత్రను వక్రీకరించి కృత్రిమమైన కట్టు కథలు అల్లడం బిజెపి మత ఉన్మాదంతో కూడుకున్న సంకుచితమైన రాజకీయాలు కావా? పోరాట స్ఫూర్తి నేటి పరిస్థితులలో గడిచిన 70 యేండ్లలో ప్రపంచంలో దేశంలో తెలంగాణలో అనేక ముఖ్యమైన మార్పులు వస్తున్నాయి. భారత బూర్జువావర్గాల రాజ్యాధికారంలో పెట్టుబడిదారీ విధానం 1947 నుండి క్రమక్రమంగా పెరుగుతూ అన్నిప్రాంతాల్లో అన్నిరంగాల్లో సంఘటిత పడుతూ వస్తున్నది. గ్రామీణ ప్రాంతంలో పాక్షికంగా ఉన్న భూస్వామ్యవర్గాల దోపిడీకి వ్యతిరేకంగా నక్సల్బరి శ్రీకాకుళము షహరి ఉత్తర తెలంగాణలాంటి అనేక భూస్వామ్య వ్యతిరేక ఉద్యమాలు భూస్వామ్యాన్ని దెబ్బతీసినవి. పై రెండు కారణాల రీత్యా ఒకప్పుడు పాక్షికంగా వున్న భూస్వాములు పెట్టుబడిదారీవర్గాలుగా మారిపోయినారు. నేడు వీర తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని ఎత్తిపట్టడం అంటే శ్రామికవర్గానికి చెందిన అన్నికులాల అన్నిమతాల పీడిత ప్రజలను ఐక్యము చేస్తూ పెట్టుబడిదారి దోపిడీకి అణిచివేతకు వివక్షతకు వ్యతిరేకంగా పోరాడవలసి ఉంటుంది. అగ్రకుగ్రకుల అధిపత్యానికి వివక్షకు వ్యతిరేకంగా కుల నిర్మూలన లక్ష్యంతో పోరాడవలసి ఉంటుంది.



**జంపన్న**
**మార్క్సిస్ట్, లెనినిస్ట్ రచయిత**

# సాదాబైనామాలకు పట్టాలెప్పుడో..?

- భూములు దున్నుతున్నా రికార్డులకెక్కని పేర్లు ..!
- ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురు చూపులు



**వనపర్తి, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):**
సాదా కాగితాలపై అగ్రిమెంట్లు (సాదాబైనామాలు) రాసుకొని కొనుగోలు చేసిన ఆయా భూములను రెవిన్యూ రికార్డుల్లో తమ పేర్ల మీద మార్చుకోవడానికి దరఖాస్తు చేసుకున్న రైతులు నాలుగేళ్లుగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికీ ప్రభుత్వం నుంచి సరైన మార్గదర్శకాలు రానందున అవి పరిష్కారం కావడం లేదు. మరో సారి సాదాబైనామాలపై పట్టాలివ్వడానికి అవకాశం కల్పిస్తామని 2020 అక్టోబర్ 31ని గడువు విధిస్తూ అదే నెల 19వ తేదీన ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే గడువు లోపల దరఖాస్తులను పూర్తి స్థాయిలో చేసుకోలేక పోయామని రైతులు చేసిన విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఆ గడువును నవంబరు 10 వ వరకు పొడగించింది. దీంతో వనపర్తి జిల్లాలో 9831 మంది రైతులు సాదాబైనామాలు పరి ష్కరించాలని మీసేవలో దరఖాస్తు చేసుకున్నారు. వాస్తవానికి ఇప్పుడు అమలులో ఉన్న రెవెన్యూ చట్టంలో సాదాబైనామాల ఊసే లేదు. సాదాబైనామాలు ఉన్నా.. రికార్డుల్లో మార్పులు, చేర్పులు వీలు కాదు.కాబట్టి పాత రెవెన్యూ చట్టం ప్రకారం మాత్రమే సాదాబైనామాలతో హక్కులు కల్పించే అవకాశం ఉంది.

## సర్కారు నిర్ణయంపై ఆశలు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సాదాబైనామాలకు అవకాశం కల్పిస్తామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సుమారు ఆరు నెలల క్రితం ప్రకటించారు. గతంలో చేసుకున్న దరఖాస్తులతోపాటు కొత్తగా మళ్లీ దరఖాస్తులకు అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. దీంతో జిల్లా వ్యాప్తంగా దరఖాస్తులు చేసుకున్న రైతుల్లో ఆశలు చిగురించాయి. ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేస్తే సాదాబైనామాలకు మోక్షం లభించనుంది.

## నాలుగేళ్ల కిందట ఆన్‌లైన్ కష్టాలు

సాదాబైనామాల అమలుకు మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేశారు. భూమి అమ్మిన వ్యక్తి వివరాలతో పాటు కొనుగోలు చేసిన వారి సమాచారం, సర్వేనంబరు, ఆధార్‌కార్డు నంబర్, ఫొటో, ఫింగర్‌ప్రింట్ లేదా ఐరిష్ నమోదు చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. గ్రామ కంఠం స్థలాలకు సర్వే నంబరు లేక ఆన్‌లైన్‌లో నమోదు కాలేదు. ధరణి పోర్టల్‌లో కొన్ని సర్వేనంబర్లు నమోదుకాలేదు. దీంతో సాదాబైనామా పత్రం ఉన్నా ఆన్‌లైన్‌లో నమోదుకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఆన్‌లైన్‌లో నమోదుచేసిన వారు నాలుగేళ్లుగా ఎదురుచూస్తున్నారు.

## మార్గదర్శకాలు జారీకావాల్సి ఉంది

సాదాబైనామాల అమలుకు ప్రభుత్వం నుంచి ఎలాంటి మార్గదర్శకాలు రాలేదు. అన్ని మండలాల నుంచి మీసేవ ఆన్‌లైన్‌లో అప్పట్లో దరఖాస్తు చేశారు. గైడ్‌లైన్స్ వస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుంది. ప్రభుత్వం నుంచి సాదా బైనామాలపై స్పష్టమైన ఆదేశాలు వస్తే క్షేత్రస్థాయిలో అమలు చేసే అవకాశం ఉంది. రెవెన్యూశాఖ మంత్రి ఇటీవల ఈ అంశాన్ని వీడియో కాన్ఫరెన్స్‌లో కూడా ప్రస్తావించడంతో దరఖాస్తుదారులకు మరింత విశ్వాసం పెరిగింది.

## భూములు దున్నుతున్నా

సాదా కాగితాలపై అగ్రిమెంట్లు రాసుకొని కొనుగోలు చేసిన రైతులు ఆ భూములను వారే దున్నుతున్నారు. కాని కొనుగోలు దారుల పేర్లు యజమానులుగా రెవిన్యూ రికార్డుల్లోకి ఎక్కడం లేదు. దీంతో ప్రభుత్వం అందజేస్తున్న రైతు బంధు పంట సాయం తదితర వెసులుబాట్లు వారికి చెందడం లేదు. అంతేకాకుండా గతంలో భూములు దున్నే వారిని కాస్తుకారులుగా పహాణీల్లో నమోదు చేసే ప్రక్రియ ప్రతిఏటా జరిగేది. ఈ పహాణి నకళ్ళ ఆధారంగా వాణిజ్య బ్యాంకులు, సహకార సంఘాలు పంట రుణాలను ఇచ్చేవి .అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ధరణి పోర్టల్ లో పహాణీల నమోదును రద్దు చేయడంతో సాదా బైనామాదారులు క్రాప్ లోన్స్ పొందే అకాశాన్ని కోల్పోయారు. దానికి తోడు సాదా బైనామాలు రాసిచ్చిన చాలా మంది రైతులు చనిపోవడం జరిగింది. పట్టాదారులుగా భూములు అమ్ముకున్న రైతుల పేర్లే కొనసాగుతుండడంతో వారి వారసులు తమ పేర్ల మీద విరాసత్ చేయించు కుంటున్నారు. దీంతో సాదా బైనామా ద్వారా కొన్న వారికి, అమ్ముకున్న వారసుల మధ్య వివాదాలు పెరుగుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో సాదా బైనామాలకు పట్టాలిచ్చే ప్రాసెస్ చేపట్టినా ఆ ప్రక్రియ అంత సులువుగా పూర్తవుతుందని భావించడం లేదని పలువురు రెవిన్యూ అధికారులు అంటుండడం గమనార్హం.

# గణేష్ నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు పూర్తి

- 73 పాండ్స్, 5 పెద్ద చెరువులు వద్ద నిమజ్జన ఏర్పాటు
- ప్రశాంత వాతావరణంలో గణేశ నిమజ్జనం చేయాలని భక్తులకు విజ్ఞప్తి
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని ఏర్పాట్లు
- జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట

**హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 15(జనంసాక్షి):**
హైదరబాద్‌లో ఈ నెల 17 జరుగు గణేష్ నిమజ్జనం కొరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నట్లు జిహెచ్ఎంసి కమిషనర్ తెలిపారు.గణేష్ నిమజ్జనానికి తీసుకువెళ్లే శోభ యాత్ర నుండి నిమజ్జనం చేసే ప్రదేశం వరకు ఎవ్వరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు. రహదారి మరమ్మత్తులు, స్ట్రీట్ లైట్, ట్రీ ట్యూనింగ్ చర్యలు చేపట్టేందుకు పోలీస్, డిప్యూటీ కమిషనర్లు విద్యుత్ సిబ్బంది, యుబిడి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లు కమిటీగా ఏర్పడి మండపం నిర్వాహకులు సూచన మేరకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకున్నారని కమిషనర్ వివరించారు. జిహెచ్ఎంసి వ్యాప్తంగా 73పాండ్స్( కొలనులు) ఏర్పాటు చేసి భక్తులకు అందుబాటులోకి తేవడం జరిగింది. అందులో 27 బేబీ పాండ్స్, 24 ఫోర్టే బుల్, 22 ఎస్కలేటార్ పాండ్స్ ఏర్పాటు చేయడం జరిగింది.73 పాండ్స్‌లలో విద్యుత్, త్రాగునీరు శానిటేషన్, 24 గంటల పాటు ఉండేలా చర్యలు మెన్ మెటీరియల్, క్రేన్ లు సిద్ధం గా ఉన్నాయి.73 పాండ్స్‌తో పాటుగా సరూర్ నగర్ పెద్ద చెర్వు, జీడిమెట్ల ఫాక్స్ సాగర్, బహద్దూర్ పుర మిరాలం చెరువు, కాప్రా ఊర చెరువులైన ఈ 5 పెద్ద చెరువుల వద్ద కూడా నిమజ్జన ఏర్పాట్లను చేయడం జరిగింది. ప్రత్యేకంగా 172 రోడ్ల పనులు,36 ట్రాన్స్ పోర్ట్, 140 స్టాటిక్ క్రేన్‌లు, 295 మొబైల్ క్రేన్స్, 160 గణేష్ యాక్షన్ టీన్స్, 102 మిని టిప్పర్స్, 125 జేసిబిలు ఎంగేజ్,308 మొబైల్ టాయిలెట్స్, 52,270 తాత్కాలిక స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేసినట్లు, అవసరమైన చోట అన్నపూర్ణ బోజన కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ ఆమ్రపాలి కాట తెలిపారు.

# ఓబీసీలకు 50% రిజర్వేషన్ బిల్లును వచ్చే పార్లమెంట్‌లో పాస్ చేయాలి




## తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం

**హైదరాబాద్, సెప్టెంబర్ 14(జనంసాక్షి)**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, అల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు జి. కిరణ్ కుమార్,తెలంగాణ అధ్యక్షులు శివ ముదిరాజ్, విద్యార్థిని నాయకురాలు వసుమతి యాదవ్ ల ఆధ్వర్యంలో సత్య గ్రహ దీక్ష దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన చేయాలని, ఓబీసీ రిజర్వేషన్స్ 50% సీలింగ్ ను ఎత్తివేయాలని, ఓబీసీలకు విద్య, ఉద్యోగ,(చట్ట సభల్లో) రాజకీయ రంగాలలో ఓబీసీలకు 50% రిజర్వేషన్స్ బిల్లును వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశ పెట్టి పార్టీలకు అతీతంగా మద్దతు ఇచ్చి పాస్ చెయ్యాలని ప్రధానంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా మేకపోతుల నరేందర్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం, ఎర్ర శ్రీహరి గౌడ్, ఉపాధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం, కాడబోయిన మల్లేష్ యాదవ్,గిరగాని బిక్షపతి గౌడ్, రాష్ట్ర కార్యదర్శి, పెంట అజయ్ పటేల్ తెలంగాణ బీసీ విద్యార్థి సంక్షేమ సంఘం,పలు బీసీ సంఘాలు, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతు సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి విధానాలను తిప్పి కొట్టండి

## రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ బాల మల్లేష్



**తాండూరు సెప్టెంబర్ 14(జనంసాక్షి)**
తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా తెలంగాణ ప్రాంత ప్రజలకు, స్వేచ్ఛ, స్వాతంత్రాల అందించిన పోరాటాన్ని బిజెపి అవమాన పరుస్తుందని రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఎన్ బాల మల్లేష్ పేర్కొన్నారు.శనివారం, సిపిఐ పార్టీ వికారాబాద్ జిల్లా, కౌన్సిల్ సమావేశం తాండూర్ పట్టణంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి వికారాబాద్ జిల్లా ఇంచార్జ్ బాల మల్లేష్ హాజరయ్యారు. రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా వికారాబాద్ జిల్లా కు విచ్చేసిన వారికి జిల్లా కమిటీ తరపున జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఎన్ బాల మల్లేష్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం కొనసాగించిన పోరాటాన్ని ఈరోజు చరిత్రను తప్పుదోవ పట్టిస్తూ బిజెపి విమోచన దినమని ఇది ముస్లిం రాజు హిందూ ప్రజలకు మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తూ కపట నాటకాన్ని చేస్తుందని, ఆ పోరాటానికి పిలుపునిచ్చిన మగ్గం మోయుద్దీన్ రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి మా పార్టీ నేతలని బిజెపి గుర్తుంచుకోవాలని, ఆ పోరాటం కమ్యూనిస్టు నాయకుల ,కార్యకర్తల రక్త తర్పణంతో, వేల మంది ప్రాణత్యాగాల లతో, తెలంగాణ రాచరిక పాలన నుండి విముక్తి చేశారని, దీన్ని వక్రీకరిస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. ఏ ప్రభుత్వాలైనా 17 సెప్టెంబర్ విషయమై కపట నాటకాలు ఆడుతున్నాయని, ఎవరెన్ని చెప్పినా, ఎవరు ఏమి చేసినా ప్రపంచ చరిత్రలో లిఖించబడిన, ఈ చరిత్రను మార్చడం ఈ ప్రభుత్వాలకు సాధ్యం కాదని వారు తెలిపారు. ఇప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఈ దినాన్ని అధికారికంగా, విలీన దినంగా గుర్తించాలని మేము డిమాండ్ చేస్తున్నాం అని వారు చెప్పారు. జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్ మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలలో కూడా తెలంగాణ సాయుధ పోరాటాన్ని పొందుపరిచి తద్వారా ఈ ప్రాంత మన నేటి విద్యార్థులు భావితర పౌరులకు, ఒక స్ఫూర్తిని, నిజాయితీని, ధైర్యాన్ని నింపుతాయని, రాష్ట్రం కోసం, దేశం కోసం ప్రజల కోసం, తమ బాధ్యతను గుర్తింప చేస్తాయని తెలిపారు. తాండూర్ పట్టణంలో కూడా 17 సెప్టెంబర్ ఘనంగా జరుపుతామని, జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి తాండూర్‌కి రావాలని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా సమస్యలపై పోరాటాలను నిర్మిద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, బషీర్ అహ్మద్, జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి రవీందర్, కార్యవర్గ సభ్యులు పీర్ మహమ్మద్ వెంకటేష్, మునీర్ అహ్మద్, అనంతయ్య, అబ్దుల్లా, సురేష్ ,బిచ్చన్న, రాజు, శ్యామ్ జగదాంబ ,నసీమా బేగం, పున్నెమ్మ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి

**సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు మాత్రమే తక్కువ దేసిబుల్స్ స్పీకర్లను వినియోగించాలి**

**అధిక శబ్దాలను వెలువరచే డీజేలు ఉపయోగిస్తే కేసులు నమోదు చేస్తాం**

**వినాయక నిమజ్జనంలో లేజర్ షో, లేజర్ లైటింగ్ ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు**

**జిల్లా ఎస్పీ శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి**

**మెదక్ బ్యూరో, సెప్టెంబర్ 14(జనం సాక్షి):**
తక్కువ శబ్ద కాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలని..అధిక శబ్దాలను వెలివర్చే డీజేలు ఉపయోగిస్తే కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వినాయక చవితి మండపాల నిర్వాహకులకు, పీస్ కమిటి సభ్యులకు సూచించారు. అలాగే నవరాత్రులు దగ్గర పడుతున్నందున నిమజ్జనాల ఊరేగింపు సమయంలో తక్కువ శబ్ద కాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలని నవరాత్రి వేడుకల సందర్భంగా మండపాల్లో గాని, నిమర్జనం రోజున గానీ అధిక శబ్దాలను వెలువరచే డీజేలను వాడవద్దని ఎస్పీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అధిక శబ్దాలను వెలువరచే డీజే ఉపయోగిస్తే, డీజే వారితో పాటుగా మండపాల నిర్వహకులపై కేసులు



నమోదు చేస్తామన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు మాత్రమే తక్కువ దేసిబుల్స్ స్పీకర్లను వినియోగించాలి. అధిక శబ్దాల వల్ల గుండెపోటు వచ్చి చనిపోతున్నారని ఊరేగింపులు ఆనందకర వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. పోలీస్ వారి సూచనలు పాటించి ఏలాంటి ప్రమాదాలకు గురికాకుండా మండపాల నిర్వాహకులు చూసుకోవాలని, పండగలను ప్రశాంతంగా జరుపుకునేందుకు నిర్వాహకులు పోలీస్ వారికి సహకరించాలని ఎస్పీ కోరారు.

# సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి..!

- వంద పడకలతో ప్రారంభమైన సంజీవని దవాఖాన
- గుండె జబ్బులు ఉన్న చిన్నారులకు ఉచిత వైద్యం
- దేశానికి విద్యా, వైద్యమే దిశా నిర్దేశం చేస్తుంది
- సద్గురు మధుసూదన్ సాయి



**కొండపాక, సెప్టెంబర్ 14 (జనం సాక్షి):**
జీవితంలో డబ్బే పరమావధిగా కాకుండా ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సద్గురు మధుసూదన్ సాయి అన్నారు. కొండపాక మండలంలోని ఆనంద నిలయం వృద్ధాశ్రమం ఆవరణలో నవంబర్ 18 2022 తేదీన ఉద్యోగంతో బాధపడే చిన్నారులకు ఉచిత వైద్యం అందించేందుకు కోసం సత్య సాయి సంజీవని దవాఖానాను అప్పటి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుతో కలిసి సద్గురు మధుసూదన్ సాయి ట్రస్ట్ సభ్యులు పాటు దవాఖానాను ప్రారంభించారు. నాటి నుంచి వైద్య సేవలు అందిస్తూ వచ్చిన ఈ దవాఖాన ఇప్పుడు వంద పడకల దవాఖానాగా పూర్తిస్థాయి వైద్య సేవలను అందించేందుకు సిద్ధమైంది. శనివారం సద్గురు మధుసూదన్ సాయి దవాఖాన భవనాన్ని ట్రస్టు సభ్యులతో కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో సద్గురు మధుసూదన్ సాయి మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో ప్రభుత్వం ముఖ్య సలహాదారుగా పనిచేసిన కె.వి.రమణాచారి సంపూర్ణ సహాయ సహకారాలతో కొండపాకలో సత్యసాయి జూనియర్ కళాశాల చిన్నారుల గుండె సంబంధిత వ్యాధులను నయం చేసేందుకు దవాఖానా తో పాటు రీసెర్చ్ సెంటర్ ను ఏర్పాటు చేశామని అన్నారు. ఇక్కడ విద్యాలయం వైద్యాలయం రెండింటిని ఏర్పాటు చేసేందుకు అప్పటి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఎంతగానో కృషి చేశారని ప్రభుత్వం నుంచి సహకారం అందించారని అన్నారు. ఇప్పుడు సత్యసాయి ట్రస్టు చేస్తున్న సేవా కార్యక్రమాలకు వైద్య సేవలకు ప్రభుత్వ సహకారం అవసరమని అన్నారు. కొండపాకలో ఇంత పెద్ద దవాఖానాను నిర్మించి ప్రజలకు అప్పగిస్తున్నానని అన్నారు. ఈ ఆస్పత్రిని మరింత అభివృద్ధి పరిచి వైద్య సేవలు అందించేలా చూసుకునే బాధ్యత ప్రజలందరిపై ఉందని అన్నారు. ఏదైతే పేదలకు లేదో దానిని పేదలకు అందించడమే నిజమైన ప్రేమ అని సత్యసాయిబాబా తన పుస్తకంలో రాసుకున్నారని గుర్తు చేశారు. వైద్యరంగం ఇంత అభివృద్ధి చెందిన తర్వాత కూడా గుండె జబ్బులతో చిన్నారి పిల్లలు చనిపోవడం బాధాకరమని అలాంటి వారిని కాపాడడమే సత్యసాయి ట్రస్ట్ లక్ష్యమని అన్నారు. సత్యసాయి చేస్తున్న సేవా కార్యక్రమాలకు ప్రజల తోడ్పాటు అవసరమని అన్నారు. సత్య సాయి ట్రస్ట్ దేశ విదేశాల్లో విద్యా వైద్య సదుపాయాలను ప్రజలకు అందిస్తుందని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని ఆడపిల్లలకు ఉచిత విద్యను అందించడం కోసం విద్యాలయాలను నిర్మిస్తున్నామని అన్నారు. కొండపాక లో ఏర్పాటు చేసిన సత్యసాయి జూనియర్ కళాశాల నుంచి చదువుకొని ఉన్నత విద్యకు వెళ్లిన ఎంతో మంది విద్యార్థినిలు ప్రస్తుతం మంచి ఉద్యోగాలను సంపాదించి ఆదర్శంగా నిలిచారని అన్నారు. కొండపాకలో నర్సింగ్, పారామెడికల్ కళాశాలలను ఏర్పాటు చేస్తామని త్వరలోనే సత్యసాయి ట్రస్టు ద్వారా ఈ ప్రాంతంలో యూనివర్సిటీని స్థాపిస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని 25 వేల మంది విద్యార్థులకు ప్రస్తుతం అన్నపూర్ణ సేవా ద్వారా రాగి జావాను అందిస్తున్నామని అన్నారు. ఆనంద నిలయం ప్రాంతం వృద్ధాశ్రమ నిలయం, దేవాలయం, విద్యాలయా%శీ%, వైద్యాలయాలతో మమేకమై దేవాలయంగా మారిందని అన్నారు. సామాజిక సేవయే భగవత్ సేవగా ప్రజలు భావించి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు. డబ్బులు ఉండడం గొప్ప కాదు అని పదిమందికి సహాయం చేసే గొప్ప మనసు ఉండడమే గొప్ప లక్షణంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాష్ట్ర ప్రభుత్వ మాజీ ముఖ్య సలహాదారుడు జేవి రమణాచారి మాట్లాడుతూ... దైవం మానుష రూపేనా అన్నట్టుగా సద్గురు మధుసూదన్ సాయి, సత్య సాయి ట్రస్టు ద్వారా పేద ప్రజలకు ఉచిత విద్యా, వైద్యం అందిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, టీపీసీసీ ఇంటలెక్షన్స్ కమిటీ చైర్మన్ అనంతల శ్యామ్మోహన్, సత్య సాయి ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాస్, ప్రతినిధులు కొండల్ రావు, మోహన్ రెడ్డి, జగన్నాథ్ శర్మ, రాజన్, ఉదయ్ పిలాని, శరత్ చౌదరి, రవి వడ్లమని, ప్రవీణ్, దీక్షిత, సుబ్రహ్మణ్యం, అపర్ణ, శివప్రసాద్, వరలక్ష్మి, రవికిరణ్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# దాత్రి కాలనీలో సొంత ఖర్చులతో సిసి రోడ్డు పనులు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్14(జనంసాక్షి)**
ప్రజల రవాణా సౌకర్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సొంత ఖర్చులతో సీసీ రోడ్డు పనులు జరిపిస్తున్నామని రాజేంద్రనగర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దాత్రి నగర్ కాలనీలో ప్రజల రవాణా అసౌకర్యంగా మారి ప్రమాదాలు జరుగుతుండడంతో చలించిన మాజీ సర్పంచ్, బిజెపి సీనియర్ నాయకులు నీరుడు శేఖర్ ముదిరాజ్ తన సొంత ఖర్చులతో సీసీ రోడ్డును వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సమస్యలు తలేత్తిన్నా తీర్చడమే తక్షణ కర్తవ్యంగా అహర్నిశలు కృషి చేస్తున్నామని వారు పేర్కొన్నారు.



# క్రింది స్థాయి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ లచ్చిరెడ్డి

**శామీర్ పేట (జనం సాక్షి):**
కింది స్థాయి ఉద్యోగులందరి కలలను నెరవేర్చడానికి తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ సిద్ధంగా ఉందని కమిటీ చైర్మన్ లచ్చిరెడ్డి అన్నారు. శనివారం తూముకుంట మున్సిపాలిటీలోని మొగుళ్ళ వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్‌లో రెవెన్యూ శాఖ ఉద్యోగులు, టెక్నికల్ మేనేజర్లు, టైపిస్ట్ కంప్యూటర్ ఆపరేటర్లు వారి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన లచ్చిరెడ్డికి అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కిందిస్థాయి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించ డానికితన వంతు కృషి చేస్తానని చెప్పారు. నిరంతరం ప్రభుత్వ కార్యాలయాలలో ప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాలను సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తూ అధికారులకు వెన్ను దన్నుగా నిలుస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు టైపిస్టుల కృషి అమోఘం అని పేర్కొన్నారు.



# సంపూర్ణ ఆరోగ్య జిల్లాగా మారాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా ను సంపూర్ణ ఆరోగ్య జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమాలను పాటించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కోరారు.జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో శనివారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సిద్ధార్థ యోగ విద్యాలయం, నారాయణపేట పతాంజలి యోగ సమితి, లయన్స్ క్లబ్ సౌజన్యంతో ప్రకృతి ఆరోగ్య అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ విశిష్ట అతిథులుగా హాజరై సరస్వతీ మాత చిత్రపటానికి పూజలు చేసి జ్యోతి ప్రజ్వలనతో సదస్సును ప్రారంభించారు.ఈ సదస్సును ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం తరఫున ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తాము కృషి చేస్తున్నామని తెలిపారు. సదస్సుకు ఎక్కువగా అలోపతిక్ వైద్యులే వచ్చారన్నారు. అలోపతిక్‌లో ప్రకృతికి సంబంధించిన మందులు ఉంటాయని చెప్పారు. జిల్లా ప్రజలు, ముఖ్యంగా మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆమె సూచించారు.ఇలాంటి ప్రకృతి ఆరోగ్య వైద్య సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన పెరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇలాంటి సదస్సులను తరచూ నిర్వహించాలని కోరుతూ నిర్వాహకులను అభినందించారు. సదస్సులో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ.ఆరోగ్యంగా ఉంటేనే జీవితంలో ఏదైనా సాధించవచ్చు అని అన్నారు. ప్రతి ఒక్కరూ రోజులో అరగంట పాటు యోగా, వ్యాయమంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు.అరగంట పాటు యోగ,




వ్యాయామం చేస్తే శరీరానికి రోజంతా శక్తి లభిస్తుందని, రోజువారీ జీవితం సుఖంగా ఉంటుందన్నారు.ప్రస్తుత కాలంలో ఇలాంటి సదస్సులు చాలా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. అంతకుముందు సభాధ్యక్షత వహించిన నారాయణపేట మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాంకిషన్ మాట్లాడుతూ..ఆరోగ్యం ఆసుపత్రులలో లేదని, వంటగది, అమ్మ అక్క చేతులలో ఉందని వ్యాఖ్యానించారు. దేహప్రకృతి అంటే పంచభూతాలని, ప్రతి ఒక్కరు తమ శరీరాన్ని గౌరవించి, శరీరానికి సమతుల్యమైన పోషకాహారాన్ని అందించాలని సూచించారు. ఆరోగ్యం అంటే రోగం లేకుండా ఉండటం కాదని, శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా, సాంఘికంగా ఉండటమే సంపూర్ణ ఆరోగ్యమని ఆయన అభివర్ణించారు. మనసు బాగుంటే, శరీరం బాగుంటుందని, శరీరం బాగుంటే సమాజం బాగుంటుందని సమాజం బాగుంటే సమస్తం బాగుంటుందని ఆయన పేర్కొన్నారు. వర్తమానం గురించి ఆలోచిస్తూ భద్రతతో జీవించాలని అప్పుడే ఆరోగ్యం బావుంటుందని ఆయన తెలిపారు.ఈ సదస్సులో పాల్గొన్న వక్తలు ప్రముఖ ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ కే .వై. రామచంద్ర, డాక్టర్ ఎన్జీ పద్మ, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన ప్రతిష్ఠ న్ ఏపీ, తెలంగాణ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి, ప్రముఖ ఇన్ఫెక్షన్ డిసీజెస్ స్పెషలిస్ట్ డాక్టర్ విజయ్ ఎల్దండి, విశ్వ మానవతా సంస్థ వ్యవస్థాపకులు అల్లూరి శ్రీనివాస్ చౌదరి ప్రసంగిస్తూ ప్రకృతి ఆరోగ్యంపై కార్యక్రమానికి వచ్చిన వారందరికీ చక్కగా అర్థమయ్యే విధంగా వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె అనసూయ, వైస్ చైర్మన్ హరి నారాయణ బట్టాడ్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నరసింహారావు సగరి, ప్రధాన కార్యదర్శి యశ్వంత్ లాండిగే, పతాంజలి యోగాసమితి జిల్లా అధ్యక్షులు సురేష్ కుమార్, విశ్వ మానవతా సంస్థ నారాయణపేట జిల్లా కోఆర్డినేటర్ వెంకటేష్ యాదవ్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, మహబూబ్నగర్ జిల్లా కన్వీనర్ విజయ్ కుమార్, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మల్లికార్జున్, వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, సత్యసాయి సేవా సమితి కన్వీనర్ చిట్టెం మాధవరెడ్డి, భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కన్వీనర్ వెంకోబా,లయన్స్ క్లబ్ సభ్యుడు రవికుమార్ గౌడ్, నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమానికి ముందు స్థానిక వైదిక ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు చేసిన నృత్యాలు, పతాంజలి యోగ సమితి చిన్నారుల యోగాసనాలు, ఆ సమితి మహిళా సభ్యులు చేసిన యోగాసన నృత్యం వీక్షకులను ఎంతగానో అలరించాయి.

## ఉత్తమ ఉపాధ్యాయులకు
# ఘన సన్మానం..!



అవార్డు ప్రదానం చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 14 (జనం సాక్షి)**
ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారికి సన్మానించడం ఆనవాహితిగా వస్తుంది. ఇందులో భాగంగా ఆందోల్ నియోజకవర్గంలోని ఆయా మండలాలకు సంబంధించిన ఉపాధ్యాయులను వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సన్మానించారు. మునిపల్లి మండలంలోని16 మంది ఉపాధ్యాయులకు మంత్రి సన్మానించి ప్రశంసా పత్రం అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం పొందిన వారిలో మాధురి జెడ్పిహెచ్ఎస్ కంకోల్ ఉర్దూ మీడియం పాఠశాల, భాస్కర్ జెడ్పిహెచ్ఎస్ పెద్దగోపులారం, శ్రీవిద్య జెడ్పిహెచ్ఎస్ మునిపల్లి, పూర్ణదుర్గ. జడ్పిహెచ్ఎస్ లోనికలాన్, చంద్రకళ జడ్పిహెచ్ఎస్ కంకోల్, బీ.శ్రీకాంత్, జఫ్ఫ్ జడ్పిహెచ్ఎస్ మేళాసంగం, రమేష్ నాయక్ జడ్పీహెచ్ఎస్ తాటిపల్లి కే .కవిత ఎంపీపీస్ మునిపల్లి, ఆంజనేయులు జడ్పిహెచ్ఎస్ మునిపల్లి, రమాదేవి కేజీబీవీ తాటిపల్లి, ఇర్ఫాన్ ,ఎంపీపీస్ లింగంపల్లి, దుర్గాప్రసాద్, జడ్పిహెచ్ఎస్ అంతారం, వనిత ఎంపీపీస్ కంకోల్, అజయ్ ఎంపీపీస్ పెద్ద చెల్మెడ, శ్రీనివాస్ ఎంపీపీస్ చిన్న చెల్మెడ, సిరాజ్ సుల్తానా యుపిఎస్ ఉర్దూ మీడియం పెద్ద చెల్మెడ ఉపాధ్యాయులకు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్ద చల్మెడ ఉర్దూ మీడియం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు మాధురి మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ప్రశంసా పత్రం, సన్మానం పొందిన తనపై మరింత బాధ్యత పెరిగిందని, విద్యార్థులను తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# సమస్యలలో పేట సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల కళాశాల



### విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు మద్దతు పలికిన విద్యార్థి సంఘాలు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
నారాయణపేట గురుకుల బాలికల కళాశాలలోగల చెట్టుకు ఉన్న కందిరీలు తేనె తెట్టే కందిరీగలు ఒక్కసారి దాడి చేస్తే. వందల మంది విద్యార్థినుల పరిస్థితి ఏంటి విద్యార్థి నీల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇంత దారుణ పరిస్థితికి బాధ్యత ఎవరు వేస్తారు? అవి ఒక్కసారి దాడి చేస్తే పరిస్థితి అయోమయంలో ఉంటుంది, ఇప్పటికే ఇక్కడ హాస్టల్లో గత నెల రోజుల కిందట కుక్కలు14 మంది విద్యార్థినీలు గాయపడినట్టుగా విద్యార్థుల తల్లిదండ్రులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని ఘాటుగా విమర్శించారు. గురుకుల పాఠశాలలో కరెంటు ఉంటేనే బోరు నీరు తాగడం, శుద్ధ జల లేని గురుకుల పాఠశాల అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మా విద్యార్థుల పరిస్థితి ఏంటి? ఎవరు బాధ్యత వహిస్తారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి గురుకుల లో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక గురుకుల పాఠశాల నిర్వహిస్తుంటే కిందిసాయి అధికారులు నిలువెత్తు నిర్లక్ష్యం నిర్వహిస్తు న్నారని విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నారాయణపేట జిల్లా డిష్యూ పాయింట్ కు నేటి వరకు ప్రిన్సిపల్ లేక అయోమయంలో గురుకుల పాఠశాల ఉందని విద్యార్థినిల తల్లిదండ్రులు కొద్దిసేపు మహిళా ఉపాధ్యాయులను నిలదీశారు. ఏంటి ఇంత నిర్లక్ష్యమా మా విద్యార్థినీలు అంటే నోడల్ అధికారి నిర్మలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థినుల తల్లిదండ్రుల డిమాండ్ చేశారు.

# ద్విచక్ర వాహనాల చోరీ దొంగ అరెస్ట్

- 18 ద్విచక్ర వాహనాలు, 20 వేల నగదు స్వాధీనం
- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

**శివ్వంపేట సెప్టెంబర్ 14 (జనంసాక్షి):**
బైకల దొంగను అరెస్ట్ చేసి అతడి నుంచి 18 ద్విచక్ర వాహనాలతో పాటు 20 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రమైన శివంపేట పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బైక్ దొంగకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. శివంపేట మండలం కొత్తపేట గ్రామం రూప్లాతాండకు చెందిన జర్పుల మోహన్ గత కొంతకాలంగా జల్సాలకు అలవాటపడి ఇండ్ల ముందట, పార్కింగ్ స్థలాల వద్ద, రోడ్ల పక్కన ఉన్న ద్విచక్ర వాహనాలను రెక్కి చేసి చోరీ చేస్తాడని ఎస్పీ చెప్పారు. తమ యొక్క పోలీస్ విచారణలో శివ్వంపేట, నార్సింగ్, మనోహరాబాద్, కొల్చారం, కెపిహెచ్బి, కూకట్ పల్లి, సనత్ నగర్ ఏరియాలలో సంచరిస్తూ, మొత్తం 18 చోరీలు చేసినట్లు ఈ కేసులో ఏ1 నిందితుడైన జర్పుల మోహన్ అంగీకరించడం జరిగిందన్నారు. ఇలా చోరీ చేసిన ద్విచక్ర



వాహనాలను తక్కువ ధరకు ఈ కేసులో ఏ 2 నిందితుడైన నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎర్ల నరేష్ కు విక్రయిస్తాడని చెప్పారు. తక్కువ ధరకు ఈ బైక్లను కొనుగోలు చేసిన ఎర్ల నరేష్ కూడా ఇది చక్ర వాహనాలను మరికొంత లాభాలకు ఆశపడి ఇతరులకు బైక్ లను విక్రయిస్తాడని ఎస్పీ తెలిపారు. మొత్తం 18 ద్విచక్ర వాహనాలలో 16 బైకులను గుర్తించామని, మరో రెండు బైకులను విచారణలో గుర్తిస్తామన్నారు. దీంతో ఇద్దరిని అరెస్టు చేయడం జరిగిందని ఎస్పీ చెప్పారు. సమాజంలో బాధ్యతగల పౌరులు ఒకసారి ఆలోచించి, వాహనాలు కొనుగోలు చేయాలని, 5 వేలకు, 10 వేలకు ద్విచక్ర వాహనాలు ఏ విధంగా వస్తున్నాయో ఆలోచించి తెలుసుకోవాలన్నారు. అవసరమైతే ఆర్టీవో కార్యాలయానికి వెళ్లి లేదా ఆన్ లైన్ కొనుగోలు బండ్లకు సంబంధించి రిజిస్ట్రేషన్ పేపర్లు, ఆర్సీలు సరిగ్గా ఉన్నాయో లేదో గుర్తించాలన్నారు. కొందరు వ్యక్తులు అయితే రిజిస్ట్రేషన్ చార్జీలకు కక్కుర్తి పడి వారి వాహనాలను రిజిస్ట్రేషన్ చేసుకోక చేసుకోకపోవడం శోచనీయమన్నారు. తమ పోలీస్ శాఖ నుంచి కూడా గ్రామాలలో నిఘాను పెంచి చోరీలను అరికడతామని ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కేసులో ఏ 1 నిందితుడు జర్పుల మోహన్, ఏ2 నిందితుడు ఎర్ల నరేష్ ఇద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. నమ్మదగిన సమాచారం మేరకు నిందితులను వారి యొక్క ఇళ్ల వద్ద నుండి అందులోకి తీసుకొని తమ సిబ్బంది తో విచారించామని తెలిపారు. ఈ చోరీ కేసు చేదనలో కృషిచేసిన తూప్రాన్ డిఎస్పి ఎస్. వెంకట్ రెడ్డి, తూప్రాన్ సిఐ రంగా కృష్ణ, సిసిఎస్ ఇన్స్ స్పెక్టర్ తిరుమలేష్, శివ్వంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి, సిసిఎస్ సిబ్బంది ప్రశాంత్, దత్తు, రాము, చిట్టిబాబులతో పాటుగా శివ్వంపేట పోలీస్ కానిస్టేబుల్ లు గోపాల్, మహేందర్, జాన్, రాజులను ఎస్పీ అభినందించి, రివార్డులు అందజేశారు.

### జిల్లాలోని అన్ని కోర్టులలో ఈ నెల 28న జాతీయ లోక్ అదాలత్

### జిల్లా జడ్జి బి. పాపిరెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 28న జిల్లాలోని అన్ని కోర్టులలో 'జాతీయ లోక్ అదాలత్'ను నిర్వహించనున్నట్లు జిల్లా జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి. పాపిరెడ్డి తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ విషయమై జిల్లా కోర్టులోని తన చాంబర్ లో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజీ పడదగిన అన్ని కేసులను 28 న నిర్వహించే జాతీయ లోక్ ఆదాలతో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. క్రిమినల్ కేసులు, మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, ప్రి లేటిగేషన్ కేసులు, ఇన్సూరెన్స్ కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, భూతా గదా కేసులు, ట్రాఫిక్ చలాన్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఎన్ఐ ఆక్ట్, బ్యాంకు ప్రి లిటీగషన్ కేసులు, ఈ పెట్టి కేసులు, సివిల్ కేసులు, ఎక్సైజ్ కేసులు, చిట్ఫండ్, చెక్ బౌన్స్ కేసులు, తదితర రాజీ పడే అన్ని కేసులను పరిష్కరించుకోవచ్చని ఆయన వెల్లడించారు. రాజి పడే 3052 కేసులను తాము గుర్తించి నోటీసులను జారీ చేశామని, సంబంధిత అధికారులకు తగిన సూచనలు సైతం జారీ చేసినట్లు ఆయన వెల్లడించారు. కేసుల పరిష్కారం కోసం 6 ప్రత్యేక బెంచిలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈనెల 2 నుండి ముందస్తుగా కేసులను పరిష్కరిస్తున్నామని, ఇప్పటివరకు సుమారు 1500 కేసులు పరిష్కరించినట్లు ఆయన వెల్లడించారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు, న్యాయవాదులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ మీడియా సమావేశంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జ్ సెక్రటరీ డి. ఇందిరా తదితరులు హాజరయ్యారు.

# ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తున్న వారిని అడ్డుకున్న కాలనీవాసులు

### పార్కు కోసం ఈ నెల 8న మున్సిపల్ చైర్మన్ భూమి పూజ

### వారిపై భౌతిక దాడి, నాటిన మున్సిపల్ బోర్డును తొలగింపు

### మున్సిపల్, పోలీసులకు రాతపూర్వక ఫిర్యాదు చేసిన కాలనీవాసులు

**అచ్చంపేట సెప్టెంబర్ 14 (జనం సాక్షి):**
పట్టణంలోని విద్యానగర్ వెంకటేశ్వర కాలనీ సర్వే నెంబర్ 305, 307లో ఉన్న 1200 స్క్వేర్ యార్డ్స్ పార్కుకు సంబంధించిన భూమిని రఘు రవి కిషోర్ అనే వ్యక్తులు ఈ స్థలం మాది అని ఇక్కడ ఎలాంటి పార్కులు నిర్మించరాదని, పై సర్వే నెంబర్ల స్థలములో ఇట్టి స్థలం మున్సిపల్ శాఖకు సంబంధించిందని బోర్డు కూడా ఏర్పాటు చేశారు. కాని పై వ్యక్తులు అన్యాయంగా బోర్డును తొలగిస్తూ స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్న క్రమంలో కాలనివాసులైన నర్సింహారెడ్డి, తిరుపతయ్య, వెంకటరెడ్డి, రమేష్, శ్రీరామ్, మోతిలాల్ ఇలా పలువురు వారిని నివారించే ప్రయత్నం చేశామన్నారు. ఈ క్రమంలో వారు భౌతిక దాడిచేశారని ఆరోపించారు. కాలనీవాసుల సమాచారం మేరకు. 1992లో వెంచర్ చేసిన క్రమంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆనాడు స్థలాన్ని గ్రామపంచాయతీకి కేటాయించారన్నారు. తదుపరి 2011లో పై సర్వే నెంబర్లకు సంబంధించిన భూమిని 283 చదరపు గజాల స్థలాన్ని రైస్ మిల్లు అసోసియేషన్ భవన నిర్మాణానికి కేటాయించాలని ఆనాడు గ్రామపంచాయతీ తీర్మానం చేశారన్నారు. తిరిగి అట్టి స్థలంపై కాలనీవాసుల డిమాండ్ మేరకు ఈనెల 8న మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు పార్కు కోసం భూమి పూజ చేశారు. ప్రస్తుతం



భూములకు రెక్కలు రావడంతో.. ఆనాడు వెంచర్ చేసిన వారు ప్రభుత్వా నిబంధనలు ప్రకారం గ్రామపంచాయతీకి కేటాయించినప్పటికీ అట్టి స్థలం 2020లో మున్సిపల్ శాఖ వారు ఈ స్థలం ప్రభుత్వానికి సంబంధించిందని బోర్డు సైతం ఏర్పాటు చేశారు. సుమారు రెండు కోట్ల ధర పలుకుతుంది. దీనిపై మరోసారి ఆనాడు వెంచర్ చేసి ఆనాడు గ్రామపంచాయతీకి కేటాయించిన వ్యక్తులే అన్యాయంగా స్థలాన్ని తిరిగి పొందేందుకు కుట్రలు చేస్తూ ప్రభుత్వ నిబంధనలు తమకేమీ చెల్లవంటూ దౌర్జన్యం చేసే ప్రయత్నం చేస్తూన్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. దౌర్జన్యానికి పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ప్రభుత్వం గ్రామపంచాయతీ లేఔట్స్‌పై విధించిన ఆంక్షలు తొలగించాలి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ లేఔట్స్లో ఉంచిన ఆంక్షలు తొలగించాలని తెలంగాణ రియల్ ఎస్టేట్స్ మార్కెటింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ అన్సార్ హుస్సేన్ డిమాండ్ చేశారు. శనివారం నారాయణపేట పట్టణంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో జరిగిన సమావేశం అనంతరం పత్రికా సమావేశాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తప్పిదాల వల్ల గ్రామపంచాయతీ లేఔట్స్ పై విధించిన అంక్షల వల్ల రియల్ ఎస్టేట్స్ రంగము కుదేలయ్యింది. ప్రస్తుత ప్రభుత్వము కూడా ఎన్నికల ముందు ఎల్ఆర్ఎస్ రద్దు కాంగ్రెస్ ముద్దు అనే నినాదంతోటి ముందుకు రావడంతో అందరూ ఏకతాటిపై నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకున్నాం.మన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ రంగంపై మంచి పట్టు ఉంది కాబట్టి రియల్ ఎస్టేట్స్ రంగము పరిగెత్తుతుందని అనుకున్నా ము.ఈ రియల్ రంగంపై ఆశలు పెట్టుకుని ఎందరో లక్షల నిరుద్యోగులు మార్కెటింగ్ చేసుకుంటూ జీవనోపాధిని పొందుతున్నారు కాబట్టి వెంటనే ప్రభుత్వము ఎల్ఆర్ఎస్ ను రద్దుచేసి. గ్రామపంచాయతీ లేఔట్స్‌పై మిగిలి ఉన్న ప్లాట్లను వెంటనే రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభించాలని అలాగే రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ చార్జీలను పెంచాలనే యోచనను విరమించుకోవాలని తెలిపారు. జిల్లా అధ్యక్షులు బి శివాజీ మాట్లాడుతూ




గ్రామ పంచాయతీల లేఔట్స్ పై విధించిన అంశాలను ఎత్తివేయడం ద్వారా రిజిస్ట్రేషన్‌ల రూపంలో ప్రభుత్వానికి ఎంతో ఆదాయం సమకూరుతుందని తెలిపారు. మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు బాబు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వము ఎల్ ఆర్ ఎస్ రద్దుచేసి సామాన్య మధ్యతరగతి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. అలాగే ఎక్కువ మొత్తం రిజిస్ట్రేషన్ ఆఫీసులలో సరియైన సదుపాయం లేదని సదుపాయాలతో ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వమే సొంత భావనాలను నిర్మించాలని కోరారు. నారాయణపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవి గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీ ప్లే ఆర్ట్స్‌పై మిగిలి ఉన్న ప్లాట్లను రిజిస్ట్రేషన్లు ప్రారంభించి సామాన్య మధ్యతరగతి రియాల్టర్లను ఆదుకొని వారి జీవితాలను బంగారుమయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రాఘవేంద్ర శీను ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## అపరిశుభ్రత వల్లే అనారోగ్యం..!

### జహీరాబాద్ డిఎల్పిఓ అమృత

**న్యాల్ కల్, సెప్టెంబర్ 14, (జనం సాక్షి) :**
పక్షం రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రధానంగా త్రాగునీరు శుభ్రత లోపించి అనారోగ్యాల బారిన పడే ఆస్కారం అధికంగా ఉందని, ఇట్టి తరుణంలో ప్రతి ఒక్కరూ నీటిని వేడి చేసి చల్లార్చిన అనంతరం త్రాగడం ఎంతో ఆరోగ్యానికి ప్రయోజనకరమని జహీరాబాద్ డిఎల్పిఓ అమృత స్పష్టం చేశారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని కల్బేమల్, మెటల్ కుంట, బసంతపూర్ గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఇచ్చిన సంచార ప్రదేశాలు, ప్రధాన వీధులు, ఆధ్యాత్మిక నిలయాలు, పాఠశాలల ఆవరణ, నీటి నిల్వలు ఉన్న ప్రదేశాల్లో శుభ్రత లోపించకుండా స్థానిక అధికారుల బృందం వెను వెంటనే పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఏ మాత్రం అలసత్వం వహించిన చర్యలు తప్పవని డిఎల్పిఓ హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీఓ సురేష్ కుమార్, ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.



## మాజీ మంత్రి లక్ష్మారెడ్డిని పరామర్శించిన కేటీఆర్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతా రెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే . అయితే శనివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, వివేక్, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మర్రి జనార్దన్ రెడ్డిలు నాగర్ కర్నూల్ జిల్లా, తిమ్మాజీపేట మండలం, ఆవంచ గ్రామంలోని లక్ష్మారెడ్డి ఇంటికి వెళ్లి శ్వేతా రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ మంత్రి లక్ష్మారెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.






# మహిళా స్వరాజ్యం

ఆదివారం
15 సెప్టెంబర్ 2024

జనంసాక్షి
www.janamsakshi.org




# డిజిటల్ యుగంలో ఏఐ ప్రభావాలు, అవకాశాలు, సవాళ్లు

ఈ ఆవిష్కరణలలో ఈరోజు మనం ఇంటర్నెట్, కంప్యూటర్స్ గురుంచి తీసుకున్నట్లయితే ఇంటర్నెట్ అభివృద్ధి ప్రారంభంలో ఒక ప్రభుత్వ ప్రాజెక్ట్ మాత్రమే, తదుపరి బిలియన్ల మంది ప్రజలను అనుసంధానించే ప్రపంచ వ్యవస్థగా పరిణామం చెందింది. ఇది కమ్యూనికేషన్, ఇ-కామర్స్ మరియు విస్తారమైన జ్ఞానాన్ని పంచుకోవడానికి వీలు కల్పిస్తూ పరిశ్రమల రూపును మార్చింది. ఇంటర్నెట్ కమ్యూనికేషన్, విజ్ఞానం, సంస్కృతి యొక్క గ్లోబలైజేషన్ ద్వారా ప్రపంచాన్ని ఒక్క ప్లాట్ ఫారం పైకి తీసుకువచ్చింది. సమాచారాన్ని విశ్వవ్యాప్తంగా అందుబాటులో ఉంచి, వ్యాపారాలను, ప్రభుత్వాల అడ్మినిస్ట్రేషన్ ను, వ్యక్తుల పని తీరును సమూలంగా మార్చివేసింది. ముందు ముందు ఇంకా మార్పులు వస్తూనే ఉంటాయి. ఆధునిక కంప్యూటర్ల ఆవిష్కరణ వలన ఎలక్ట్రానిక్ డిజిటల్ కంప్యూటర్‌ల అభివృద్ధి, డేటా ప్రాసెసింగ్, మాథెమాటిక్స్ మరియు సమస్య-పరిష్కారాన్ని విప్లవాత్మకంగా మార్చివేసింది. సైన్స్, ఎడ్యుకేషన్, హెల్త్‌కేర్ మరియు ఎంటర్‌టైన్‌మెంట్‌తో సహా దాదాపు ప్రతి రంగంలో కంప్యూటర్లు చాలా అవసరం అయ్యాయి. కంప్యూటర్లు డిజిటల్ యుగానికి పునాది వేసాయి అని చెప్పవచ్చును. ఇవి పరిశ్రమల పోకడలను మార్చటం, టాస్క్‌లను ఆటోమేట్ చేయడం మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ మరియు డేటా అనలిటిక్స్ వంటి మరిన్ని పురోగతికి ఉపయోగపడుతున్నాయి. ఇంటర్నెట్, కంప్యూటర్ యుగం లో ముఖ్యమైన మలుపు ఎఐ టెక్నాలజీ (కృత్రిమ మేధ) లేదా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అని చెప్పవచ్చును. హెల్త్‌కేర్ నుండి ఫైనాన్స్ వరకు, విద్య నుండి వినోదం వరకు ఎఐ ఆధునిక జీవితంలో అంతర్భాగంగా మారుతోంది, అపారమైన అవకాశాలు అందిస్తూనే, లోతైన లేదా భయంకరమైన సవాళ్లను విసరబోతుంది.

**మానవ నాగరికత పరిణామ క్రమంలో ముఖ్యమైన మలుపులు గురుంచి చెప్పుకోవాలంటే మొట్టమొదటిది కృత్రిమంగా అగ్నిని సృష్టించటం, చక్రంను కనిపెట్టడటం, వ్యవసాయం, విద్యుత్తు, ఇంటర్నెట్ మరియు కంప్యూటర్ల ఆవిష్కరణలు ఇవి మానవ గతిని, స్థితిని మార్చాయి అని చెప్పవచ్చు. ఎందుకంటే ఇవి మానవ నాగరికతను గణనీయంగా అభివృద్ధి చేశాయి.**



### ఎఐ పరిణామం, పెరుగుదల:

ఎఐ ప్రయాణం 20వ శతాబ్దం మధ్యలో అల్గారిథమ్‌ల అభివృద్ధితో ప్రారంభమైంది. అలాన్ ట్యూరింగ్ వంటి ప్రారంభ మార్గదర్శకులు "ట్యూరింగ్ టెస్ట్"తో పునాది వేశారు. 20వ శతాబ్దం చివరి నాటికి, కంప్యూటింగ్ శక్తి, డేటా లభ్యత మరియు అల్గారిథమిక్ మెషీన్ లెర్నింగ్ వంటి టెక్నాలజీలు ఆవిష్కరించబడ్డాయి. వేగవంతమైన, ఖచ్చితమైన రోగనిర్ధారణ మరియు మెడికల్ ఇన్నోవేషన్స్ ని ప్రారంభించడం ద్వారా ఎఐ ఆరోగ్య సంరక్షణలో విప్లవాత్మక మార్పులు చేసింది. ఎఐ అల్గారిథమ్‌లు క్యాన్సర్ వంటి వ్యాధులను గుర్తించడానికి ఎక్సరే మరియు మెడికల్ రిపోర్టులను విశ్లేషించగలవు. ఈ విశ్లేషణలు వైద్యుల కంటే చాలా ఖచ్చితంగా ఉంటాయి. అలాగే ఆర్థిక రంగంలో మోసాలను గుర్తించడం, రిస్క్ మేనేజ్‌మెంట్ మరియు అల్గారిథమిక్ ట్రేడింగ్‌లో ఎఐ కీలక పాత్ర పోషిస్తుంది. మెషిన్ లెర్నింగ్ మోడల్‌లు భారీ మొత్తంలో ఫైనాన్సియల్ డేటాను రియలిస్టిక్ గా ప్రాసెస్ చేయగలవు. అంతేకాకుండా విద్యార్థుల అవసరాలు, వేగానికి అనుగుణంగా కంటెంట్‌ను స్వీకరించే విద్యను మెరుగుపరుస్తుంది. ఎఐ ఆధారిత ట్యూటరింగ్ సిస్టమ్‌లు మరియు వర్చువల్ క్లాస్‌రూమ్‌లు విద్యను మరింత అందుబాటులోకి తెస్తున్నాయి మరియు విద్యార్థుల బలాలు మరియు బలహీనతలకు అనుగుణంగా ఇవి ఉంటాయి. ఎఐ అనేది నెట్ ఫ్లిక్స్ మరియు స్పోటిఫై ద్వారా ఉపయోగించే ఇంజిన్‌ల నుండి సంగీతం, కళ మరియు వీడియో గేమ్‌ల వరకు వినోదంలో విస్తృతంగా ఉపయోగించబడుతుంది. సెల్ఫ్ డ్రైవింగ్ వెహికల్స్ మరియు డ్రోన్‌లు రోజువారీ జీవితంలో ఎఐ యొక్క ఎక్కువగా కనిపించే అప్లికేషన్.



టెస్లా, గూగుల్ మరియు ఉబెర్ వంటి కంపెనీలు వివిధ వాతావరణాలలో నావిగేట్ చేయడానికి, అడ్డంకులను నివారించడానికి మరియు రియల్ టైం డెసిషన్స్ తీసుకోవడానికి ఎఐ పై ఆధారపడే సెల్ఫ్ డ్రైవింగ్ కార్లను అభివృద్ధి చేస్తున్నాయి. ఎఐ వ్యవస్థలు రొటీన్ టాస్క్‌లను ఆటోమేట్ చేయగలవు, మేనేజర్ లకు కంపెనీ స్ట్రాటజిక్ ప్లానింగ్ నిర్ణయాలపై దృష్టి పెట్టేలా చేస్తాయి. ఇది ఉత్పాదకతను మెరుగుపరుస్తుంది మరియు తయారీ, లాజిస్టిక్స్ మరియు కస్టమర్ సేవ వంటి పరిశ్రమలలో లోపాలను తగ్గిస్తుంది. ఎఐ అనేది ఆవిష్కరణల డ్రైవర్, కొత్త ఉత్పత్తులు మరియు సేవల సృష్టిని అనుమతిస్తుంది. ఉదాహరణకు, వ్యవసాయంలో ఎఐ-ఆధారిత ఆటోమేషన్ వనరుల వినియోగాన్ని తగ్గించేటప్పుడు పంట దిగుబడిని మెరుగుపరిచే ఖచ్చితమైన వ్యవసాయ పద్ధతుల అభివృద్ధికి దారి తీస్తుంది. వ్యాపారాలు మరియు ప్రభుత్వాలకు మెరుగైన సమాచారంతో నిర్ణయాలు తీసుకోవడానికి టూల్స్ అందిస్తుంది. పబ్లిక్ హెల్త్ మరియు క్లైమేట్ సైన్స్ వంటి రంగాలలో ఎఐ విస్తారమైన డేటాసెట్‌లను మోడల్ ఫలితాలను విశ్లేషించడానికి, ట్రెండ్‌లను గుర్తించడానికి మరియు పాలసీని గైడ్ చేయగలదు.

### ఎఐ వల్ల సవాళ్లు, ఆందోళనలు:

ఎఐ యొక్క ప్రయోజనాలు కాదనలేనివి అయితే ఈ సాంకేతికత ముఖ్యమైన సవాళ్లను కలిగిస్తుంది. అవి మానవ ఉద్యోగాలను ప్రభావితం చేసే శక్తి ఎఐ కి ఉన్న అవకాశం చర్చనీయాంశమైన అంశాలలో ఒకటి. తయారీ మరియు కస్టమర్ సపోర్ట్ వంటి పనుల ఆటోమేషన్ తక్కువ నైపుణ్యం కలిగిన కార్మికులకు నిరుద్యోగానికి దారి తీస్తుంది. ఎఐ వ్యవస్థలు సామాజిక పక్షపాతాలను ప్రభావితం చేయగలవు. ఉదాహరణకు ఎఐ నిర్ణయం తీసుకోవడంలో న్యాయబద్ధత, పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని నిర్ధారించడం చాలా కీలకం. ముఖ్యంగా క్రిమినల్ జస్టిస్, జాబ్ రిక్రూట్మెంట్ మరియు రుణాలు ఇవ్వడం వంటి అంశాలలో తప్పులు దొర్లే అవకాశం వుంది. ఎఐ సిస్టమ్‌లకు శిక్షణ ఇవ్వడానికి ఉపయోగించే అధిక మొత్తంలో డేటా ప్రైవసీ గురించి ఆందోళనలను పెంచుతుంది. ఎఐ వ్యవస్థలు మరింత స్వయంప్రతిపత్తి కలిగినందున, ఈ వ్యవస్థలను ఎవరు నియంత్రిస్తారు మరియు అవి మానవ విలువలకు అనుగుణంగా ఎలా పనిచేస్తాయని నిర్ధారించుకోవాలి.

### ఎఐ భవిష్యత్తు:

క్వాంటం కంప్యూటింగ్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ మరియు రోబోటిక్స్ వంటి రంగాలలో గణనీయమైన పురోగతులు ఊహించి, ఎఐ వేగవంతమైన వేగంతో ముందుకు సాగుతుందని భావిస్తున్నారు. అయినప్పటికీ, నైతిక, సామాజిక మరియు ఆర్థికపరమైన చిక్కులను నావిగేట్ చేయడానికి జాగ్రత్తగా నియంత్రణ, అంతర్జాతీయ సహకారం అవసరం. ప్రభుత్వాలు, వ్యాపారాలు మరియు సమాజం మొత్తంగా ఎఐ యొక్క నష్టాలను తగ్గించుకుంటూ దాని ప్రయోజనాలను పెంచుకోవడానికి కలిసి పనిచేయాలి.

### ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ని కెరీర్ ఆప్షన్ గా ఎంచుకోవచ్చా?

ఇది యువ ఇంజనీర్‌లకు అపారమైన అవకాశాలను అందిస్తుంది. టెక్నికల్, అనలిటికల్, ప్రాబ్లెమ్-సొల్వింగ్ స్కిల్స్ నేర్చుకోవటం, ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ అయిన పైథాన్, జావా, సిం సబ్జెక్టులపై పట్టు, మాథెమాటిక్స్, స్టాటిస్టిక్స్ లో మంచి అవగాహన, మెషిన్ లెర్నింగ్ టూల్స్, డేటా సైన్స్, బిగ్ డేటా, అల్గోరిథమ్స్, డేటా స్ట్రక్చర్స్ వంటి సబ్జెక్టులపై అవగాహన ఉద్యోగ అవకాశాలను పెంచుతాయి. ఎందుకంటే ఎఐ అనేది అన్నిరంగాలలో విస్తరించింది. ఆరోగ్య సంరక్షణ, ఫైనాన్స్, ఆటోమోటివ్ మరియు వినోదంతో సహా వివిధ రంగాలలో విప్లవాత్మక మార్పులను కొనసాగిస్తోంది.

### ఎఐ ప్రతిభకు పెరుగుతున్న డిమాండ్

ఎఐ నైపుణ్యం కలిగిన ఇంజనీర్లకు గణనీయమైన డిమాండ్‌తో వేగంగా ఇది అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ. చాలా కంపెనీలు ఎఐ డెవలపర్‌లు, డేటా సైంటిస్టులు, మెషిన్ లెర్నింగ్ ఇంజనీర్లు మరియు ఎఐ ఆర్కిటెక్ట్‌ల వంటి జాబుల కోసం ఎఐ నైపుణ్యం కలిగిన నిపుణులను కోరుతున్నాయి. అనేక పరిశ్రమలు తమ కార్యకలాపాలలో ఎఐ ని మిళితం చేస్తున్నాయి. మెషిన్ లెర్నింగ్: యంత్రాలు డేటా నుండి నేర్చుకునేందుకు మరియు కాలక్రమేణా మెరుగుపరచడానికి అనుమతించే అల్గారిథమ్‌లను రూపొందించడంలో ప్రత్యేకత కలిగి ఉంటుంది.

డేటా సైంటిస్ట్: పెద్ద డేటాసెట్‌లను అర్థం చేసుకోవడానికి మరియు విశ్లేషించడానికి ఎఐని ఉపయోగిస్తుంది. రోబోటిక్స్ ఇంజనీర్: రోబోటిక్స్‌లో ఇంటెలిజెంట్ సిస్టమ్‌లను అభివృద్ధి చేయడానికి ఎఐని వర్తింపజేస్తుంది. ఆధునిక ఎఐ సాంకేతికతతో భవిష్యత్ సంవత్సరాలలో ప్రపంచం చాలా మార్పులు చూడబోతుంది. ఈ మార్పు మానవాళికి ఉపయోగపడే మార్పు కావాలని కోరుకుందాము.

✍ ఇమ్మడి సంధ్య సతీష్, కోదాడ




# మహిళల్లో హార్మోన్ ఇంబాలెన్స్

చాలామంది ఆడవాళ్ళల్లో అత్యధికంగా గృహిణుల్లో 35-45 వయసులో తీవ్రమైన ఒంటరితనం అందులోనుండి కొన్ని బంధాల పట్ల డిటాచ్మెంట్ పెరుగుతుంటుంది. పిల్లలు ఒక వయసుకి రావడం, వాళ్ళ చదువులు, ఫ్రెండ్స్ అంటూ సమయం కేటాయించుకోడం, భర్త ఆఫీస్ నుండి వచ్చినా బహుశా అప్పటికే పెళ్ళై ఛాన్నాళ్ళు అవ్వడం వలన భార్య కోసం సమయం కేటాయించకపోవడం.. పొద్దస్తమాను ఇంట్లోనే ఉంటూ అందరి అవసరాలు తీరుస్తూ, వాళ్ళ కోసం ఎదురుచూస్తూ గడపడం... దీనికి తోడు శరీరంలో జరిగే హార్మోన్ ఇంబాలెన్స్ అన్నీ కలిపి ఒత్తిడికి గురి అవుతుంటారు. ఎవరైనా కాస్త పొగిడినా... ప్రేమగా మాట్లాడినా ఎమోషనల్ గా దగ్గరైపోతారు వారికి... ఆడవాళ్ళైనా,మగాళ్ళైనా బయట సొసైటీలో ఉండే వ్యక్తులే ఇక్కడా ఉండేది. కాకపోతే కనపడకుండా వినపడతారు. అంతే తేడా. మంచివాళ్ళు లేరనీ కాదు... తెలుసుకోడం కష్టం.. వీలైనంత జాగ్రత్తగా ఉండడం మంచిది. పోస్టులను బట్టీ తియ్యటి మాటలని బట్టి, మనుషుల్ని అంచనా వెయ్యడమన్నంత బుద్ధి తక్కువ పని ఇంకోటి లేదు. సరదాగా మాట్లాడుతూనే మీ వీక్ పాయింట్స్ తెలుసుకుని మిమల్ని ప్రేమ పేరుతో కానీ వ్యాపారం పేరుతో గాని ముంచేవారు ఉంటారు. కనుక కాసేపు టైం పాస్ కోసమో, బిజినెస్ కోసమో సోషల్ మీడియా వాడుతూ మీ కాళ్ళమీద మీరు నిలబడే దిశగా అడుగులు వెయ్యండి అమ్మాయిలు, అబ్బాయిలు కూడా..

- అయ్యప్ప స్వామి ఫేస్బుక్ నుంచి

## నేడు నాస్తిక అధ్యయన తరగతులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :** హిమాయత్‌నగర్‌లోని కామ్రేడ్ ఎన్.సత్యనారాయణరెడ్డి భవన్, ఏఐటీయూసీ కార్యాలయంలో నాస్తిక అధ్యయన తరగతులు ప్రారంభం కానున్నాయని నాస్తిక సమాజం నాయకులు విజయరాములు, చింతక్రింది జనార్ధన్, విశ్రాంత న్యాయమూర్తి కె.సుదర్శన్ తెలిపారు. మూఢ విశ్వాసాల నిర్మూలనకై ప్రజలను ఏ విధంగా చైతన్య పరచాలి అన్న అంశంపై మాజీ సీపీఐ నాయకులు పి.శ్రీనివాసుల నాయుడు ప్రసంగించనున్నట్టు తెలిపారు. అలాగే తెలుగు సాహిత్యంలో హేతువాదం అన్న అంశంపై ప్రభుత్వ సిటీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ కోయి కోటేశ్వరరావు పాల్గొననున్నట్టు తెలిపారు.

## మజ్లిస్‌కు భయపడుతున్న సిఎం రేవంత్

- అందుకే విమోచనోత్సవాలకు రావడం లేదు
- బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :** మజ్లిస్ ఒత్తిడికి తలొగ్గి సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ విమోచన వేడుకలకు హాజరుకావడం లేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కేంద్రం నిర్వహించే వేడుకలకు ముఖ్యమంత్రి రాకపోవడం విచారకరమన్నారు. సీఎం రేవంత్ విమోచన దినమని ఎందుకు పలకట్లేదని ప్రశ్నించారు. ఈ నెల 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన వేడుకలను నిర్వహించనున్నారు. ఈనేపథ్యంలో పార్టీ నాయకులతో కలిసి ఎంపీ లక్ష్మణ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విమోచన వేడులకు సీఎం రేవంత్ రెడ్డి రాకపోవడంపై మండిపడ్డారు. గత మూడేండ్లుగా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన వేడుకలను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నది. ఈ వేడుకలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా వస్తున్నట్లు బీజేపీ ప్రకటించింది. అయితే హర్యానా, జమ్ముకశ్మీర్ ఎన్నికల నేపథ్యంలో ఆయన ఈ వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా కిషన్‌రెడ్డితోపాటు సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పాల్గొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజాపన దినోత్సవం పేరుతో అధికారికంగా వేడుకలను నిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటూ కేంద్ర మంత్రులు అమిత్ షా, గజేంద్రసింగ్ షెకావత్, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ని ఆహ్వానించింది.

# వైసీపీ బలోపేతంపై జగన్ దృష్టి

- నలుగురు అధికార ప్రతినిధుల నియామకం
- రోజా, యాంకర్ శ్యామలకు చోటు





**అమరావతి, సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :** ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో ఘోర ఓటమి, ఆ తర్వాత కీలక నేతలు పార్టీని వీడుతుండడంతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులకు పార్టీలో కీలక బాధ్యతలను అప్పగించడం చేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే కొన్ని జిల్లాలకు కొత్త అధ్యక్షులను కూడా నియమించారు. నియోజక వర్గాల ఇన్‌ఛార్జీలకూ స్థానచలనం కల్పించారు. తాజాగా పార్టీకి నలుగురు కొత్త అధికార ప్రతినిధులను నియమించారు. మాజీ మంత్రి ఆర్‌కే రోజా, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, జూపూడి ప్రభాకర్ రావులను అధికార ప్రతినిధులుగా అపాయింట్ చేశారు. ఇదే జాబితాలో ప్రముఖ యాంకర్ శ్యామలకు కూడా చోటు దక్కడం ప్రాధాన్యతను సంతరించుకుంది. వైసీపీ అధికార ప్రతినిధుల లిస్ట్ విడుదలైంది. అందులో మాజీ మంత్రి రోజా, యాంకర్ శ్యామల కూడా ఉన్నారు. మహిళా కోటాలో వారిద్దరికీ ప్రయారిటీ ఇచ్చారు జగన్. ఇప్పటికే వారికి ఫైర్ బ్రాండ్లు అనే పేరుంది. గత ఎన్నికల సమయంలో రోజా, శ్యామల.. ఇద్దరూ చంద్రబాబు, పవన్‌ని బాగా టార్గెట్ చేశారు. ఇప్పుడు కూడా వారికి అదే పని అప్పజెప్పారు జగన్. అధికార ప్రతినిధులుగా వైసీపీ నలుగురు పేర్లను ప్రకటించింది. భూమన కరుణాకర్ రెడ్డి, జూపూడి ప్రభాకర్, రోజా, శ్యామల ఇందులో ఉన్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీలో కీలక పదవుల్ని భర్తీ చేస్తున్న జగన్, తాజాగా అధికార ప్రతినిధుల విషయంలో వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. పదవులు లేకపోయినా పార్టీ వాయిస్ ని మాజీ మంత్రులు అంబటి రాంబాబు, పేర్ని నాని, గుడివాడ అమర్నాథ్.. వినిపిస్తున్నారు. వీరికి తోడు ఇప్పుడు అధికార ప్రతినిధుల జాబితా విడుదలైంది. ఇటీవల పార్టీ అధికార ప్రతినిధిగా ఉన్న రవిచంద్రారెడ్డి సాక్షి ఛానెల్ లో పార్టీ పెద్దలను విమర్శించి కలకలం రేపారు. సజ్జల రామకృష్ణారెడ్డిని ఆయన టార్గెట్ చేశారు. ఆ తర్వాత ఇతర యూట్యూబ్ ఛానెళ్లలో కూడా అలానే మాట్లాడారు. దీంతో పార్టీ అలర్ట్ అయింది. రవిచంద్రారెడ్డిని దూరం పెట్టింది. మీడియా ఛానెళ్లలో చర్చలకు వెళ్లేవారి లిస్ట్ ని ప్రకటించింది. ఈ జాబితాలో వైసీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.. పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులు.. వీరితోపాటు మరో 14 మంది పేర్లు ఉన్నాయి. వీరు మినహా ఇంకెవరూ వైసీపీ తరపున ప్యానెల్ డిస్కషన్స్ లో పాల్గొనకూడదని ఆదేశాలిచ్చారు. తాజాగా పార్టీ తరపున ప్రెస్ మీట్లు పెట్టేందుకు అధికారికంగా ప్రతినిధులను నియమించారు. మాజీ మంత్రి రోజా ఇటీవల పార్టీతో కాస్త గ్యాప్ మెయింటెన్ చేస్తున్నట్టు పుకార్లు ఉన్నాయి. ఆమధ్య ఢిల్లీలో జరిగిన ధర్నాకు కూడా ఆమె హాజరు కాలేదు. ఆ తర్వాత విదేశీ యాత్రలో ఉండగా విడుదలైన ఆమె ఫొటో ఒకటి వైరల్ గా మారింది. తాజాగా విజయవాడ వరదలపై రోజా చేసిన వ్యాఖ్యలు కూడా సంచలనంగా మారాయి. ఇటీవల ఉమ్మడి చిత్తూరు జిల్లా నాయకులంతా జగన్ ని కలిశారు. రోజా కూడా ఆ మీటింగ్ లో ఉన్నారు. ఆ మీటింగ్ తర్వాతే రోజా పేరుతో కూడిన అధికార ప్రతినిధుల జాబితా విడుదలైంది. యాంకర్ శ్యామల గత ఎన్నికల సమయంలో వైసీపీ తరపున ప్రచారంలో పాల్గొన్నారు. పవన్ కల్యాణ్ పై ఆమె చేసిన వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. వైసీపీ ఓటమి తర్వాత కూడా ఆమె పార్టీతోనే ఉన్నారు. ఈ క్రమంలో ఆమెకు జగన్ కీలక పదవి ఇవ్వడం విశేషం. సినీ ఇండస్ట్రీలో ఉన్న శ్యామల వైసీపీ స్పోక్స్ పర్సన్ గా ఉంటే.. అటు మెగా ఫ్యామిలీకి, ఇటు నందమూరి ఫ్యామిలీకి కూడా వ్యతిరేకంగా మాట్లాడాల్సిన సందర్భాలు రావొచ్చు. కానీ ఆమె ప్రతిపక్షంలో ఉన్న వైసీపీతోనే కలసి నడిచేందుకు నిర్ణయించుకున్నారు. మరి పార్టీ వాయిస్ ని ఆమె ఎంత గట్టిగా వినిపిస్తారనేది ముందు ముందు తేలిపోతుంది.

## ఎంపాక్స్ టీకాకు డబ్ల్యూహెచ్‌వో అనుమతి..

- పరిమితంగానే సరఫరా

**జెనీవా, సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :** వయోజనులకు తొలి ఎంపాక్స్ టీకాకు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) అనుమతిని ఇచ్చింది. ఆఫ్రికా, ఇతర ప్రాంతాల్లో వ్యాధిపై పోరాడటానికి ఇది ముఖ్యమైన చర్యగా అభివర్ణించింది. టీకా కూటమి గవి, యూనిసెఫ్ లాంటి దాతలు ఈ టీకాను కొనుగోలు చేసి ఆఫ్రికా దేశాలకు అందించవచ్చని సూచించింది. అయితే టీకా తయారీదారు ఒకరే ఉండటంతో సరఫరా పరిమితంగా ఉందని తెలిపింది. అవసరం ఉన్నచోట అత్యవసరంగా టీకా కొనుగోలు చేసి సరఫరా చేయాలని దాతలకు డబ్ల్యూహెచ్‌వో పిలుపునిచ్చింది. గత వారం ఎంపాక్స్ కారణంగా ఆఫ్రికా ఖండంలో 107 మరణాలు, 3160 కొత్త కేసులు నమోదయ్యాయి.

# ముగింపు దశకు వినాయక చవితి ఉత్సవాలు

- గంగ ఒడికి సిద్ధం అవుతున్న గణపయ్య

**హైదరాబాద్, సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :** వినాయక చవితి ఉత్సవాలు ముగింపు దశకు చేరుకున్నాయి. నిమజ్జనంతో ఈ యేడు ఉత్సవాలు ముగుస్తాయి. తొమ్మిది రోజుల పాటు పూజలను అందుకున్న గణపయ్య పదో రోజైన అనంత చతుర్దశి రోజున నిమజ్జనంతో గంగమ్మ ఒడిలోకి చేరతాడు. అనంత చతుర్దశి రోజున ప్రజలు గణపతి విగ్రహాన్ని ఎంతో వైభవంగా, సంగీత వాయిద్యాలతో ఊరేగిస్తూ నది దగ్గరకు తీసుకుని వెళ్లి నిమజ్జనం చేస్తారు. అనంతచతుర్దశి కూడా మనకు ఎంతో ప్రముఖమైన రోజు. ఈ రోజున అనంతపద్మనాభ వ్రతం చేస్తారు. ఈ క్రమంలో తెలంగాణలో 17న మంగళవారం నిమజ్జనం జరుగనుంది. గణపతి బప్ప మళ్లీ ఏడాది తమ ఇంటికి తీసుకుని రావాలని ప్రార్థిస్తారు. గణేశ్ ఉత్సవం భాద్రపద మాసంలోని శుక్ల పక్ష చతుర్థి తిథిన ప్రారంభమవుతుంది. ఈ పండుగ భాద్రపద మాసంలోని శుక్ల పక్షం చతుర్దశి తేదీ వరకు కొనసాగు తుంది. ఈ 10 రోజులు వినాయకుడు ఇళ్ళలో, పూజా మండపాలలో కొలువుదీరి పూజలను అందుకుంటాడు. వేద క్యాలెండర్ ప్రకారం అనంత చతుర్దశి తిథి 16 సెప్టెంబర్ మధ్యాహ్నం 03:10 గంటలకు ప్రారంభమవుతుంది. అనంత చతుర్దశి రోజున ఉదయం 6.20 గంటల నుండి 11.44 గంటల వరకు పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తారు. గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేయడానికి ఉదయం 9.23 నుంచి సాయంత్రం 9.28 వరకు శుభ సమయం. ఈ శుభ సమయంలో గజాననుడి విగ్రహాన్ని నిమజ్జనం చేయడం వల్ల పుణ్యఫలం లభిస్తుందని నమ్మకం. గణేశుడిని నిమజ్జనం చేయడానికి ముందుగా చెక్క ఆసనాన్ని సిద్ధం చేయండి. దానిపై స్వస్తిక్ గుర్తుని వేసి గంగాజలంతో శుద్ధి చేయండి. పసుపు రంగు వస్త్రాన్ని పరచి దానిపై వినాయక విగ్రహాన్ని ఉంచి.. కొత్త బట్టలు వేసి పసుపు, కుంకుమ అద్దండి. అనంతరం ఆసనంపై అక్షతలు వేసి గణపతి విగ్రహానికి పూలు, పండ్లు, మోదకం మొదలైన వాటిని సమర్పించండి. బప్పా విగ్రహాన్ని నిమజ్జనం చేసే ముందు పూర్తి నియమ నిబంధలనతో పూజించండి. గణపతి తిరిగి తమ ఇంటికి మళ్ళీ తిరిగి రమ్మనమని ప్రార్థించండి. ఆ తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి హారతి ఇవ్వండి. ఆ తరువాత గణేశ విగ్రహాన్ని ఆచారబద్ధంగా నిమజ్జనం చేయండి. పుజాదికార్యక్రమాల సమయంలో ఏమైనా తెలిసి తెలియక తప్పులు చేస్తే క్షమించమని గణపయ్యను అడగండి. వచ్చే ఏడాది మళ్లీ ఇంటికి రమ్మనమని ప్రార్థించడం ద్వారా ఉత్సవాలు ముగుస్తాయి.

## నస్పూర్ మున్సిపాలిటీలో దొంగల హల్ చల్



**నస్పూర్, సెప్టెంబర్ 14, (జనం సాక్షి) :** నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో శనివారం తెల్లవారుజామున దొంగలు హల్ చల్ చేశారు. రెండు ప్రైవేటు పాఠశాలలు,ఒక వైన్ షాప్ లో చోరీలకు యత్నించారు. బాధితుల కథనం మేరకు ఒక ప్రైవేటు పాఠశాలలోకి ప్రవేశించిన దొంగలకు ఎటువంటి నగదు దొరకకపోవడంతో పక్కనే ఉన్న మరొక పాఠశాల ఆఫీస్ తాళం పగలగొట్టి రూమ్ లోకి ప్రవేశించి రెండు బీరువాలు పగలగొట్టి 15వేల నగదు దొంగిలించారు. అలాగే సీసీసీ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గల ఒక వైన్ షాప్ లో 20వేల నగదు అపహరించారు. సిసిసీ నస్పూర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# పనులు వేగవంతం చేయండి పంట పొలాలకు నీరు అందించండి : మంత్రి పొంగులేటి

● యుద్ధ ప్రాతిపదికన కాల్వ పునరుద్ధరించి రైతులకు సాగునీరు అందించాలి.. రాష్ట్ర రెవెన్యూ , హౌజింగ్, సమాచార పౌర సంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. ● నాలుగు రోజులలో పనులు పూర్తి చేసి పంట పొలాలకు నీళ్లు వదలాలి ● భారీ వరదల కారణంగా 10 వేల 300 కోట్లకు పైగా నష్టం వాటిల్లింది.. ● వచ్చే వారం ప్రధాన మంత్రి, కేంద్ర హెూం శాఖ మంత్రులను కలిసి రాష్టానికి వరద సహాయం అందేలా కృషి.. ● ఇండ్లు పూర్తిగా నష్టపోయిన వారికి నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు..● పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయల పరిహారం..



**కూసుమంచి సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :**
యుద్ధ ప్రాతిపదికన పాలేరు ఎడమ కాల్వ గండి పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందజేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో పర్యటించారు. ముందుగా కూసుమంచి మండలం హట్యా తండా వద్ద పాలేరు ఎడమ కాల్వ గండి ప్రదేశాన్ని పరిశీలించారు.పాలేరు ఎడమ కాల్వ గండి పూడిక వివరాలు, తాత్కాలికంగా చేపడుతున్న పనులు, శాశ్వత పునరుద్ధరణ పనులు, ప్రధాన కాల్వ స్లాబ్ పునరుద్ధరణ మొదలగు వివరాలను మంత్రి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాల్వ పరిశీలించి ప్రస్తుతం రైతులకు సాగునీరు అందించడానికి చేపట్టే పనులతో పాటు శాశ్వత పునరుద్ధరణ పనులు కూడా సమాంతరంగా జరగాలని మంత్రి అన్నారు.ఎడమ కాల్వ గండి పూడిక పనులు 24 గంటల పాటు జరగాలని, ఇక్కడ అవసరమైన లైటింగ్ ఏర్పాట్లు చేయాలని, కాల్వ తవ్వకం, లైనింగ్ పనులు సమాంతరంగా జరగాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కాల్వ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించి, 4 రోజులలో పూర్తి చేసి పంట పొలాలకు సాగునీరు వదలాలని, కాల్వ యూటి స్లాబ్, పాలేరు ఎడమ కాల్వ శాశ్వత పునరుద్ధరణ పనులు సైతం చేపట్టి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.భారీ వరదల వల్ల కలిగిన నష్టాలపై మంత్రి మీడియాతో మాట్లాడుతూ, ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 6 వరకు రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన అతి భారీ వర్షాలు, వరదల కారణంగా దాదాపు 10 వేల 300 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని అన్నారు.గంటల వ్యవధిలో 37 నుండి 38 సెంటీమీటర్ల మేర కుంభవృష్టి లాంటి వర్షం కురవడం వల్ల వాగులు, వంకలు ఏకమై భారీ ఎత్తున వరదలు వచ్చి ఇండ్లు, పశువులు, పంట పొలాలు, రోడ్లు, బ్రిడ్జిలు పెద్ద ఎత్తున నష్టపోయామని, దీనికి సంబంధించి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందించడం జరిగిందని మంత్రి తెలిపారు.తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన భారీ విపత్తు నుంచి ప్రజలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని కోరామని, ముఖ్యమంత్రి అభ్యర్థన మేరకు రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ బృందాలు పర్యటించి క్షేత్ర స్థాయిలోని పరిస్థితులను గమనించాయని మంత్రి తెలిపారు.భారీ వర్షాల కారణంగా పాలేరు ఎడమ కాల్వకు గండి పడిందని, అదేవిధంగా మధ్య తరహా నీటిపారుదల ప్రాజెక్టులు, కొన్ని చెరువులు దెబ్బతిన్నాయని వీటిని యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేసి రైతులకు సాగునీరు సరఫరా చేయడం జరుగుతుందని, ఆ పనులను నేడు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించామని మంత్రి పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వానికి వరద సహాయం కోసం అభ్యర్థన చేసి సమాంతరంగా ప్రజలను ఆదుకునే దిశగా రాష్ట్రం పనిచేస్తుందని, పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున పరిహారాన్ని త్వరలోనే అందజేయడం జరుగుతుందని, పూర్తి స్థాయిలో ఇల్లు నష్టపోయిన ప్రజలకు నెలాఖరు వరకు ఇందిరమ్మ ఇండ్ల క్రింద 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు.వరదల కారణంగా పాక్షికంగా ఇండ్లు దెబ్బతిన్న వారికి 16 వేల 500 రూపాయల ఆర్థిక సహాయం అందించామని, కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయం అందిన తర్వాత రైతులకు మరింత సాయం అందించే దిశగా తమ ప్రభుత్వం ఆలోచన చేస్తుందని మంత్రి తెలిపారు.మన రాష్ట్రంలో ఉన్న 8 బేటాలియన్లలో ఒక్కో బెటాలియన్ నుండి 100 మంది పోలీస్ సిబ్బందిని ఎంపిక చేసి వరద సహాయక చర్యలపై ప్రత్యేక శిక్షణ అందించి, కావాల్సిన పరికరాలు సమకూర్చి, వరద సహాయం కోసమే ప్రత్యేకంగా కేటాయించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, భవిష్యత్తులో వచ్చే విపత్తుల నుంచి ప్రజలను రక్షించేందుకు అవసరమైన పడవలు, ఇతర సామాగ్రి పూర్తి స్థాయిలో కొనుగోలు చేసి సన్నద్ధమవుతామని మంత్రి తెలిపారు.వరదలను పరిశీలించేందుకు మన రాష్ట్రానికి వచ్చిన కేంద్ర మంత్రుల సహకారం తీసుకుని అధిక సహాయం సాధన దిశగా కృషి చేస్తామని, వచ్చేవారం ప్రధానమంత్రి, కేంద్ర హెూం మంత్రుల సమయం తీసుకొని ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో మంత్రుల బృందం వెళ్లి విపత్తు సహాయం కోసం ప్రతిపాదనలు అందిస్తామని, విపత్తు సమయంలో ఎలాంటి బేషజాలకు తమ ప్రభుత్వం పోదని, మన రాష్ట్రానికి అత్యధికంగా కేంద్రం నుంచి విపత్తు సహాయం సాధన దిశగా కృషి చేస్తామని మంత్రి తెలిపారు.అనంతరం వరద ప్రభావితమైన కూసుమంచి మండలం మల్లాయిగూడెం, కట్టు కాచారం, తిరుమలాయ పాలెం మండలం రావిచెట్టు తండ వద్ద దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జి, విద్యుత్ స్తంభాలు పరిశీలించి వాటి పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో మంత్రి వెంట ఇరిగేషన్ ఇఇ లు వెంకటేశ్వర రావు, అనన్య, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, అధికారులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు శీనన్న చేయూత

● సర్వం కోల్పోయిన వారికి మేమున్నామనే భరోసా
● ఇంటింటికి తిరిగి ధైర్యం చెబుతూ పీఎస్ఆర్ ట్రస్ట్ తరుపున ఆర్థిక సాయం
● హర్షం వ్యక్తం చేస్తున్న బాధిత కుటుంబాలు



**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 14:(జనంసాక్షి):**
వరదభీభత్సానికి సర్వం కోల్పోయిన పాలేరు నియోజకవర్గంలోని బాధిత కుటుంబాలకు మేమున్నామనే భరోసా ఇవ్వడానికి ముందుకొచ్చారు మంత్రి పొంగులేటి శీనన్న కుటుంబ సభ్యులు ఇంటింటికి తిరిగి ధైర్యం చెబుతూ పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున ఆర్థిక సాయం అందిస్తున్నారు. మంత్రి హెూదాలో పొంగులేటి శీనన్న పాలేరు నియోజక వర్గంలోని ఒక్కో బాధిత కుటుంబానికి రూ. 16,500నష్టపరిహారంతో పాటు నిత్యావసరాలను సకాలంలో చేర్చడంలో సఫలీకృతులయ్యారు. ఎనలేని సేవా దృక్పథం కలిగిన పొంగులేటి తొలుత తమ పీఎస్ఆర్ ట్రస్ట్ తరుపున వారం రోజుల పాటు మూడు పూటల బాధిత కుటుంబాలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ట్రస్ట్ సభ్యులు, పార్టీ నాయకుల సహకారంతో బాధితుల ఇళ్ల వద్దకు ఆహారాన్ని పంపించారు. ప్రభుత్వం తరుపున అందిన సాయంతో పాటు తమ ట్రస్ట్ తరుపున ఆర్థిక సాయం అందించేందుకు నిర్ణయం తీసుకుని తన సతీమణి పొంగులేటి మాధురి, సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తో పాటు ట్రస్ట్ సభ్యులు వై. రామకృష్ణ రెడ్డి, డి. శ్రీనివాస రెడ్డి తో పాటు ఇతర కుటుంబ సభ్యుల ద్వారా బాధిత కుటుంబాలకు సాయం అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ఖమ్మం రూరల్ మండలంలోని నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీలో 214, రాజీవ్ గృహకల్పలో 249, వికలాంగుల కాలనీ, సాయి నగర్ లోని 222, జలగం నగర్ లో 721, కెబిఆర్ నగర్ లో 199, టెంపుల్ సిటీలో 308, సాయి ప్రభాత్ నగర్ లో 111, అభయ టౌన్ షిప్ లో 527, దానవాయిగూడెంలో 527, రామన్నపేటలో 719 కుటుంబాలకు శనివారం రోజున సాయం అందించారు. మిగిలిన ప్రాంతాల్లోనూ ఈ ప్రక్రియ కొనసాగిస్తామని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. సాయం అందుకున్న బాధిత కుటుంబాలు తాము నమ్మి గెలిపించుకున్న పొంగులేటి శీనన్న తమకు అన్ని విధాలుగా అండగా నిలవడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమం లో మద్దుల పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు,తమ్మినేని నవీన్,అంబటి సుబ్బారావు,గోనే బుజంగా రెడ్డి,అజ్మీరా అశోక్,వెంపటి రవి, రంజిత్ నాయక్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మదర్ డైరీ చైర్మన్ గా గుడిపాటి మధుసూదన్ రెడ్డి

పాడి రైతు సంక్షేమం కోసం కృషి చేస్తా చైర్మన్



**భువనగిరి ప్రతినిధి ,సెప్టెంబర్ 14 ( జనంసాక్షి):**
నల్లగొండ రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం (నార్మల్ ,మదర్ డైరీ)చైర్మన్ గా గుడిపాటి మధుసూదన్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లు పాల్గొన్నారు. ఆరుగురు డైరెక్టర్లకు గాను అన్నింటిలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ప్రత్యేక చొరవతో గెలుపు కోసం కృషి చేశారు అనేది సమాచారం. మంత్రి ఆశీస్సులతో గుడిపాటి చైర్మన్ గా ఎన్నుకున్నారు. దశాబ్దం కాలం పైబడిన తర్వాత మదర్ డైరీ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరనుంది. నల్లగొండ రంగారెడ్డి జిల్లాలోని ఎమ్మెల్యేలు మంత్రులు కార్యకర్తలు పార్టీ వర్గాలు అభిమానులలో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా**
మదర్ డైరీ చైర్మన్ గా ఎన్నికైన గుడిపాటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ..పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని మదర్ డైరీ ని లాభాల బాటలో తీసుకు వస్తానన్నారు. తనను చైర్మన్ గా ఎన్నికకు సహకరించి న మంత్రులకు ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు డైరెక్టర్లకు సహకరించిన గ్రామ సొసైటీ చైర్మన్ లకు ధన్యవాదాలు తెలిపారు.

## గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ చర్యలు

జిల్లా వ్యాప్తంగా 1537 గణేష్ విగ్రహాల ఏర్పాటు

గోదావరి నది కరకట్ట వద్ద గణేష్ నిమజ్జోత్సవం జరిగే ప్రదేశాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



**భద్రాచలం (జనంసాక్షి):**
గణేశ్ నవరాత్రులు ముగించుకొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి సౌకర్యాలు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలియజేసారు. శనివారం నిమజ్జనం జరిగే ప్రదేశాలను జిల్లా ఎస్పీ సందర్శించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు మరియు నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయనున్నామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు,బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు. చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో,శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో మొత్తం 1537 విగ్రహాలతో పాటు,రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి కూడా ఎక్కువ మొత్తంలో భద్రాచలానికి నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఇలాంటి సౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాదామైనదని తెలియజేసారు

## గణేష్ నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు

విగ్రహాల తరలింపులో ఆలస్యం చేయవద్దు - ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు

జిల్లాలో 38 నిమజ్జన ప్రదేశాలు - భక్తులు ఉత్సవ కమిటీలు జాగ్రత్తలు పాటించాలి

16న అన్ని విగ్రహాల నిమజ్జనం పూర్తి చేయాలి - జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
ఈ నెల 16న జరిగే గణేష్ నిమజ్జనానికి పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. శనివారం సూర్యాపేట డీఎస్పీ రవి, సూర్యాపేట టౌన్ సిఐ రాజశేఖర్, రూరల్ సీఐ సురేందర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాంతో కలిసి జిల్లా కేంద్రంలోని సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద గణేష్ విగ్రహాల నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించారు.ప్రజలకు, భక్తులకు, ఉత్సవ కమిటీలకు నిమజ్జన సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని, అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో ఏర్పాట్లు చేసి, ఏలాంటి సంఘటనలు జరగకుండా ఉత్సవాలను జరుపుకునేలా క్రేన్లు, లైటింగ్, నిమజ్జనం హెల్పర్స్, గజ ఈతగాళ్లు, శానిటేషన్ ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గణేష్ నిమజ్జన ఊరేగింపు ఉత్సవాలకు జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసిందని తెలిపారు.ఊరేగింపు ఉత్సవాలకు ఉపయోగించే వాహనాలు పూర్తి కండిషన్ లో ఉండాలని, డ్రైవర్ జాగ్రత్తలు పాటించాలని, పిల్లలను వృద్ధులను వాహనాల్లో ఎక్కించవద్దని సూచించారు.జిల్లా వ్యాప్తంగా 2700 విగ్రహాలు అనుమతి ఇచ్చామని, జిల్లాలో ఈ నెల 16న అన్ని గణేష్ విగ్రహాల నిమజ్జనం పూర్తి కావాలని కోరారు.మద్యం తాగి ఇతరులకు అసౌకర్యం కల్పించవద్దని, వికృతమైన సినిమా పాటులు పెట్టి డ్యాన్స్ లు చేయవద్దని, భక్తి పాటలతో ఊరేగింపు నిర్వహించాలన్నారు. డీజెలు పెట్టవద్దని, బాణాసంచా పెల్చవద్దని, హాస్పటల్, మసీదులు, చర్చీలు, స్కూల్స్, వృద్ధ ఆశ్రమాలు ఉన్న చోట శబ్దాలు చేయవద్దని అన్నారు.సోదరభావంతో అందరూ కలిసిమెలిసి ఉత్సవం చేసుకోవాలని, మనోభావాలను గౌరవించాలని అన్నారు.

# నిఘా నీడలో శోభాయాత్ర నిరంతర పర్యవేక్షణ

● 950 మంది సిబ్బందితో శోభాయాత్రకు పటిష్ఠ బందోబస్తు
● జిల్లా వ్యాప్తంగా 4831 విగ్రహాల ఏర్పాటు
● జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్
● శోభ యాత్ర సందర్భంగా పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ డైవర్షన్



**నల్గొండటౌన్, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):**
జిల్లాలో సోమవారం నిర్వహించే గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జనం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ అన్ని రకాల ముందస్తు ఏర్పాటు చర్యలు తీసుకుంది అని జిల్లా యస్.పి తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రధాన రహదారులతో పాటు వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సీసీటివి కెమెరాలతో పాటు ప్రత్యేకంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, జిల్లా పోలీసు కార్యాలయానికి అనుసంధానం చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కమాండ్ కంట్రోల్ రూం నుంచి అధికారులు నిరంతరం పర్యవేక్షించనున్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని గణేష్ విగ్రహాలు, మండపాలకు జియో ట్యాగింగ్ చేసిన పోలీసులు తమకు కేటాయించిన నంబర్లతో శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోనున్నారు.నల్లగొండ పట్టణ కేంద్రంలోని 9 అడుగుల లోపు విగ్రహాలు నల్లగొండ పట్టణంలోని వల్లభ రావు చెరువు వద్ద నిమజ్జనం ఏర్పాటు చేయడం జరిగింది.9 అడుగుల పై బడిన విగ్రహాలు 14వ మైలురాయి వద్ద నిమజ్జనం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ నిఘా పెట్టామని తెలిపారు.జిల్లాలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారులు, నల్గొండ పట్టణంతో పాటు మిర్యాలగూడ మరియు దేవరకొండ వంటి ప్రధాన పట్టణాలలో గణేష్ నిమజ్జన శోభయాత్రను 24/7 జిల్లా పోలీసు కార్యాలయం కమాండ్ కంట్రోల్ పర్యవేక్షిస్తుంది. జిల్లావ్యాప్తంగా పోలీస్ శాఖ తరపున నేను సైతం, కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా మా ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన సుమారు 1660 సీసీటీవీ కెమెరాలను ఆయా పోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేశామని అన్నారు.జిల్లాలోని ప్రధాన నిమజ్జన ప్రాంతాలైన నల్గొండ పట్టణంలోని వల్లభరావు చెర్వు, మూసి రివర్,14 వ మైలు రాయి, మిర్యాలగూడ వాడపల్లి, నాగార్జునసాగర్,దయ్యాలగండి, అడవిదేవులపల్లి, దేవరకొండ కొండబీమనపల్లి ,డిండి వద్ద పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి,పోలీసు పికెట్లు ఫ్లడ్ లైట్లు,క్రేన్లు , ఏర్పాటు చేశామని,నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉన్నారు. ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లాలో ఏ ప్రాంతానికి వెళ్లినా ఐదు నుంచి పది నిమిషాల వ్యవధిలో పెట్రో వాహనాలు, బ్లూకోట్స్, సంబంధిత పోలీసు అధికారులు అప్రమత్తమయ్యేలా ఆన్లైన్ విధానంలో భద్రతను పర్యవేక్షిస్తున్నారు.
16 న సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రజలు, వాహనదారులకు శోభ యాత్ర సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా శోభ యాత్ర నిర్వహించే మార్గం గుండా ట్రాఫిక్ డైవర్షన్ ఏర్పాటు చేయడం జరిగింది. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు శోభ యాత్రకు నిర్దేశించిన మార్గం గుండా వెళ్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసు వారికి సహకరించాలి.జె ఎం గౌడ్ ఎక్స రోడ్డు హలియ దేవరకొండ వచ్చే వాహనదారులు హైద్రాబాద్ కు ఈద్గా వయ మునుగోడు బై పాస్ మీదిగా మళ్లించనైనది.హైద్రాబాద్ నుంచి మిర్యాలగూడ వెళ్లే వాహనాలు నార్కట్పల్లి నకేరేకల్ వయా తిప్పర్తి మీదిగా మిర్యాలగూడ మళ్లించనైనది. మిర్యాలగూడ నుంచి హైద్రాబాద్ వెళ్లే వాహనాలు తిప్పర్తి, నకేరేకల్,నార్కట్ పల్లి మీదిగా హైద్రాబాద్ వైపు మళ్లించనైనది.గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా జిల్లా పోలీసు శాఖ బారీ భద్రతను ఏర్పాటు చేసింది. జిల్లాలో ఒక ఎస్పీ, ఇద్దరు ఏ ఎస్పీ , ఆరుగురు డీఎస్పీలు, 28 మంది సీఐలు, 70 మంది ఎస్సైలు, 620 మందికి పైగా ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు, హెూంగార్డులు, ఏఆర్ సిబ్బంది మరియు 250 మంది ట్రైనీ కానిస్టేబుళ్లు బందోబస్తు విధులు నిర్వహించనున్నారు.
శోభయాత్ర జరిగే ప్రాంతాలలో యాత్ర జరిగేటప్పుడు ట్రాఫిక్ డైవెర్షన్ ఉంటాయి.కాబట్టి ప్రజలు దానికి అనుకూలంగా సిద్ధం కావాలి. గణపతి విగ్రహాల్ని తీసికొని వెళ్ళే వాహానాలను చెకప్ చేయించుకోవాలి. మద్యం త్రాగి వాహనాలను నడుపరాదు . మద్యం త్రాగి వాహానాలు నడిపే వారిపై ఆల్కామీటర్ పరీక్షలు జరుపబడును, మద్యం త్రాగివున్నట్లుయితే వారిపై చర్యలు తీసికొనబడును.డి.జేలకు ఎట్టి పరిస్థితిలో అనుమతి లేదు. టపాకాయలు కాల్చరాదు. మహిళలు, విలువైన వస్తువులు ధరించకుండా ఉంటే మేలు. ఊరేగింపులో చిన్న పిల్లలు తప్పిపోయే అవకాశం ఉంటుంది. కాబట్టి తగు జాగ్రత్తలు తీసికోవాలి.నిమజ్జనం జరిగే ప్రాంతంలో చెరువుల, కాలవల వద్ద చిన్న పిల్లలు అనుమతించబడరు.ప్రజలు పోలీసులకు సహకరించి శోభాయాత్ర విజయవంతంగా పూర్తి అయేటట్లు చూడాలి.జిల్లాలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నాం. ఇందుకోసం పోలీసు శాఖ ప్రత్యేకంగా నిర్వాహకులకు ఇప్పటికే పలు సూచనలు తెలపడం జరిగింది.ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పీసీసీ చీఫ్ కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కె.నగేష్



**భువనగిరి ప్రతినిధి ,సెప్టెంబర్ 14 (జనంసాక్షి):**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్ ను ఆలేరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్ పుష్ప గుచ్చంతో అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా భేటీ లో ఆలేరు ప్రాంత చైతన్యాన్ని ప్రాంత ప్రత్యేకతలు ఇతర అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడుకున్నట్లు సమాచారం.

# ఐ-ఫోన్ 16 సిరీస్ ప్రీ ఆర్డర్స్ షురూ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :** ఆపిల్ ఇటీవల మార్కెట్లో ఆవిష్కరించిన ఐ-ఫోన్ 16 సిరీస్ ఫోన్లపై భారత్ కస్టమర్లు ప్రీ ఆర్డర్ బుక్ చేసుకోవచ్చు. టోకెన్ సొమ్ము చెల్లించి భారతీయ యూజర్లు ఐ-ఫోన్ 16 సిరీస్ ఫోన్లు బుక్ చేసుకోవచ్చు. ఐ-ఫోన్ 16, ఐ-ఫోన్ 16 ప్లస్, ఐ-ఫోన్ 16 ప్రో, ఐ-ఫోన్ 16 ప్రో మ్యాక్స్ ఫోన్ల విక్రయాలు ఈ నెల 20 నుంచి ప్రారంభం అవుతాయి. కొత్త ఐ-ఫోన్ మోడల్ స్మార్ట్ ఫోన్లపై ఆథరైజ్డ్ థర్డ్ పార్టీ రిటైలర్లు డిస్కౌంట్లు, క్యాష్ బ్యాక్ ఆఫర్లు ప్రకటించాయి. ఐ-ఫోన్ 16 ఫోన్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.79,900 పలుకుతుంది. ఐ-ఫోన్ 16 ప్లస్ ఫోన్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ 89,900 నుంచి మొదలవుతుంది. ఈ ఫోన్లు బ్లాక్, పింక్, టీల్, ఆల్ట్రా మెరైన్, వైట్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. మరోవైపు ఐ-ఫోన్ 16 ప్రో ఫోన్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.1,19,900, ఐ-ఫోన్ 16 ప్రో మ్యాక్స్ ఫోన్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.1,44,900 పలుకుతున్నాయి. ఈ ఫోన్లు బ్లాక్ టైటానియం, దసర్ట్ టైటానియం, నాచురల్ టైటానియం, వైట్ టైటానియం కలర్ ఆప్షన్లలో లభిస్తాయి.

ఆపిల్ ఐ-ఫోన్ యూజర్లు ఆపిల్ వెబ్ సైట్ ద్వారా గానీ, ముంబైలోని ఆపిల్ బీకేసీ, ఢిల్లీలోని ఆపిల్ సాకేత్ స్టోర్లలో గాని ప్రీ ఆర్డర్ బుక్ చేసుకోవచ్చు. కస్టమర్ల డిమాండ్, గిరాకీని బట్టి డెలివరీకి ఈ నెల 20 నుంచి నాలుగు నుంచి ఏడు, అంతకంటే ఎక్కువ రోజులు సమయం పడుతుంది. అమెరికన్ ఎక్స్ ప్రెస్, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంకు కార్డులపై ఆపిల్ ఐ-ఫోన్ 16 ఫోన్ కొనుగోలు చేసే వారికి రూ.5000 క్యాష్ బ్యాక్ లేదా డిస్కౌంట్ లభిస్తుంది. మూడు నెలల నుంచి ఆరు నెలల వరకూ నో-కాస్ట్ ఈఎంఐ ఆప్షన్లతోపాటు రూ.67,500 ఎక్స్ఛేంజ్ ఆఫర్లు ఉంటాయి. ఆప్ట్రోనిక్స్, ఐవీనస్, ఇమాజిన్, ఐఫ్యూచర్, యూనికార్న్ వంటి థర్డ్ పార్టీ రిటైల్ సంస్థలు ఐఫోన్ 16 ఫోన్ల కొనుగోళ్లపై క్యాష్ బ్యాక్ అండ్ ఎక్స్ఛేంజ్ బోనస్ అందిస్తున్నాయి. ఎస్బీఐ, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంకు కార్డుల ద్వారా రూ.4000-5000 క్యాష్ బ్యాక్, ప్రీ ఆర్డర్ బుక్ చేసుకుంటే రూ.500 క్యాష్ బ్యాక్ తోపాటు ఎక్స్ఛేంజ్ బోనస్ రూ.8000 వరకూ అందిస్తున్నాయి.

# విపణి

## సెబీ చీఫ్ లక్ష్యంగా మళ్లీ కాంగ్రెస్ ఆరోపణలు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :** సెబీ చీఫ్ మాధబి పురి బచ్‌ను కాంగ్రెస్ పార్టీ మరోసారి లక్ష్యంగా చేసుకుంది. ఇప్పటికే కాంగ్రెస్ చేసిన ఆరోపణలకు మాధబి పురి బచ్, ఆమె భర్త శుక్రవారం సుదీర్ఘ వివరణ ఇచ్చారు. అయినా మరోసారి కొత్త ఆరోపణలతో కాంగ్రెస్ ముందుకొచ్చింది. మాధబి సెబీ ఛైర్ పర్సన్ హెూదాలో ఉంటూ పరస్పర విరుద్ధ ప్రయోజనాలు పొందారని ఆ పార్టీ నేత పవన్ ఖేరా ఆరోపణలు గుప్పించారు.

సెబీలో ఉంటూ 2017 నుంచి 2023 మధ్య లిస్టెడ్ సెక్యూరిటీల్లో రూ.36.9 కోట్లు ట్రేడింగ్ చేశారని ఖేరా ఆరోపించారు. 2018-19లో పెద్ద మొత్తంలో ట్రేడింగ్ నిర్వహించారని, విదేశీ ఫండ్స్‌లోనూ మదుపు చేశారని ఆయన అన్నారు. ఇందులో చైనాకు చెందిన పెట్టుబడులూ ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తం నాలుగు అంతర్జాతీయ ఫండ్స్‌లో ఆమె మదుపు చేయగా.. అందులో చైనాకు చెందిన 'గ్లోబల్ ఎక్స్ఎంఎస్సీఐ చైనా కన్జ్యూమర్', 'ఇన్వెస్కో చైనా టెక్నాలజీ' ఈటీఎఫ్‌లలో ఆమె పెట్టుబడులు ఉన్నాయన్నారు.

ఈ పెట్టుబడులను ఆమె ఎప్పుడైనా ప్రకటించారా..? ఈ విషయం ప్రభుత్వ ఏజెన్సీలకు తెలుసా..? అని పవన్ ఖేరా నిలదీశారు. అలాగే సెబీ ఛైర్‌పర్సన్ ఇచ్చిన వివరణనూ తోసిపుచ్చారు. ముఖ్యంగా ఐసీఐసీఐ, మహీంద్రా గ్రూప్ విషయంలో ఇచ్చిన వివరణ ఏమాత్రం సరిపోదని పేర్కొన్నారు. సెబీ చీఫ్‌పై తమ పార్టీ నేత పవన్ ఖేరా తాజా ఆరోపణల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాని మోదీపై విమర్శలు ఎక్కుపెట్టింది. సెబీ ఛైర్ పర్సన్‌పై వస్తున్న ఆరోపణల గురించి మోదీకి తెలుసా..? అని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ ప్రశ్నించారు.

బయటకు పొక్కని సున్నితమైన ధరల సమాచారం కలిగిన లిస్టెడ్ సెక్యూరిటీల్లో సెబీ ఛైర్‌పర్సన్ ట్రేడింగ్ చేసిన విషయం తెలుసా..? భారత్ వెలుపల సెబీ చీఫ్‌కు పెట్టుబడులు ఉన్న విషయం తెలుసా..? అంటూ నిలదీశారు. ఒకవేళ తెలిస్తే పెట్టుబడులు, ఆయా తేదీలు చెప్పగలరా..? ఓ వైపు చైనాతో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ సెబీ ఛైర్‌పర్సన్ చైనా కంపెనీల్లో పెట్టుబడులు పెట్టిన విషయం తెలుసా..? అని ప్రశ్నలు సంధించారు.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 472 | ₹ 56 |
| వరంగల్ | ₹ 472 | ₹56 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**

హైదరాబాద్

| | |
|---|---|
| ₹72,870 (24 క్యారెట్లు) | ₹ 66,800 (22 క్యారెట్లు) |

చెన్నై

| | |
|---|---|
| ₹66,800 (22 క్యారెట్లు) | ₹72,870 (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**

హైదరాబాద్

₹ 89,500

# పసిడి పరుగో పరుగు



**ముంబై, సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :** యూఎస్ ఫెడ్ సమావేశం దగ్గరపడుతున్న వేళ పసిడి ధరలు భారీగా పెరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా గోల్డ్ రేట్లు భారీగా పెరుగుతున్నాయి. దీంతో నేడు షాపింగ్ కోసం వెళ్లాలనుకుంటున్న వారు ఆందోళనలో ఉన్నారు.

22 క్యారెట్ల పసిడి ధర నిన్నటితో పోల్చితే 100 గ్రాములకు ఏకంగా రూ.4000 పెరుగుదలను చూసింది. ఈ క్రమంలో దేశంలోని వివిధ నగరాల్లో ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో రూ.6865, ముంబైలో రూ.6865, ఢిల్లీలో రూ.6880, కలకత్తాలో రూ.6865, బెంగళూరులో రూ.6865, కేరళలో రూ.6865, వడోదరలో రూ.6870, జైపూరులో రూ.6880, మంగళూరులో రూ.6865, నాశిక్‌లో రూ.6865, అయోధ్యలో రూ.6880, బళ్లారిలో రూ.6865, గురుగ్రాములో రూ.6880, నోయిడాలో రూ.6880గా ఉన్నాయి.

ఇదే క్రమంలో 24 క్యారెట్ల గోల్డ్ రేట్లు నిన్నటితో పోల్చితే 100 గ్రాములకు ఏకంగా రూ.4,400 పెరిగింది. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో పెరిగిన రిటైల్ విక్రయ ధరలను గమనిస్తే.. చెన్నైలో రూ.6865, ముంబైలో రూ.6865, ఢిల్లీలో రూ.6880, కలకత్తాలో రూ.6865, బెంగళూరులో రూ.6865, కేరళలో రూ.6865, వడోదరలో రూ.6870, జైపూరులో రూ.6880, మంగళూరులో రూ.6865, నాశిక్‌లో రూ.6865, అయోధ్యలో రూ.6880, బళ్లారిలో రూ.6865, గురుగ్రాములో రూ.6880, నోయిడాలో రూ.6880

ఏపీ-తెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, కాకినాడ, తిరుపతి, నెల్లూరు, అనంతపురం, గుంటూరు, కడప, విశాఖ, హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, నిజాంబాద్, వరంగల్ నగరాల్లో 22 క్యారెట్ల పసిడి నేటి ధర రూ.6865గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.7489 వద్ద కొనసాగుతోంది. అలాగే తాజా వెండి ధరలను తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ విక్రయ ధరను పరిశీలిస్తే.. ధర కేజీకి నేడు రూ.2,500 పెరిగి రూ.97,000 వద్ద విక్రయాలు జరుగుతున్నాయి.

# జాతీయం అంతర్జాతీయం

## ఆధార్ ఉచిత అప్‌డేట్ గడువు మరోసారి పొడిగింపు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :** నేటి సమాజంలో ఆధార్ కార్డు వినియోగం ఎంత కీలకంగా మారిందో ప్రతి ఒక్కరికీ తెలుసు. సిమ్ కార్డు కొనుగోలు మొదలు బ్యాంకు ఖాతాలు తెరవడం, వాహనాలు, ఇండ్లు, భూముల క్రయ విక్రయాలు.. ప్రభుత్వ పథకాలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్ వంటి వాటికి ఆధార్ తప్పనిసరి అయ్యింది. అయితే.. వయసు పెరుగుతున్న కొద్దీ వ్యక్తుల ముఖాల్లో తేడాలు వస్తుండడం సర్వసాధారణం. దీంతోపాటు ఇంటి చిరునామాలు మారుతుండడంతో అటు అధికారులు, ఇటు ఆధార్ కార్డుదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటిని పరిష్కరించేందుకు ఆధార్‌లో మార్పులు, చేర్పులకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఎప్పటికప్పుడు అవకాశం కల్పిస్తూ వస్తున్నది.

ఈ క్రమంలోనే పదేండ్ల క్రితం నాటి ఆధార్ కార్డుల్లోని వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకోవడానికి కేంద్రం ఇచ్చిన గడువు నేటి ముగిసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉడాయ్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ గడువును మరోసారి పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రకటన చేసింది. ఉచితంగా ఆధార్ కార్డుల్లోని వివరాలను అప్‌డేట్ చేసుకునేందుకు డిసెంబర్ 14 వరకూ గడువు పెంచుతున్నట్లు వెల్లడించింది. దీంతో ఉడాయ్ అధికార వెబ్‌సైట్ http://myaadhar.uidai.gov.inలో ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ సాయంతో లాగిన్ అయి వివరాలను ఉచితంగానే అప్‌డేట్ చేసుకోవచ్చు.

ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసుకోండిలా..

**https:// myaadhaar.uidai.gov.in** పోర్టల్‌లో ఆధార్ నంబర్ ద్వారా లాగిన్ కావాలి. ప్రొసీడ్ టు అప్‌డేట్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ఆధార్ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంటర్ చేసిన అనంతరం డాక్యుమెంట్ అప్‌డేట్ ఆప్షన్‌ను క్లిక్ చేస్తే స్క్రీన్‌పై వివరాలు వస్తాయి. వాటిని పూర్తిగా పరిశీలించి సవరణ ఉంటే చేయాలి. లేదంటే ఉన్న వివరాలతోనే నెక్స్ట్‌పై క్లిక్ చేయాలి. కిందికి స్క్రోలింగ్ చేస్తే వచ్చే ప్రూఫ్ ఆఫ్ ఐడెంటిటీ, ప్రూఫ్ ఆఫ్ అడ్రస్ డాక్యుమెంట్లను ఎంచుకోవాలి. ఆయా డాక్యుమెంట్లను స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలి. ఆ తర్వాత సబ్మిట్ బటన్‌పై క్లిక్ చేస్తే అప్‌డేట్ పూర్తయినట్లు ఫోన్ నెంబర్‌కు పద్నాలుగు అంకెల అప్‌డేట్ రిక్వెస్ట్ నెంబర్ వస్తుంది. దీని ద్వారా స్టేటస్ తెలుసుకోవచ్చు.

## త్వరగా పెండ్లి చేసుకుని పిల్లల్ని కనండి

- యువతీ యువకులను వేడుకుంటున్న చైనా
- తగ్గుతున్న జనన రేటుపై ఆందోళన
- రిటైర్మెంట్ వయసు పెంచేందుకు ప్రణాళిక



**బీజింగ్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** తగ్గిపోతున్న జనాభా, పెరిగిపోతున్న వృద్ధుల సంఖ్యతో చైనా ప్రభుత్వం తీవ్ర ఆందోళన చెందుతున్నది. దీంతో యువతీ యువకులను త్వరగా పెండ్లి చేసుకోండి, పిల్లల్ని కనండి, ఆలస్యంగా రిటైర్ అవ్వండి అంటూ వేడుకుంటున్నది. యుక్త వయసులోనే యువతీ యువకులకు వివాహాలు చేయించేందుకు నేషనల్ హెల్త్ కమిషన్ (ఎన్‌హెచ్‌సీ) తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. అదే సమయంలో జనాభా సంబంధిత సమస్యల నివారణకు పదవీ విరమణ వయసును క్రమంగా పెంచుకుంటూ పోవాలని ప్రణాళిక సిద్ధం చేసింది. ఇటీవల కాలంలో తగ్గుతున్న జనన రేటు ప్రభుత్వాన్ని తీవ్ర ఆందోళన పరుస్తున్నది. ప్రస్తుతం చైనాలోని నిబంధనలు ప్రకారం యువకులు 22 ఏండ్లు నిండిన తర్వాత, యువతులు 20 ఏండ్ల తర్వాత మాత్రమే వివాహం చేసుకోవాలి. అయితే పిల్లల పెంపకానికి అధిక ఖర్చు కావడం, కెరీర్‌కు సంబంధించిన లక్ష్యాలు, కొన్ని సంప్రదాయ కట్టుబాట్ల కారణంగా చాలామంది మహిళలు పిల్లలను కనడానికి సందేహిస్తున్నారు. ఈ క్రమంలో త్వరగా పెళ్లి చేసుకుని, తొందరగా పిల్లల్ని కనాలంటూ చైనా నినదించనుంది. అందులో భాగంగానే రిటైర్మెంట్ వయసును కూడా పురుషులకు 60 నుంచి 63కు, మహిళలకు 50 నుంచి 55కు ఆయా ఉద్యోగాలను బట్టి పెంచాలని యోచిస్తున్నది. దీనిని 2025లో ప్రారంభించి 2040కు పూర్తి చేయాలని ప్రణాళిక సిద్ధం చేసింది.

## యూకేలో విదేశీ విద్యార్థుల కనీస పొదుపు పరిమితి పెంపు



**లండన్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** తమ దేశంలో చదివే విదేశీ విద్యార్థుల కనీస పొదుపు మొత్తాన్ని 2020 తర్వాత యూకే మొదటిసారి పెంచింది. 2025 జనవరి 2 నుంచి యూకేకు వచ్చే విద్యార్థులకు ఇది అమలు కానుంది. కొత్త నిబంధనల ప్రకారం విదేశీ విద్యార్థులు తప్పనిసరిగా తమ చదువుల కోసం తమ వద్ద తగినంత పొదుపు మొత్తం ఉందని ఆధారాలు చూపించాలి. 'తమ కోర్సుకు సంబంధించి తొమ్మిది నెలల వరకు ప్రతి నెల' ఖర్చుల కోసం తమ వద్ద తగినంత మొత్తం ఉందని విద్యార్థులు ఆధారాలు చూపించాలని హెూం శాఖ కార్యాలయం తెలిపింది. లండన్‌లో ఉండే విద్యార్థులు నెలకు 1483 పౌండ్లు, లండన్ బయట చదివేవారు 1136 పౌండ్లు తమ వద్ద ఉన్నాయని ఆధారాలు చూపాలి.

## జిఎస్టీపై హోటల్ యజమాని వ్యాఖ్యలు

- శ్రీనివాసన్ క్షమాపణల వీడియో వైరల్
- బిజెపి తీరుపై మండిపడుతున్న రాజకీయ నేతలు
- నిర్మలా సీతారామన్ తీరుపై మండిపడ్డ స్టాలిన్
- బెదిరించి క్షమాపణలు చెప్పించారన్న రాహుల్
- హోటల్ యజమానులకు క్షమాపణలు చెప్పిన అన్నామలై

**చెన్నై, సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :** తమిళనాడుకు చెందిన అన్నపూర్ణ హోటల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాసన్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు క్షమాపణలు చెప్పిన వీడియోపై ప్రస్తుతం రాజకీయ దుమారం రేపుతోంది. కాంగ్రెస్‌తో పాటు తమిళనాడుకు చెందిన ఇండియా కూటమి భాగస్వామ్య పక్షం డీఎంకే సైతం ఈ వీడియోపై బీజేపీని టార్గెట్ చేశాయి. నిర్మలా సీతారామన్ భయపెట్టి క్షమాపణలు చెప్పించుకున్నారంటూ కాంగ్రెస్ ఆరోపిస్తోంది. తమిళనాడు సీఎం స్టాలిన్ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తమిళనాడుకు చెందిన 'శ్రీ అన్నపూర్ణ రెస్టారంట్' యజమాని శ్రీనివాసన్ ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు క్షమాపణలు చెప్పడంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ స్పందించారు. హోటల్ ఓనర్‌తో క్షమాపణలు చెప్పించడం సిగ్గు చేటని అన్నారు. ఓ సమావేశంలో జీఎస్టీపై మాట్లాడినందుకే అతడితో బలవంతంగా నిర్మలా సీతారామన్‌కు క్షమాపణలు చెప్పించారని మండిపడ్డారు. ఇది ఎంతో నిరుత్సాహకరమైన చర్య. కేంద్ర మంత్రి స్థాయిలోని వారు అలా చేయడం సిగ్గు చేటు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న చర్యలను ప్రజలు చూస్తూనే ఉన్నారని స్టాలిన్ పేర్కొన్నారు. ఓ హోటల్ యజమానితో క్షమాపణలు చెప్పించుకోవడం సిగ్గుచేటంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మరోవైపు బీజేపీ సైతం కాంగ్రెస్, డీఎంకేకు కౌంటర్ ఇస్తోంది. శ్రీనివాసన్ స్వచ్ఛందంగా తనకు తానుగా క్షమాపణలు చెప్పారని.. దీనివెనుక ఎలాంటి ఒత్తిడి లేదని బీజేపీ నాయకులు చెబుతున్నారు. ప్రస్తుతం తమిళనాడుతో పాటు దేశ వ్యాప్తంగా నిర్మలా సీతారమన్‌కు హోటల్ యజమాని క్షమాపణలు చెప్పిన వీడియో వైరల్ అవుతోంది. ఇదిలావుంటే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన కోవైలో సెప్టెంబర్ 12న జీఎస్టీపై సందేహాల నివృత్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. అన్నపూర్ణ హోటల్స్ యజమాని శ్రీనివాసన్ ఈ సమావేశంలో కొన్ని రకాల తినుబండారాలపై విధిస్తున్న జీఎస్టీపై తన అభ్యంతరాలను ఆర్థిక మంత్రికి తెలియజేశారు. స్వీట్స్‌పై 5 శాతం జీఎస్టీ విధిస్తుండగా.. నమ్‌కీన్స్ (హాట్)పై 12 శాతం జీఎస్టీ సబబు కాదన్నారు. అలాగే బన్నుకు జీఎస్టీ లేకపోయినా క్రీమ్ బన్నుకు 18శాతం జీఎస్టీ విధిస్తుండటంతో కొనుగోలుదారులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోతున్నామని.. రకరకాల జీఎస్టీలతో ఒకోసారి బిల్లు వేసే కంప్యూటర్ తికమక పడుతోందని సరదాగా వ్యాఖ్యానించారు. ఆయన ప్రశ్నలకు నిర్మలా సీతారమన్ సమాధానం చెప్పారు. అయితే ఈ వీడియో సోషల్ మీడియాతో వైరల్ అయింది. సమావేశం ముగిసిన తర్వాత శ్రీనివాసన్ నిర్మలా సీతారమన్‌ను కలిసి క్షమాపణలు చెప్పారు. ఓ గదిలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, బీజేపీ ఎమ్మెల్యే వానతి శ్రీనివాసన్ ఉండగా అన్నపూర్ణ హోటల్స్ ఎండీ శ్రీనివాసన్ ఉన్నారు. శ్రీనివాసన్ క్షమాపణలు చెబుతున్న వీడియోను తమిళనాడు బీజేపీ కన్వీనర్ బాలాజీ ఎంఎస్ షేర్ చేశారు. అసభ్యకరమైన ప్రసంగానికి శ్రీనివాసన్ క్షమాపణలు చెప్పారన్న వ్యాఖ్యాన్ని వీడియోతో షేర్ చేశారు. దీనిపై కాంగ్రెస్, డీఎంకే సహా విపక్షాలు బీజేపీని టార్గెట్ చేశాయి. శ్రీనివాసన్‌ను బెదిరించి క్షమాపణలు చెప్పించుకున్నారని ఆరోపించారు. ఓ వ్యక్తి పట్ల బీజేపీ అగౌరవంగా వ్యవహరించిందని, ఆ పార్టీ అహంకారానికి ఇది నిదర్శమని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. ఓ ప్రయివేట్ సంభాషణకు సంబంధించిన వీడియో బయటకు రావడంపై బీజేపీ తమిళనాడు శాఖ అధ్యక్షులు అన్నామలై ఎక్స్ వేదికగా క్షమాపణలు కోరారు. బిజెపి తమిళనాడు శాఖ తరపున గౌరవనీయులైన హోటల్స్ యజమాని శ్రీనివాసన్‌కు క్షమాపణలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ప్రయివేట్ సంభాషణను మా కార్యకర్తలు సోషల్ మీడియాలో షేర్ చేసినందుకు చింతిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయమై శ్రీనివాసన్‌తో నేరుగా మాట్లాడానని.. ఈ వీడియో బయటకు రావడం పట్ల చింతిస్తునట్లు తెలిపానన్నారు. ఓ వ్యాపారవేత్తగా శ్రీనివాసన్ దేశ ఆర్థిక వృద్ధికి గణనీయమైన తోడ్పాటును అందిస్తున్నారని ప్రశంసించారు. అయితే నిర్మలా సీతారమన్‌కు క్షమాపణలు చెప్పడంపై శ్రీనివాసన్ స్పందించలేదు. బలవంతంగా చెప్పించారా.. లేదంటే ఇష్టపూర్వకంగా చెప్పారా అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది.

## ముంబై నటి జత్వానీ ఫిర్యాదు

- వైకాపా నేత విద్యాసాగర్‌పై కేసు

**విజయవాడ, సెప్టెంబర్14 (జనంసాక్షి) :** ముంబయి నటి కాదంబరి జత్వానీ ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తనను అక్రమంగా నిర్బంధించి, చిత్ర హింసలకు గురి చేశారని తల్లిదండ్రులు, న్యాయవాదులతో కలిసి ముంబయి నటి శుక్రవారం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. దీంతో వైకాపా నేత కుక్కల విద్యాసాగర్, మరికొందరిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. ముంబయి నటి శనివారం కూడా ఇబ్రహీంపట్నం పీఎస్‌కు వెళ్లి కేసుకు సంబంధించిన వివరాలు అందజేశారు. జత్వానీ కేసులో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి, ఆమెను వేధించిన పోలీసులపై ఇప్పటికే చర్యలు ప్రారంభమయ్యాయి. విజయవాడలో పనిచేసిన అప్పటి ఏసీపీ హనుమంతరావు, నాటి ఇబ్రహీంపట్నం సీఐ ఎం.సత్యనారాయణలను పోలీసు ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. హనుమంతరావు జత్వానీ కేసు తర్వాత బదిలీల్లో భాగంగా కాకినాడ డీఎస్పీగా బాధ్యతలు తీసుకున్నారు. అయితే ఆమె పోలీసు కస్టడీలో ఉన్న సమయంలో మళ్లీ ప్రత్యేకంగా విజయవాడ వచ్చి ఆమె ఇంటరాగేషన్‌లో కీలక పాత్ర వహించారు. దర్యాప్తు అధికారిగా ఉన్న సీఐ సత్యనారాయణ కేసు పూర్వపరాలు పరిశీలించకుండానే ఉన్నతాధికారులు చెప్పారంటూ కేసు నమోదు చేసి ఆగమేఘాలపై అరెస్టు చేసినట్లు అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో కర్త, కర్మ, క్రియగా వ్యవహరించిన ఐపీఎస్‌లు పి.సీతారామాంజనేయులు, కాంతిరాణా తాతా, విశాల్ గున్నీలపై చర్యలు తీసుకోవడానికి రంగం సిద్ధమైంది. నేడో రేపో ప్రభుత్వ నిర్ణయం వెలువడే అవకాశముందని సమాచారం.

### గణేష్ నిమజ్జన కార్యక్రమానికి

# పటిష్ట బందోబస్తు

**గణేష్ శోభాయాత్ర లో డీజేల వినియోగంపై ,**

**బాణాసంచా వాడకం పై నిషేధం..**

**కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి**



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 14 (జనం సాక్షి) :**
కరీంనగర్ లో సెప్టెంబర్ 16వ తేదీ సోమవారం రోజు జరగనున్న గణేష్ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా జరిగే శోభయాత్ర రూట్ లు, నిమజ్జన కేంద్రాలైన మానకొండూరు చెరువు, కొత్తపల్లి చెరువు, చింతకుంట కెనాల్ ల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తుతోపాటు, పోలీసుపరంగా అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి పేర్కొన్నారు. దీనిలో భాగంగా గణేష్ శోభాయాత్రలో డీజేల వినియోగంతోపాటు బాణాసంచా కాల్చడంపై నిషేధం విధించా మన్నారు. అదేవిధంగా నిమజ్జనం కొరకు నిర్వహించే శోభాయాత్రలో పాల్గొనే భక్తులు ఎటువంటి ఆయుధాల ప్రదర్శన, ఇతరులను గాయపరిచే వస్తువులు కలిగివుండరాదని, విద్వేషపూరిత నినాదాలు, ప్రసంగాలు చేయడం లేదా పాటల వినియోగం వంటి చర్యలకు పాల్పడరాదని తెలిపారు. ఇట్టి నియమాలు ఉల్లంఘించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలంతా భక్తి శ్రద్ధలతో, మతసామరస్యాన్ని కాపాడుతూ.. ప్రశాంత వాతావరణంలో నిమ్మజ్జన కార్యక్రమం నిర్వహించుకోవాలని సూచించారు.



## గణేశ్ విగ్రహాల నిమజ్జనం ప్రాంతాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం, (జనంసాక్షి):**
గణేశ్ విగ్రహాల నిమజ్జనం పురస్కారించుకొని ఖమ్మం నగరంలోని కాల్వవొద్దు మున్నేరు వద్ద జరిగే నిమజ్జనం ప్రాంతాన్ని నగరపాలక కమిషనర్ అభిషేక్ అగస్త్య, నగర మేయర్ నిరజా, సంభాద్రి ఉత్సవ కమిటీ వారితో కలసి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పరిశీలించారు. శోభాయాత్ర, నిమజ్జన సమయాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రహదారిపై అడ్డుగా వైర్లు, చెట్టు కొమ్మలు లేకుండా చొరవ తీసు కోవాలని సూచించారు. అదేవిధంగా క్రేన్లు, ఫ్లడ్ లైట్లు, మార్గాలు, బారికేడింగ్ తదితర అంశాలపై చర్చించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు వుండాలని, సీసీ కెమెరాలను కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానం అయ్యేలా చూసుకొవాలని సూచించారు. మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, పోలీసులతో పాటు అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ఎక్కడా ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా శోభాయాత్ర, నిమజ్జనం జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో సహకరించుకోవాని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా%ఱ%ఆర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీ రమణమూర్తి ఇన్స్‌పెక్టర్ రమేష్, మోహన్ బాబు, సాంబశివరావు, సంభాద్రి ఉత్సవ కమిటీ విద్యాసాగర్, వినోద్ లహౌటి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా నిలిచే నాయకుడు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి



**ఖమ్మం , సెప్టెంబర్ 14 (జనం సాక్షి)**
రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తన సొంత నిధులతో వరద ముంపు ప్రాంతం అయిన దానవాయిగూడెం రామన్నపేట లో 750 కుటుంబాలకు 5000 రూపాయాల చొప్పున ఆర్థిక సాయం మరియు పిఎస్ యర్ కిట్లు పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారి ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలకు బండి జగదీష్ జంగం భాస్కర్ మరియుఈ సందర్బంగా బండి జగదీష్ మాట్లాడుతూ శ్రీనివాస రెడ్డి పేదల బాంధవుడు అని పేదలకోసం తన సొంత నిధులతో పేదవారికి ఇవ్వడం చాల గొప్ప మనసు ఉండలని , పేదవారి ఇంటి పెద్దకొడుకు లాగా అందరి కోసం పనిచేస్తారు అని , పేదల పక్షాన నిలిచే నాయకుడిగా అని పేదల జీవితాల్లోవెలుగులు నింపారని కొనియాడారు. మాట ఇస్తే దానికి కట్టుబడి ఉండే నాయకుడు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అని బండి జగదీశ్ అన్నారు.

### శతాబ్దాల యుద్ధ విషాదాల నుంచి

# అల్లం రాజయ్య, ప్రముఖ రచయిత..

**రంగినేని ట్రస్టులో "కరీంనగర్ కథలు" ఆవిష్కరణ..**



**రాజన్న సిరిసిల్ల బ్యూరో. సెప్టెంబర్ 14 (జనంసాక్షి):**
శతాబ్దాలుగా యుద్ధ విషాదాల నుంచి ఇక్కడ సమాజం సంఘర్షణ పడుతూనే ఉందని ప్రముఖ కథా రచయిత అల్లం రాజయ్య అన్నారు. శనివారం రంగనేని సుజాత మోహన్ రావు ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ప్రత్యేకంగా కరీంనగర్ జిల్లా కథలు సంకలనం ఆవిష్కరణ సభ ట్రస్టులో నిర్వహించారు. అనంతరం కథా రచయిత అల్లం రాజయ్య మాట్లాడుతూ సంకలనంలో ఉన్న కథల గురించి మాట్లాడుతూ 90 సంవత్సరాల కదలని సంకలనంగా తీసుకురావడం అభినందనీయమని అన్నారు. ఒకటవ శతాబ్దం నాటికే బౌద్ధం బీహార్ నుంచి ఇక్కడకు వచ్చిందని తెలిపారు. కాళేశ్వరంలో యమ ధర్మరాజును పూజించే ఆచారం అక్కడనుండి వచ్చిందని తెలిపారు. శతాబ్దాల యుద్ధ విషాదాల నుంచి ఇంకా ఈ ప్రాంతంలో అనేక పోరాటాలు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. సంకలనంలో పొందుపరిచిన అట్టడుగు వర్గాల సంక్లిష్ట సంఘర్షణ నుంచి వచ్చాయని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు ప్రొఫెసర్ కాసిం మాట్లాడుతూ కాళోజి సంకలనంలో కథలు సాహిత్యంలో వ్యాపార సంస్కృతి ప్రబలిపోతున్న కాలంలో నిశ్శబ్దంగా నిలబడ్డాయని అన్నారు. సృజనాత్మకతకు పుట్టినిల్లు అయిన సాహిత్యలో తెలంగాణ కథలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి సభ్యురాలు సి. మృణాళిని మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం క్రీస్తుకు పూర్వం నుంచి ప్రజల భాషలో అనేక కథలు వచ్చాయి తెలిపారు. ప్రజల భాషలో సాహిత్యం తెలంగాణ ప్రాంతం నుండి వచ్చిందని అన్నారు. అనేక చారిత్రక పరిణామాలకు మనిషి జీవించి హక్కు కోసం తపించిన కథలు కరీంనగర్ కథల్లో కనిపిస్తాయి అన్నారు. కార్యక్రమంలో రంగినేని మోహన్ రావు, జోక్ అంటే జగన్నాథం, నలిమెల భాస్కర్, పత్తిపాక మోహన్, పెద్దింటి అశోక్ కుమార్, మద్దికుంట లక్ష్మణ్, గరిపెల్లి అశోక్, ఆడెపు లక్ష్మణ్ పలువురు సాహిత్య అభిమానులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం : ఎస్పీ రోహిత్ రాజ్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (జూలై 15) జనంసాక్షి :**
ప్రస్తుత యుగంలో సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ రోహిత్ రాజ్ అన్నారు. శనివారం జిల్లా సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ ను అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రం లోని చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పై నూతనంగా ఏర్పాటు చేసిన సెంటర్ ద్వారా జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల బారిన పడిన వారికి అండగా ఉంటూ, బాధితులు కోల్పోయిన నగదును తిరిగి వారు పొందే విధంగా సహాయం చేయడంలో తోడ్పడుతుందని వివరించారు . జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో ఒక్కొక్కరు చొప్పున 28 మంది సైబర్ వారియర్స్ ను కూడా కేటాయించినట్లు ప్రకటించారు. సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త ఎత్తులతో అమాయక ప్రజల డబ్బును వారి అకౌంట్ల నుండి కాజేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు వారి ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండేందుకు జిల్లా పోలీస్ శాఖ తరపున అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిరంతరం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రకటించారు. టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేస్తే సైబర్ నేరగాళ్ల బ్యాంక్ అకౌంట్లను ఫ్రీజ్ చేసి బాధితులు తిరిగి తమ నగదును పొందే అవకాశం ఉంటుందని సూచించారు. . సైబర్ నేరానికి గురైనట్లు ఎంత త్వరగా గ్రహించి ఫిర్యాదు చేయగలిగితే (గోల్డెన్ అవర్లో) అంత త్వరగా కోల్పోయిన నగదును కాపాడుకోవచ్చని భరోసా ఇచ్చారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల బారిన పడిన బాధితుల నుండి అందుకున్న ఫిర్యాదుల మేరకు 265 కేసులను నమోదు చూసినట్లు చెప్పారు. రూ. 2,61,62,175/- (రెండు కోట్ల అరవై ఒక్క లక్షల అరవై రెండువేల నూట డెబ్బై ఐదు) రూపాయలను సైబర్ నేరగాళ్ళ అకౌంట్ల నుండి తిరిగి బాధితులకు అందజేయడం జరిగిందని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపిఎస్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు నాగరాజు, శ్రీనివాస్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్, వన్ టౌన్ సీఐ కరుణాకర్, టూ టౌన్ సీఐ రమేష్ , కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలోని పలువురు పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరమ్ జిల్లా బాడీ ఎన్నిక



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :**
తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరమ్ జిల్లా బాడీ ఎన్నిక శుక్రవారం రోజున టీఎన్జీవో భవన్‌లో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగం లక్ష్మణరావు ల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఎలక్షన్ అధికారిగా ఎంపీఓ ల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, ఎంపిఓ ల సంగం జిల్లా జనరల్ సెక్రెటర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఎంపీ ఓ లు అందరు పాల్గొని ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలలో జిల్లా అధ్యక్షులుగా గోదారి అజయ్ కుమార్, కార్యదర్శిగా బుఖ్య రమేష్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా సుష్మిత రెడ్డి, ట్రేసారి గా అబ్దుల్ వాహిజ్ వాయిస్, ప్రెసిడెంట్ గా పవన్ సాయి, మధుమిత రెడ్డి, వెంకటేష్ , జాయింట్ సెక్రటరీ గా రాకేష్, శ్రీనివాస్, మౌనిక ఆర్గనైసింగ్ సెక్రటరీగా మీసా మల్లికార్జున్, పబ్లిసిటీ సెక్రెటరీ గా రాజేశ్, ఈసి మెంబెర్ లు గా రమేష్ , శ్రీనివాస్ రెడ్డి, మమత రెడ్డి, రవి, సుష్మ, చంద్రశేఖర్ లు ఎన్నికైనారు. అధ్యక్షుడు గోదారి అజయ్ కుమార్, కార్యదర్శి బుఖ్య రమేష్ , మాట్లాడుతూ... ఇట్టి ఎన్నికలకు సహకరించిన టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగం లక్ష్మణరావు, ఎంపిఓ ల జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, ఎంపిఓ ల సంగం జనరల్ సెక్రెటర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఎంపిఓ ల లందరికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... సేవకులే నాయకులవుతారని నాయకుడి కోసం ఎదురు చూడవలసిన అవసరం లేదని బాధ్యత తీసుకొని పనిచేస్తే వారే నాయకులు అవుతారని విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ.. అధికారుల ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ.. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం టిఎన్ జీ ల సంఘం పిలుపులను స్పందిస్తూ.. ముందుకు నడవాలని ఉద్యోగులకు, అధికారులకు, టిఎన్ఓ సంఘానికి మధ్య వారదులుగా ముందుండి నడవాలని సూచించారు. ప్రస్తుత పంచాయతీ కార్యదర్శుల సమస్యల పై జిల్లా సంఘానికి, టీఎన్జీవో కేంద్ర సంఘం సహకారంతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని వారి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం పాటుపడతామని తెలిపారు.



## కరీంనగర్ రెవెన్యూ గార్డెన్ లో "కరీంనగర్ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్" సర్వసభ్య సమావేశం

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :**
శనివారం రోజు స్థానిక రెవెన్యూ గార్డెన్లో కరీంనగర్ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ అసోసియేట్ అధ్యక్షులు గడ్డం విలాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ రామానుజాచార్యులు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో గడ్డం విలాస్ రెడ్డి మాట్లాడుతూ... రెండు తీర్మానాలు సభ్యుల చేత ఆమోదింప చేశారని తెలిపారు. సభ్యత ఖాతాకు ఆధార్ అనుసంధానం చేయడం, ఇంకొకటి గతంలో పాలకవర్గం తీసుకున్న డివిజన్ తీర్మానాన్ని మరొకసారి సభ్యులతో ఆమోదం తీసుకున్నారని తెలిపారు. త్వరలో గంగాధర బ్రాంచిని మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని అదే రోజు బ్యాంకులో ఉన్న ఏటీఎం ను కూడా ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని, సభ్యులు ఇచ్చిన సూచనలు, సలహాలను పరిగణానికి తీసుకొని బ్యాంక్ అభివృద్ధికి మా వంతు సహకారం అందిస్తామని కమిటీ తరపున తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ... గౌరవ సభ్యుల సూచన మేరకు బోకస్ సభ్యత్వం గురించి త్వరలోనే ఒక ఆఫీసర్ నియమించి బోకసు సభ్యత్వం కు సంబంధించిన ప్రక్షాళన చేస్తానని అలాగే బ్యాంక్ అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముదుపు మోహన్, ముక్క భాస్కర్, బిరం ఆంజనేయులు, మహమ్మద్ ఖలీమ్ ఖాన్, రేగొండ సందీప్, మూల లక్ష్మి, ఏ విద్యాసాగర్, లక్ష్మణ్ రాజు, మహమ్మద్ సంయుద్దీన, బ్యాంక్ సీఈవో నునుగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అలంకార ప్రాయంగా నిఘా నేత్రాలు



**నిజాంసాగర్ సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :**
మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు అలంకార ప్రాయంగా మిగిలి పోయాయి. దొంగతనాలు జరగకుండా ఉండడానికి గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని మల్లూరు గ్రామంలో ప్రధాన కూడళ్ళ వద్ద ఏర్పాటు చేశారు. కానీ వాటి వినియోగం ఏమాత్రం లేదని ప్రజలు వాపోతున్నారు. కొన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలకు కనెక్షన్లు లేవు అలంకారప్రాయంగా స్తంభాలకు వేలాడుతున్నాయి. ఇప్పటికైనా గ్రామస్తులు అధికారులు స్పందించి సీసీ కెమెరాలు వినియోగం లోకి తీసుకురావాలని మల్లూరు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, మాదక ద్రవ్యల వినియోగం, నష్టలపై అవగాహన సదస్సు



**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 14, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర డిగ్రీ కళాశాలలో శనివారం విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, మాదక ద్రవ్యల వినియోగం, నష్టలపైన సైకాలజిస్ట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ మాదక ద్రవ్యల వినియోగం వలన కలిగే నష్టాలను, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావితం చూపుతుందన్నారు. చెడు అలవాట్లకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ ఒత్తిడికి లోనుకావద్దని, భయాలు, సందేహాలు కలిగినప్పుడు మిత్రులు, అధ్యాపక బృందంతో మాట్లాడాలన్నారు. ఆత్మహత్య ఆలోచన మంచిది కాదని ట్రోల్ ఫ్రీ నెంబర్ 14416ను సంప్రదించి కౌన్సిలింగ్ పొందాలని సూచించారు. డాక్టర్ చిరంజీవి మాట్లాడుతూ మంచి ఆరోగ్యాన్ని, మంచి ఆహార అలవాట్లను పెంచుకోవాలని, తోటి మిత్రులతో వారి బావాలను పంచుకోవాలని, ఆరోగ్యకరమైన వాతవరణాన్ని సృష్టించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. వీర ప్రభాకర్, ప్రధానో పాధ్యాయులు, అధ్యాపక బృందం , విద్యార్థులు పాల్గొన్నారు.

## విష జ్వరంతో బాలిక మృతి



ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 14, (జనంసాక్షి) :
విష జ్వరంతో బాలిక మృతి చెందిన సంఘటన ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. ఎల్లారెడ్డిపేట గ్రామంలో నివసిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు మైదంశెట్టి మల్లికార్జున్ మండలంలోని అల్మాస్‌పూర్ గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. గత బుధవారం మల్లికార్జున్ పెద్ద కూతురు హస్యనక్షత్ర (13)కు విష జ్వరం రావడంతో సిరిసిల్ల, కరీంనగర్ ఆసుపత్రులకు తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ రెయిన్ బో హాస్పిటల్‌కు తరలించారు. హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో బాలికకు బ్రెయిన్ డెడ్ కావడంతో చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతి చెందింది.

## చెత్తగా మారిన గిద్ద చెరువు కట్ట



**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 14, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గిద్ద చెరువు కట్టపైన వ్యర్థ పదార్థాలు, చెత్త తీసుకొచ్చి చెరువు కట్టపైన పారవేయడం వల్ల దుర్గంధంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కోతులు, పందులు వాటిని చిందర వందరగా చేయడం వల్ల గాలికి కొట్టుకు వెళ్లి రహదారి అశు భ్రంగా మారింది. ఉదయం వాకింగ్ వేళ్లే వారికి, వ్యవసాయ పనుల మీద అటుగా వెళ్లే వారికి చాల ఇబ్బందిగా మారింది. చెత్త ఉండడం వల్ల కోతులు ఆ ప్రదేశంలో ఎక్కువ తిరగడంతో అటుగా వెళ్లాలంటే ప్రజలు భయబాంత్రులకు గురవుతున్నారు. చెత్తను రోడ్డుపైన, చెరువు కట్ట ప్రాంతంలో పడేసిన వారిని గుర్తించి జరిమానాలు విధించాలని అధికారులు, గ్రామ పంచాయతీ బాధ్యులు స్పందించి చెరువు కట్టపైన ఉన్నటువంటి చెత్తను తొలగించాలని రైతులు కోరుతున్నారు. చెరువు కట్టపైన రాత్రయితే మందుబాబులకు అడ్డాగా మారింది. కట్టపైన కూర్చొని మద్యం సేవించడం వల్ల మందు బాటిల్స్ రోడ్డు కిరివైపులా పగిలి ఉండడంతో అటుగా వెళ్లే వారికి ఇబ్బందిగా మారింది. పోలీస్ సిబ్బంది ప్రతి రోజు సాయంత్రం, రాత్రి గిద్ద చెరువు, పార్క్ ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహించాలని కోరుతున్నారు.

# స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహణపై సమీక్ష..



**గోదావరిఖని, జనంసాక్షి:**
స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమ నిర్వహణ పై సమీక్షా సమావేశం నిర్వహించిన సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ ఎం అండ్ ఆపరేషన్స్) డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ( పి అండ్ పి అండ్ పా) జి.వేంకటేశ్వర రెడ్డి..భారత ప్రభుత్వం, మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశాల మేరకు అక్టోబర్ 02 వ తారీఖు నుండి 31 వ తేదీ వరకు సింగరేణి వ్యాప్తముగా నిర్వహించబోయే స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమము కొరకు ముందస్తు ప్రణాళిక లో భాగముగా ఈ నెల 16.09.2024 నుండి 30.09.2024 తేదీ వరకు పరిశుభ్రం చేయవలసిన పరిసరాల ఎంపిక చేసే కార్యక్రమం కొరకు శనివారం సింగరేణి భవన్ నుండి డైరెక్టర్ (ఈ అండ్ ఎం అండ్ ఆపరేషన్స్) డి. సత్యనారాయణ రావు మరియు డైరెక్టర్ (పి అండ్ పి అండ్ పా) జి.వేంకటేశ్వర రెడ్డి అన్ని విభాగాల మరియు అన్ని ఏరియా ల జనరల్ మేనేజర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భముగా సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ ఎం అండ్ ఆపరేషన్స్) డి. సత్యనారాయణ రావు మరియు డైరెక్టర్ (పి అండ్ పి అండ్ పా) జి.వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ అక్టోబర్ 02 వ తారీఖు నుండి 31 వ తేదీ వరకు సింగరేణి వ్యాప్తముగా అన్ని గనులు మరియు డిపార్ట్మెంట్ల నందు ఈ స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమము నిర్వహించాలని, ఈ కార్యక్రమములో భాగముగా ఆఫీసు మరియు గనుల నందు మరియు మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రపరచుకోని, సుందరికరించుకోవాలని, గనుల నందు ఉండే స్క్రాప్ ను కూడా తీసివేయాలని, ఆఫీసుల నందు ఉండే పెండింగ్ ఫైల్స్ ను త్వరత గతిన పూర్తి చేయాలని, రికార్డ్స్ రూమ్ లను శుభ్ర పరచుకొని రికార్డులను క్రమ సంఖ్య లో పొందుపరచుకోవాలని అదే విధముగా ఈ స్పెషల్ క్యాంపెయిన్ 4.0 లో చేసిన కార్యక్రమాల నివేదికను రోజువారిగా సింగరేణి ప్రధాన కార్యాలయం కు పంపించాలని తెలిపారు. అదే విధముగా ఈ స్వచ్ఛతా కార్యక్రమము అన్ని ఏరియాలలో సమర్ధవంతముగా నిర్వహించేందుకు తగిన చర్యలను తీసుకోవాలని అన్ని విభాగాల, అన్ని ఏరియా ల జనరల్ మేనేజర్ల ను ఆదేశించారు. అనంతరం అండ్ జిఎం(ఐ అండ్ పిఎం) అండ్ నోడల్ ఆఫీసర్ ఏ.రవి కుమార్ గారు ఈ స్పెషల్ క్యాంపెయిన్ 4.0 లో చేయవలసిన కార్యక్రమాల విధి విధానాలను డైరక్టర్లకు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ ఎం అండ్ ఆపరేషన్స్) డి. సత్యనారాయణరావు, డైరెక్టర్ డైరెక్టర్ (పి అండ్ పి %ఱ% పా) (శ్రీ జి.వేంకటేశ్వర రెడ్డి, జిఎం(సిడిఎన్) ఎస్‌డిఎం సుభాని, జిఎం(మార్కెటింగ్) రవి ప్రసాద్, కార్పొరేట్ ఆఫీస్ నుండి సింగరేణి స్పెషల్ క్యాంపెయిన్ 4.0 నోడల్ ఆఫీసర్ అండ్ జిఎం(ఐ అండ్ పిఎం) ఏ.రవి కుమార్, అన్ని విభాగాల మరియు అన్ని ఏరియా ల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# ధోనీ, కోహ్లీలు కాదు..నా ఫేవరెట్ క్రికెటర్ అతడే?




పారాలింపిక్స్‌లో స్వర్ణంతో చరిత్ర సృష్టించిన నవ్‌దీప్ సింగ్ దేశానికి 29వ పతకం అందించాడు. ఫైనల్లో జావెలిన్‌ను విసిరిన అనంతరం అతడి సెలబ్రేషన్ వీడియో ఓ రేంజ్‌లో వైరల్ అయిందనుకో. పారిస్ నుంచి స్వదేశం వచ్చిన నవ్‌దీప్ ప్రధాని నరేంద్ర మోడీని కలిశాడు. అనంతరం ఈ జావెలిన్ త్రోయర్ వరుస ఇంటర్వ్యూలతో బిజీ అయిపోయాడు. ఈ సందర్భంగా ఈ పారా అథ్లెట్ తన ఫేవరెట్ క్రికెటర్ ఎవరో చెప్పేశాడు. ఇంటర్వ్యూలో శుభంకర మిశ్రా 'మీ ఫేవరెట్ భారత క్రికెటర్ ఎవరు? మహేంద్ర సింగ్ ధోనీనా?.. విరాట్ కోహ్లీనా?' అని ప్రశ్నించాడు. అందుకు నవ్‌దీప్ ఊహించని సమాధనంతో అతడికి షాకిచ్చాడు. 'నా ఫేవరెట్ భారత క్రికెటర్ ధోనీ, కోహ్లీలు కాదు. ప్రస్తుతం టీమిండియా సారథగా ఉన్న రోహిత్ శర్మ అతడు చాలా అద్భుతంగా ఆడుతాడు. పైగా వన్డేల్లో డబుల్ సెంచరీ కొట్టాడు. ఆ ఇన్నింగ్స్‌ను వర్ణించేందుకు మాటలు చాలవు. అప్పటి నుంచి నేను రోహిత్‌కు అభిమాని అయిపోయా. అవును.. విరాట్ కోహ్లీ గొప్ప ఆటగాడే. కానీ, రోహిత్ నా ఫేవరెట్ క్రికెటర్' అని నవ్‌దీప్ తెలిపాడు. రోహిత్ సారథ్యంలోని టీమిండియా ఈమధ్యే టీ20 వరల్డ్ కప్ విజేతగా నిలిచిన విషయం తెలిసిందే.

### రికార్డు బ్రేక్ చేసి..

పారిస్ ఆతిథ్యమిచ్చిన పారాలింపిక్స్‌లో నవ్‌దీప్ స్వర్ణంతో గర్జించాడు. జావెలిన్ త్రో ఎఫ్41 ఫైనల్లో అతడు ఈటెను 47.32 మీటర్ల దూరం విసిరాడు. ఒకే త్రోతో అటు పసిడి పతకాన్ని పట్టేయడమే కాకుండా చైనా అథ్లెట్ పేరిట ఉన్న రికార్డును నవ్‌దీప్ బద్ధలు కొట్టాడు. తద్వారా పారా విశ్వ క్రీడల్లో వరుసగా రెండో పతకం తన ఖాతాలో వేసుకున్నాడు.

# బాబర్ సెంచరీ మిస్..!

### ఆఫ్రిది సంబురం చూశారా..!

పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజాం, పేసర్ షాహీన్ ఆఫ్రిదిల కెప్టెన్సీ వివాదం అందరికీ తెలిసిందే. నిరుడు వన్డే వరల్డ్ కప్ తర్వాత బాబర్‌ను తప్పించి ఆఫ్రిదిని పొట్టి ఫార్మాట్‌కు సారథిని చేయడం.. మళ్లీ వరల్డ్ కప్ సమయానికి బాబర్‌కు పగ్గాలు అప్పగించడం పాక్ క్రికెట్‌లో పెద్ద దుమారమే రేపింది. అప్పటి నుంచి ఇద్దరి మధ్య సఖ్యత లేదనేది వాస్తవం. తాజాగా స్వదేశంలో జరుగుతున్న చాంపియన్స్ వన్డే కప్‌లో ఇద్దరూ ప్రత్యర్థులుగా ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా సెంచరీ మిస్ చేసుకున్న బాబర్ డగౌట్‌కు వెళ్తుంటే ఆఫ్రిది సంబురాలు చేసుకున్నాడు. చాంపియన్స్ వన్డే కప్‌లో మహమ్మద్ హ్యారిస్ సారథ్యంలోని స్టాలన్స్, షాహీన్ అఫ్రిది నేతృత్వంలోని లయన్స్ జట్లు తలపడ్డాయి. బంగ్లాదేశ్‌పై టెస్టు సిరీస్‌లో విఫలమైన బాబర్(76) ఈసారి దంచి కొట్టాడు. తయ్యబ్ తాహిర్(74)తో కలిసి 124 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. అర్ధశతకం తర్వాత జోరు పెంచి సెంచరీ దిశగా దూసుకెళ్తున్న బాబర్‌ను లయన్స్ కెప్టెన్ షాహీన్ ఆఫ్రిది బోల్తా కొట్టించాడు.

**షాహీన్ ఆఫ్రిది, బాబర్ ఆజాం**



35వ ఓవర్లో ఊరించే బంతితో బాబర్ వికెట్ సాధించాడు. అంతే సంబురాల్లో మునిగిపోయాడు. నిరాశగా బాబర్ పెలిలియన్ వైపు వెళ్తుంటే ఈ స్పీడ్‌స్టర్ తన స్టయిల్లో రెండు చేతులు పైకెత్తి సెలబ్రేట్ చేసుకున్నాడు. ప్రస్తుతం ఆ వీడియో ఆన్‌లైన్‌లో తెగ తిరుగుతోంది. ఈ మ్యాచ్‌లో 336 పరుగులు కొట్టిన స్టాలన్స్ అనంతరం లయన్స్‌ను 203కే కట్టడి చేసింది. దాంతో, 133 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది.

# ఫుట్‌బాల్ సమాఖ్య అధ్యక్షుడికి బెదిరింపు ఫోన్

### ఎఫ్ఐఆర్ నమోదు



అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆలిండియా ఫుట్‌బాల్ సమాఖ్య అధ్యక్షుడు కల్యాణ్ చౌబేకు ఢిల్లీ పోలీసులను ఆశ్రయించాడు. ఓ ఆగంతుకుడు తనకు ఫోన్ చేసి చంపేస్తానని బెదిరించాడని ఆయన ఫిర్యాదు చేశాడు. అంతేకాదు తన ఆస్తులను ధ్వంసం చేయడంతో పాటు కుటుంబ సభ్యులకు కూడా హానీ చేస్తానని సదరు వ్యక్తి ఫోన్‌లో హెచ్చరించాడని కల్యాణ్ తెలిపాడు. దాంతో, కేసు నమోదు చేసుకున్న ద్వారకా సెక్టార్ 23 పరిధిలోని పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఆ కాల్ చేసింది ఎవరు? అనేది తేల్చేందుకు టెలికామ్ శాఖ సహాయం తీసుకుంటున్నారు. ఏఐఎఫ్ఎఫ్ చీఫ్ తెలిపిన వివరాల ఆధారంగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అందులో.. 'మా ఆఫీస్‌కు సెప్టెంబర్ 10వ తేదీన ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 12:30 మధ్య బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. ఆ ఫోన్‌ను క్రితికా రత్తన్ అనే ఆఫీసర్ ఎత్తాడ'ని ఏఐఎఫ్ఎఫ్ అధ్యక్షుడు తమకు చెప్పినట్టు పోలీసులు వెల్లడించారు. భారత ఫుట్‌బాల్ సమాఖ్య అధ్యక్షుడిగా ఉన్న కల్యాణ్ చౌబేపై అవినీతి ఆరోపణలు వచ్చాయి. మాజీ సెక్రటరీ షాజీ ప్రభాకరన్‌తో పాటు మాజీ హెడ్‌కోచ్ ఇగొర్ స్టిమాక్ సైతం కల్యాణ్ తీరును విమర్శించారు. అతడు భారీగా అవినీతికి పాల్పడ్డాడని బాహాటంగానే ఈ ఇద్దరూ చెప్పారు. తాజాగా భారత ఫుట్‌బాల్ జట్టు మాజీ కెప్టెన్ బైచుంగ్ భూటియా సైతం ఏఐఎఫ్ఎఫ్ ప్రక్షాళన అవసరమని డిమాండ్ చేశాడు. ఎన్నికలు జరిపి కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని భూటియా సూచించాడు.

# తిలక్ వర్మ, ప్రథమ్ సింగ్ శతకాల జోరు..!

దులీప్ ట్రోఫీలో ఇషాన్ కిషన్ విధ్వంసం మరువకముందే మరో ఇద్దరు శతకంతో గర్జించారు. 'ఇండియా ఏ' తరఫున ఆడుతున్న తెలుగు కుర్రాడు తిలక్ వర్మ(111 నాటౌట్), ప్రథమ్ సింగ్(122)లు సెంచరీలతో ఇండియా డీ బౌలర్ల భరతం పట్టారు. ఇప్పటివరకూ టీ20ల్లో దంచేసిన తిలక్.. ఇప్పుడు రెడ్ బాల్ క్రికెట్‌లోనూ వీర కొట్టుడు కొట్టాడు. మరో ఎండ్‌లో ప్రథమ్ కూడా రెచ్చిపోయి ఆడడంతో రెండో ఇన్నింగ్స్‌ను ఇండియా ఏ పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. అనంతరం బ్యాటింగ్ మొదలెట్టిన ఇండియా డీ పోరాడుతోంది. డేంజరస్ ఓపెనర్ అథర్వ తైడేను అకీబ్ ఖాన్ డకౌట్‌గా వెనక్కి పంపాడు. ఆ తర్వాత యశ్ దూబే(15), రికీ భూయి(44)లు ఆచితూచి ఆడారు. దాంతో మూడో రోజు ఆట ముగిసే సరికి ఆ జట్టు వికెట్ నష్టానికి 62 పరుగులు చేసింది. ఇంకా 426 పరుగులు వెనకే ఉంది.



### అభిమన్యు ఒంటరి పోరాటం

మరో మ్యాచ్‌లో ఇండియా బీ ఆలౌట్ ప్రమాదంలో పడింది. సహచరులు బ్యాట్లు ఎత్తేస్తున్నా కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్(143 నాటౌట్) ఒంటరి పోరాటం చేస్తున్నాడు. తొలి వికెట్‌కు జగదీశన్(74)తో కలిసి 129 రన్స్ జోడించిన అభిమన్యుకు ఆ తర్వాత సహకరించేవాళ్లు కరువయ్యారు. తొలి మ్యాచ్‌లో సెంచరీతో చెలరేగిన ముషీర్ ఖాన్(1), ధనాధన్ ఆడిన సర్ఫరాజ్ ఖాన్(16)లు నిరాశపరిచారు.

### అభిమన్యు ఈశ్వరన్(143 నాటౌట్)

దాంతో, టెయిలెండర్ల సాయంతో సాధ్యమైనన్ని పరుగులు చేయడంపై దృష్టి పెట్టిన అభిమన్యు ఎలాగోలా జట్టు స్కోర్ మూడొందలు దాటించాడు. మూడో రోజు ఆట ముగిసే సరికి ఇండియా బీ 7 వికెట్ల నష్టానికి 309 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంకా 216 రన్స్ వెనకబడి ఉంది. మొదట ఆడిన ఇండియా ఏ 525కు ఆలౌటయ్యింది. ఇషాన్ కిషన్(111) శతకంతో విజృంభించగా.. మానవ్ సుతార్(82), బాబా ఇంద్రజిత్ (78), కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(54)లు అర్ధ శతకాల మోత మోగించారు.



# హాకీలో హర్మన్‌ప్రీత్ షో..!

### పాకిస్థాన్‌పై ఇండియా విక్టరీ

ఏషియన్ హాకీ చాంపియన్‌షిప్‌లో టీమిండియా ..లీగ్ దశను అజేయంగా ముగించింది. ఇవాళ పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 2–1 గోల్స్ తేడాతో ఇండియా విక్టరీ నమోదు చేసింది. ఏడవ నిమిషంలో పాక్ ప్లేయర్ అహ్మద్ నదీమ్ గోల్ చేశాడు. అయితే ఆ తర్వాత హర్మన్‌ప్రీత్ సింగ్.. రెండు గోల్స్ చేసి ఇండియా జట్టుకు ఆధిక్యాన్ని అందించాడు. ఏషియన్ టోర్నీలో ఇప్పటికే భారత జట్టు సెమీస్‌కు చేరింది. ఆట 13వ నిమిషంలో భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ తన డ్రాగ్‌ఫ్లిక్‌తో తొలి గోల్ చేశాడు. మళ్లీ 19వ నిమిషంలో మరో పెనాల్టీ కార్నర్ ను డ్రాగ్‌ఫ్లిక్‌తో రెండో గోల్ చేశాడతను. రెండు గోల్స్‌తో టీమిండియా లీడింగ్‌లో ఉన్నా.. బలమైన పాకిస్థాన్ ఆద్యంతం విరోచితంగా పోరాడింది. అయితే ఓ దశలో పాక్ ప్లేయర్ అష్రఫ్ రాణా దురుసుగా ప్రవర్తించాడు. ప్రవర్తన సరిగాలేకపోవడంతో.. టీవీ అంపైర్ అతనికి ఎల్లో కార్డు జారీ చేశాడు. చివరలో రెండు జట్లూ కేవలం పది మంది ఆటగాళ్లతో ఆడారు.

# చరిత్రలో మహోజ్వల ఘట్టం తెలంగాణ సాయుధ పోరాటం

**సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు**

**వనపర్తి, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చరిత్రలో మహోజ్వల ఘట్టమని సిపిఐ జిల్లా కార్యదర్శి కే. విజయరాములు ఉద్ఘాటించారు. వనపర్తి జిల్లాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పానగల్ మండలం కేతేపల్లిలో ప్రారంభించారు. కేతేపల్లి, తెల్లరాల్లపల్లిలో బస్టాండ్లలో అరుణ పతాకాలను ఆవిష్కరించి, నాటి పోరాటయోధులు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దుం మహినుద్దీన్, దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ, షోయబుల్లా ఖాన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయరాములు, భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు పి.కళావతమ్మ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె శ్రీరామ్, మోష, రమేష్, గోపాలకృష్ణ మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుల స్ఫూర్తిని ప్రజల్లో కలిగించేందుకు సెప్టెంబర్ 17వ తేదీ వరకు జిల్లాలోతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జరుపుతున్నామన్నారు. భూమి, భుక్తి, బట్టి చాకిరీ నుంచి ముక్తి కోసం సిపిఐ నాయకత్వంలో సాయుధ సంబరం సాగిందన్నారు. నిజాం నవాబు మద్దతుతో ప్రజాకంటకులుగా మారిన భూస్వాములు దొరలు జాగీరుదారులు, దేశముఖ్లను కమ్యూనిస్టులు గ్రామాల నుంచి తరిమికొట్టారన్నారు. 3000 గ్రామాలను విముక్తం చేసి, 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారన్నారు. ఈ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టు యోధులు అమరులయ్యారన్నారు. నిజాముకు వ్యతిరేకంగా పేదలు రైతులు సాగించిన పోరాటాన్ని బిజెపి హిందూ ముస్లిం పోరాటంగా వక్రీకరించే కుట్ర చేస్తుందని విమర్శించారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా మగ్దుం మైనుద్దీన్, షేక్ బందగి, సోయబుల్లా ఖాన్ వంటి ముస్లిం నేతలుపోరాడారని గుర్తు చేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ వల్ల తెలంగాణ భారత్లో విలీనమైందని బిజెపి చరిత్రను వక్రీకరిస్తోందన్నారు. ఆనాడు తెలంగాణలో బిజెపి ఉనికే లేదని, ఆనాటి ప్రజా వ్యతిరేకులైన భూస్వాములవారతులు ఇప్పుడు బిజెపిలో ఉన్నారన్నారు. కమ్యూనిస్టుల పోరాటం ఫలితంగానే పేదలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. నాటి అమరుల త్యాగాలను ఆశలను నెరవేర్చటలో బిజెపి బీఆర్ఎస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని, ప్రజల సంక్షేమం చూడకుంటే కాంగ్రెస్కు అదే గతి పడుతుందన్నారు. సాయుధ తెలంగాణ అమరుల పోరాట స్ఫూర్తితో ప్రజల పక్షాన సిపిఐ పోరాడుతోందని, గ్రామాల్లో ప్రజలు ఎర్రజెండా నీడన సంఘటితం కావాలన్నారు. నాయకులు కళావతమ్మ, శ్రీరామ్, రమేష్, గోపాలకృష్ణ, మోష, కాకం బాలస్వామి, డంగు కుర్మయ్య, పెంటయ్య, శివకుమార్, కాకం చిన్న నారాయణ, కాశన్న, లక్ష్మీనారాయణ, కుర్వ హనుమంతు, చిన్న కుర్మయ్య, సంతోష్, రామాంజనేయులు, సహదేవ్, ఎర్రగుంట రాముడు, పరశురాముడు, హుస్సేన్ పాల్గొన్నారు.



### కామ్రేడ్‌లకు ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి శనివారం మాజి ఎంపీ కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన కామ్రేడ్ లక్ష్మి దేవమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మహబూబ్ నగర్ పట్టణం జగ్జీవన్ రామ్ నగర్ కాలనీలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



### దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యేలు

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి తండ్రి జి. కృష్ణా రెడ్డి ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. అయితే శనివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, టిపిఆర్‌టియు వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డిలు ఎమ్మెల్యే జిఎంఆర్ స్వగ్రామం సిసి కుంట మండలం ధమగ్నాపూర్ గ్రామంలోనీ వారి నివాసానికి వెళ్లి దివంగత జి. కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమానులు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిఎంఆర్ ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

### సింగారంలో కలుషిత నీటి సరఫరా

**ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజలు**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

నారాయణపేట మండలం, సింగారం గ్రామంలో గత మూడు రోజులుగా మిషన్ భగీరథ ద్వారా కలుషిత నీరు సరఫరా అవుతుంది. వర్షకాలం విష జ్వరాలు, అంటువ్యాధులు సోకే సమయంలో ఇలాంటి కలుషిత నీరు ఏలా సరఫరా చేస్తారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ఈ నీటిని త్రాగుతారా అని ప్రశ్నించారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో ఇలా జరిగిందని సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసును వివరణ కోరగా గ్రామంలో ఏలాంటి లీకేజీ లేవని ఓఎచ్‌యస్ఆర్, ట్యాంకు ఈ మధ్యనే శుభ్రం చేశామని, అవసరమైతే మళ్లీ శుభ్రం చేస్తామని, పై నుంచి ఒండు నీరు సరఫరా అవుతోందని ఈ విషయాన్ని మిషన్ భగీరథ అధికారుల దృష్టికి తీసుకెళ్లుతా అని తెలిపారు.

# మల్దకల్ బస్టాండ్‌లో తీవ్ర ఉద్రిక్తత

**శవంతో ఐదుగంటల పాటు మృతిని బంధువులు మల్దకల్ బస్టాండులో బైఠాయింపు, ధర్నా**

**న్యాయం చేయాలంటూ బంధువులు ఆరోపణ**

**మల్దకల్ సెప్టెంబర్ 14(జనంసాక్షి)**



జోగులంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం మద్దెలబండ గ్రామానికి చెందిన బోయ నర్సింహులు మృతి హత్యగా భావించి మృతునికి మద్దతుగా బంధువులు రోడ్డుపై రాస్తారోకో, బైఠాయించారు. నర్సింహులు ను చంపిన నిందితులను అరెస్ట్ చేయాలని మృతదేహంతో రోడ్డు పై ఐదు గంటల పాటు ధర్నా చేశారు. శనివారం 12 గంటల నుండి సాయంత్రం నాలుగున్నర వరకు మృతిని బంధువులు తమకు న్యాయం చేయాలని, నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలంటూ గ్రామస్తులు బంధువులు రోడ్డుపై భీష్మంచి కూర్చున్నారు. సంఘటన స్థలానికి గద్వాల సీఐ నాగేశ్వర్ రెడ్డి,శాంతినగర్ సిఐ టాటా బాబుతోపాటు ఆయా మండలాలు ఎస్సైలు మృతిని బంధువలపైతో చర్చలు జరిపిన ఫలించలేదు. మృతిని బంధువులు సిఐతో వాగ్వాదానికి దిగడంతో కొద్దిసేపు ఉద్రికత నెలకొంది. కొంతమంది మహిళలు కారంపొడి పోలీసులపై విసరడంతో పరిస్థితి శృతిమించడంతో పోలీసులు డౌన్ డౌన్ అంటూ నినాదాలతో హెూరెత్తింది. నిందితులను మాత్రం అరెస్టు చేసే వరకు ఇక్కడి నుండి కదిలేది లేదని మృతుని బంధువులు చెప్పడంతో చివరకు గద్వాల సిఐ నాగేశ్వర్ రెడ్డి గద్వాలకి వెళ్లి నిందితుడిని అరెస్ట్ చేసి ఎఫ్ఆర్ఐ కాఫీని తీసుకొని రావాలని డిమాండ్ చేయడంతో మృతుని బంధువులు ధర్నా విరమింపచేశారు. కిలోమీటర్ల మేర ఇక్కడ వాహనాలు అక్కడ నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు గురయ్యారు. వాహనాలను ఎక్కడికి ఇక్కడే పంపించారు. ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ జరగలేదని మండల ప్రజలు అనుకుంటున్నారు. ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ప్రైవేట్ స్కూల్స్ దాతృత్వం



- **వరద బాధిత పిల్లకు నోటు బుక్స్ వితరణ**
- **ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేసిన పొంగులేటి**

**ఖమ్మం (జనంసాక్షి)**

ఖమ్మం జిల్లాలో వరద ప్రభావంతో అనేక మంది నిరాశ్రయులైయ్యారు. పేద, ధనిక అనే తేడా లేకుండా బాధితులుగా మారారు. మున్నేరు పరివాహక ప్రాంతంలోని వరద బాధితుల పిల్లల స్కూల్ బుక్స్ తడిచి ముద్దయ్యాయి. కొన్ని వరదలో కొట్టుకపోయాయి. స్కూల్ పిల్లల భవిష్యత్ అగమ్యగోచరంగా మారింది. స్కూల్ పిల్లలను ఆదుకోవడం కోసం ప్రైవేట్ విద్యా సంస్థలు ముందుకొచ్చాయి. విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేసేందుకు నడుం బిగించాయి. నోట్ బుక్స్ కొనేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కుంటున్న పిల్లలకు బాసటగా నిలిచాయి. కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్– రెయిన్ బో స్కూల్, ఖమ్మం నగరంలోని బ్లూమింగ్ మైండ్ ఆధ్వర్యంలో ఐదువేల నోట్ బుక్స్ ను కొనుగోలు చేసి జలగం నగర్ తో పాటు అనేక



కాలనీలలోని విద్యార్థులకు పొంగులేటి ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలను పొంగులేటి అభినందించారు. జిల్లా పౌరులుగా ముందుకొచ్చి తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నందుకు అభినందన తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ ప్రసిడెండ్ శశిధర్ రెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎర్షాద్ అహ్మద్, జిల్లా ఉపాధ్యాక్షులు అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
15.09.2024



## 'జనంసాక్షి' సర్వేలోనూ ఉత్తముడే..!

వైమానిక దళంలో పైలట్‌గా విశేష సేవలందించి, రాజకీయ రంగంలో అరంగేట్రం చేయగానే ఓటమి పలకరించడం ఒకవిధంగా ఉత్తమ్‌ను ప్రజా సేవకు మరింత దగ్గర చేసింది. ఆ తర్వాత ఏ దశలోనూ విజయానికి దూరం కాలేదు. ఈ నేపథ్యంలో 'జనంసాక్షి' పలు ఎన్నికల్లో నిర్వహించిన సర్వేల్లోనూ ఇదే విషయం రూఢీ అయ్యింది. ఒక్కటంటే ఒక్కటి కూడా ఆయనపై ఎటువంటి ఆరోపణ రాకపోవడం విశేషం. ఎంపీగా గెలుపొంది ఎమ్మెల్యేగా రాజీనామా చేసిన దరిమిలా హుజూర్‌నగర్ ఉప ఎన్నికల్లోనూ అనివార్య పరిస్థితుల్లోనే ఉత్తమ్ సతీమణికి ఓటు వేయబోమని ప్రజలు చెప్పారు తప్పితే.. ఆ దంపతులపై ప్రజల్లో ఎలాంటి వ్యతిరేకతా కనిపించలేదు. తన భార్యను ఎమ్మెల్యేగా గెలిపించకపోయినా నియోజకవర్గ ప్రజలపై ఉత్తమ్‌కు ప్రేమా ఆప్యాయతలు తగ్గలేదు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేయని ఎన్నో పనులను తన సొంత నిధులతో పూర్తిచేశారు. రోడ్లు, చెక్ డ్యాములు, లిఫ్టుల పనులకు చొరవ చూపారు. రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లు మొదలు విద్యుత్ కనెక్షన్లదాకా ఎలాంటి అసౌకర్యం కలగకుండా అత్యుత్తమ పాలన సాగిస్తున్నారు కాబట్టే తెలంగాణ రాష్ట్రంలోనే ప్రజలు సొంతం చేసుకున్న ఏకైక నాయకుడిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి నిలిచిపోయారు.



# ప్రజాసేవలో అత్యుత్తముడు

### వరుసగా ఆరుసార్లు ఓటమే లేని కథానాయకుడు

### క్లిష్టపరిస్థితుల్లో పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన ఘటికుడు

### సుదీర్ఘకాల సమస్యలకు పరిష్కారం చూపిన అధినాయకుడు

### అన్నదాతలకు నీటి కష్టాలు తీర్చిన బాంధవుడు నలమద ఉత్తమ్ కుమార్ రెడ్డి

మాటల్లో గాంభీర్యం.. ఆహార్యంలో ఆకట్టుకునే దర్పం.. ముక్కుసూటితనం.. ప్రజల కోసం నిలబడే నిలువెత్తు సంకల్పం.. నమ్మినవారి కోసం నేనున్నానంటున్న కెప్టెన్ నలమద ఉత్తమ్ కుమార్ రెడ్డి రెండున్నర దశాబ్దాలుగా ఓటమే లేని నేతగా అందరి హృదయాల్లో చెరగని ముద్రవేసుకున్నారు. వరుసగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించి పాలనలో అత్యుత్తముడిగా, సుదీర్ఘకాల సమస్యలకు పరిష్కారం చూపిన మార్గదర్శకుడిగా నిలుస్తున్నారు. అత్యంత క్లిష్టపరిస్థితుల్లో పార్టీ పగ్గాలు చేపట్టి.. తిరిగి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మరొకసారి 'ప్రజాపాలన'ను దరిచేర్చడంలో కీలక భూమిక పోషిస్తున్నారు. నీళ్లో రామచంద్రా అనే గడ్డు పరిస్థితుల నుంచి బిరబిరా పరుగులు పెట్టే 'కృష్ణమ్మ'ను అన్నదాతల చెంతకు చేర్చి, వేలాది ఎకరాలను సస్యశ్యామలం చేసిన 'ఉత్తముడి'కే అక్కడి ప్రజలు మళ్లీ మళ్లీ పట్టం కడుతుండటం స్ఫూర్తిదాయకం..!!

## నియోజకవర్గ ప్రజలే ఉత్తమ్-పద్మావతిల సొంతబిడ్డలు

(జనంసాక్షి ప్రత్యేక కథనం)

కోదాడ/హుజూర్‌నగర్ (జనంసాక్షి)

నాడు ఆంధ్రా తెలంగాణ సరిహద్దుల్లో రాకపోకలకు ఇబ్బందులున్నాయని మొరపెట్టుకోగానే మఠంపల్లి బ్రిడ్జి మంజూరు చేయించిన ఉత్తమ్.. హుజూర్‌నగర్‌కు మొట్టమొదటిసారి సెంట్రల్ లైటింగ్ వెలుగులు పంచారు. తెలంగాణకు ముందు గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అత్యధికంగా పేదలకు కేటాయించారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కృష్ణా నదిపై బ్రిడ్జి, రోడ్లు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, కృష్ణ నది నుంచి చింతలపాలెం, మఠంపల్లి మండలాల్లో లిఫ్టులు, కృష్ణ పట్టే ఏరియాలో లిఫ్టులు సహా రైల్వే లైన్ కోసం ఎంతో కృషి చేశారు. ఎంపీ, మంత్రి జైపాల్ రెడ్డితో మాట్లాడి రైల్వే ట్రాక్ జగ్గయ్యపేట నుంచి విష్ణుపురం, మఠంపల్లి వరకు ఏర్పాటుచేయడంలో కీలక భూమిక వహించారు. హుజూర్‌నగర్‌లో హౌసింగ్‌కాలనీలో గతంలోనే 2100 ఇండ్లు నిర్మించగా.. బీఆర్ఎస్ సర్కారు వాటిని పేదలకు పంపిణీ చేయలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాటిని తిరిగి ఆధునీకరించి కేటాయించేందుకు సిద్ధం చేశారు. సెంట్రల్ లైటింగ్,డబుల్ రోడ్లు, గ్రామాల్లో సిసి రోడ్లు వంటి సదుపాయాలు ఆయన హయాంలోనే కోకొల్లలు. ఎన్ఎస్‌పీ ప్రధాన కాలువ పనుల్లో భాగంగా మేళ్లచెర్వు, మెట్లగూడెం, చింతలపాలెం మండలాల్లో మరమ్మతులు, నూతన నిర్మాణాలు కొనసాగించారు. మఠంపల్లి, హుజూర్‌నగర్, నేరేడుచర్లతో పాటు గరిడెపల్లి, పాలకవీడు మండలాల్లో లిఫ్టు ద్వారా నీటి పంపిణీ చేయించి వేలాది ఎకరాలను సాగులోకి తీసుకురావడంలో ఆయన పాత్ర మరువలేనిది.

### కోదాడ అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు

కోదాడ నుంచే తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఉత్తమ్ కుమార్‌రెడ్డి.. ఆ నియోజకవర్గ అభివృద్ధిలో ఇప్పటికీ తనవంతు పాత్ర పోషిస్తున్నారు. అనంతగిరి మండలం, శాంతినగర్ గ్రామ శివారులో లిఫ్టు ఇరిగేషన్ మరమ్మతుల కోసం ఎమ్మెల్యే పద్మావతి చొరవతో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి రూ.5 కోట్లు నిధులు విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే కోదాడ మున్సిపాలిటీ అభివృద్ధికి నేటివరకు 65 కోట్ల 89 లక్షల నిధులు మంజూరుచేశారు. పెద్దచెరువు మరమ్మతులు, అనంతగిరి మండలంలో ప్రభుత్వ కార్యాలయాల భవనాల కోసం యుద్ధప్రాతిపదికన ఆదేశాలు జారీచేశారు. రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్ పనిచేయక ఆయకట్టు రైతులు కొన్నేళ్లుగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో లిఫ్టు ఇరిగేషన్ మరమ్మతుల కోసం సుమారు 47 కోట్లు సహా వివిధ విభాగాలకు కావాల్సిన బడ్జెట్‌ను అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి మొన్నటి ఆగస్ట్ నాటికి కోదాడ నియోజకవర్గ అభివృద్ధికి 863.45 కోట్ల రూపాయలు మంజూరు చేయించడంలో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి చొరవ చిరస్మరణీయం.



## ప్రో పీపుల్ లీడర్ 'నలమద'

ఆరుసార్లు ఎమ్మెల్యే, ఓసారి ఎంపీగా అప్రతిహత విజయాలతో చట్టసభల్లోకి అడుగుపెట్టిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేదలకు అందించే సహకారంలో ఏమాత్రం వెనుకాడబోరు. ఇబ్బందులున్నాయని తన ఇంటి తలుపు తడితే చాలు, న్యాయబద్ధంగా వర్తించే ఏ విషయంలోనైనా వారికి తోడుంటారు. అధికారుల వరకూ తీసుకెళ్లి వారి సమస్యలను పరిష్కరిస్తారు. కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ప్రతి కుటుంబానికి అందేవిధంగా, కనీస వసతులైన విద్యా, వైద్యం ఇంటింటికీ చేరేలా ప్రత్యేక దృష్టిసారించడంలో ఉత్తమ్‌కుమార్ మేటి. ప్రభుత్వ ఆసుపత్రులపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధనకు కావాల్సిన సదుపాయాలను కేటాయిస్తున్నారు. ఆపదలో ఉన్నవారి ఇంటింటికీ వెళ్లి వారికి మనోధైర్యం అందించడం ఉత్తమ్‌కే చెల్లుతుందని ఇటీవల వరదలతో మరోసారి స్పష్టమైంది. వర్షాల నష్టపోయిన ప్రతి బాధిత కుటుంబానికి తోడుంటానని పదేపదే ప్రకటించిన కెప్టెన్.. అందుకే ప్రజలకు 'ఉత్తము'డయ్యాడు..!

## వరద బాధితులకు వెన్నుదన్నుగా..





ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మంతో పాటు నల్లగొండ, వరంగల్ ఉమ్మడి జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లగా.. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి క్షేత్రస్థాయిలో ప్రజల ఇబ్బందులను తెలుసుకున్నారు. హుజూర్‌నగర్ పట్టణంలో నీట మునిగిన ఇండ్లకు వెళ్లి వాళ్లకు భరోసాగా నిలిచారు. అలసత్వం ప్రదర్శించిన అధికారులను సస్పెండ్ చేయాలని ఆదేశించిన ఆయన.. వరద బాధితులకు అందించాల్సిన అన్ని అంశాల్లో సూచనలు చేశారు. నష్టపోయిన ప్రతిరైతుకూ పదివేల రూపాయలు, ఇండ్లు కూలిపోయిన కుటుంబాలకు, మృత్యువాతపడ్డ మూగజీవాలకు నష్టపరిహారానికి ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఒకవైపు రైతులను ఓదారుస్తూనే.. మరోవైపు కాలినడకన కలియతిరిగి నిరాశ్రయుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపారు. హుజుర్‌నగర్, మఠంపల్లిలో గండ్లుపడి, దెబ్బతిన్న చెరువులు, కాలువలకు తక్షణమే మరమ్మతులు చేయించాలని స్వయంగా రంగంలోకి దిగారు. నాగార్జునసాగర్ ప్రధాన కాలువ వద్ద తీవ్రంగా దెబ్బతిన్న వంతెన కుంగడంతో తక్షణమే స్పందించి మరమ్మతులు చేయించారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370